అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం 05-07-2024
సంపుటి : 10 సంచిక : 186 | 16 పేజీలు వెల : 6.50
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar


తిరువనంతపురంలో విద్యార్థుల నిరసన



ఉప్పొంగిన విజయ గర్వం

విశ్వవిజేత రోహిత్‌సేనకు అఖండ స్వాగతం
అభిమాన సంద్రంలా ముంబయి మెరైన్ డ్రైవ్



అభిమానం ఉప్పొంగింది. విశ్వవిజేత విజయ గర్వం ఆకాశానికి ఎగిసింది. విమానాశ్రయం నుంచి వాంఖడే స్టేడియం వరకు ముంబయి రోడ్లు జన సంద్రాన్ని తలపించగా.. 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ ట్రోఫీతో టీమ్ ఇండియా ఓపెన్ బస్ పరేడ్‌లో అభిమానుల ఆనందాన్ని రెట్టింపు చేసింది. 17 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన రోహిత్‌సేన.. మూడు రోజుల ఆందోళనతో కూడిన నిరీక్షణను సైతం తెరదించింది. బార్బడోస్ నుంచి ప్రత్యేక విమానంలో భారత్‌లో అడుగుపెట్టింది. ఐసీసీ ట్రోఫీతో టీమ్ ఇండియా మన గడ్డపై అడుగుపెట్టడంతో అభిమానులు ఆనంద సంద్రంలో మునిగిపోయారు.

వివరాలు 16లో..

ఎన్టీఏను రద్దు చేయాలి

విద్యా సంస్థల బంద్ విజయవంతం

హైదరాబాద్‌లో


7లో..

రాష్ట్రంలో బంద్ సక్సెస్..

కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పలు చోట్ల అరెస్టులు

దేశ యువతను బీజేపీ మోసం చేస్తోంది : మయూఖ్ బిశ్వాస్

వివరాలు 7లో

బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలి

వేలం జాబితా నుంచి తొలగించాలి


ప్రధాని మోడీకి మెమెంటోలో అందజేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను పునరుద్ధరించాలి

తెలంగాణకు 25 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

2,450 ఎకరాల రక్షణ శాఖ భూములు కేటాయించండి

విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను నెరవేర్చాలి : ప్రధాని నరేంద్ర మోడీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో
సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, ప్రస్తుతం వేలంలో పెట్టిన శ్రావణపల్లి బొగ్గుబ్లాక్‌ను వేలం జాబితా నుంచి తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం నాడిక్కడ ప్రధానమంత్రి నివాసంలో సీఎం సుమారు గంటసేపు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధానితో చర్చించారు. ఈ భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొగ్గు గనుల కేటాయింపు, ఐటీఐఆర్ పునరుద్ధరణ, రక్షణ భూముల ...15లో


అమిత్‌షా తో..

నిఘా విభాగాలకు నిధులివ్వండి

15లో.. అదనపు ఐపీఎస్ పోస్టులను మంజూరు చేయండి

సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలి :కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్ రెడ్డి వినతి



విభజన సమస్యలను పరిష్కరించాలి

సీఎంల సమావేశాన్ని స్వాగతిస్తున్నాం

ఆ గ్రామాలను భద్రాచలంలో కలపాలి

పోలవరం ముంపు గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపాలి 3లో..

కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పర్యవేక్షణకు ఉన్నతస్థాయి సలహామండలిని నియమించాలి: సీఎం రేవంత్‌రెడ్డికి తమ్మినేని లేఖ

భోలే బాబా ఎక్కడ?

ఆయన సేవాదారుల అరెస్టు

ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

ప్రధాన నిందితుడు ప్రకాశ్ మధుకర్‌పై రూ. లక్ష రివార్డు



లక్నో : హత్రాస్ తొక్కిసలాటలో అనేక మంది మృతికి కారణమైన 'భోలే బాబా' కోసం పోలీసులు ఇప్పటికే వేట మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే ఈ కేసులో మొదటి అరెస్టుగా ఆరుగురు 'భోలే బాబా' సేవాదార్లను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ప్రకాశ్ మధుకర్‌పై రూ. లక్ష రివార్డు ప్రకటించారు. అలాగే భోలే బాబా నేర చరిత్రపై కూడా విచారణ చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. హత్రాస్‌కు సమీపంలోని ఫుల్రాయ్ గ్రామంలో మంగళవారం జరిగిన ...15లో

దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం

మంత్రి కోమటిరెడ్డి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్
రాష్ట్రం ఏర్పడి పదేండ్లు గడిచినా తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులుబాసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహం రాష్ట్ర రాజధానిలో లేకపోవడం బాధాకరమని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. గురువారం రవీంద్రభారతిలో జరిగిన దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకల్లో పాల్గొని ఆ మహానుభావుడికి నివాళులు అర్పించిన మంత్రి గత ప్రభుత్వం ఉద్యమాలను, ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆనాటి దొడ్డి కొమురయ్య పోరాటమే స్ఫూర్తిగా, ఇంధనంగా పనిచేసిందని ఆయన గుర్తుచేశారు. నిజాం నిరంకుశత్వానికి, దేశ్‌ముఖ్‌ల వెట్టికి, ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన వీరుడు దొడ్డి కొమురయ్యని అని కొనియాడారు. ఆనాడు దేశమంతా స్వాతంత్ర్య సంబురాల్లో మునిగిపోతే మన ప్రాంతం నిజాం పాలనలో మగ్గిపోవడం ఇష్టంలేక వీరోచిత పోరాటం చేసిన ఉద్యమ నాయకుడు దొడ్డి కొమురయ్య అని చెప్పారు. తెలంగాణ చరిత్ర ఉన్నంత వరకు దొడ్డి కొమురయ్య గారి కీర్తి సజీవంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ఆంధ్ర మహాసభ సందేశంతో యువకులంతా ఒక్కటై ఉద్యమిస్తుంటే నిజాం సేనలు తట్టుకోలేక ఉద్యమకారులపై కాల్పులు జరపడంతో దొడ్డి కొమురయ్య చనిపోయాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ యెగ్గే మల్లేషం, బీసీ కమీషన్ ఛైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్, కమీషనర్ బాలమాయాదేవి, చంద్రశేఖర్, అలోక్‌కుమార్, మల్లయ్యభట్టుతో పాటు వివిధ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక కష్టాలు తీర్చండి

ప్రధాని మోడీతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ



న్యూఢిల్లీ: ఢిల్లీలో మకాం వేసిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రధాని మోడీతో సమావేశమయ్యారు. ఈనెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ రాష్ట్ర అవసరాలను ...7లో

బీఆర్ఎస్‌ను ఓడించినందుకు జనం బాధపడుతున్నారు

ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదు

చివరి వరకు తెలంగాణ కోసం పోరాడుతా : కార్యకర్తలతో గులాబీ బాస్ కేసీఆర్



వివరాలు 6లో



జలాశయాలు వెలవెల

ఎగువ నుంచి వరద నిల్

సాగుకు, తాగుకూ కష్టమే..

బీడుగా మారుతున్న కల్వకుర్తి ఆయకట్టు

ఖరీఫ్ ఆయకట్టుపై తీవ్ర ప్రభావం

ఆందోళనలో అన్నదాతలు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి
ఖరీఫ్ ప్రారంభమైంది.. జూన్ ముగిసి జులై వచ్చింది.. అయినా వర్షం లేదు.. ఎగువ ప్రాంతాల నుంచి జలాశయాలకు వరద లేదు.. వెలవెలబోతున్నాయి. కల్వకుర్తి ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా మారింది. వర్షా కాలమే అయినా తాగునీటికీ ఇంకా గడ్డు పరిస్థితులే ఉన్నాయి. దీంతో నీటి కోసం రైతులు ఆందోళన చెందుతున్నారు.మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రధాన నీటి వనరు అయిన శ్రీశైలం డెడ్ స్టోరేజీకి చేరింది. 215.81 టీఎంసీల నీరుండాల్సిన రిజర్వాయరులో 37.30 టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉంది. గత ఏడాది ఈ సమయానికి రిజర్వాయరులోకి 80 టీఎంసీల నీరు వచ్చి కల్వకుర్తి లిఫ్టు ద్వారా కాల్వలకు నీటిని వదిలారు. గత పదేండ్లలో ఇంత తక్కువ నీరు ఉండటం ఇదే మొదటిసారి. ఇప్పటికీ ఆశించిన స్థాయిలో వరదలు రాకపోవడంతో ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారింది. శ్రీశైలంలో ...7లో



ఇక

బహుళ ధ్రువ ప్రపంచమే

మారుతున్న ప్రపంచ శక్తి కేంద్రాలు

షాంఘై సదస్సులో చైనా, రష్యాల ఉద్ఘాటన

అస్తానా : అంతర్జాతీయంగా రాజకీయాల్లో అనూహ్యమైన మార్పులు సంభవిస్తున్నాయని, ప్రపంచ శక్తి కేంద్రాలు మారిపోతున్నాయని చైనా, రష్యాలు పేర్కొన్నాయి. బహుళ ధ్రువ ప్రపంచమనేది సాకారం కానుందని, ఆ దిశగా రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని చైనా, రష్యా నేతలు పేర్కొన్నారు. ప్రపంచ రాజకీయాలపై అమెరికా గుత్తాధిపత్యాన్ని ఎంత మాత్రమూ సహించేది లేదని వారు స్పష్టం చేశారు. కజకస్తాన్ రాజధాని అస్తానాలో గురువారం షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) నేతల సమావేశానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు హాజరయ్యారు. విదేశీ జోక్యాన్ని ...6లో

నిరుద్యోగ భారతం

జూన్‌లో 9.2 శాతం


ఎనిమిది నెలల గరిష్టానికి చేరిక

18.5 శాతం మహిళలకు పని దొరకడం లేదు

దేశంలో ఆర్థిక మందగమనం..!

దేశ ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని మోడీ సర్కార్ చేస్తున్న ప్రచార ఆర్భాటానికి.. ఉద్యోగ కల్పనకు సంబంధం లేకుండా పోతోంది. అధికారంలో రాగానే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామంటూ గద్దెనెక్కిన బీజేపీ..ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా తాత్సారం చేస్తోంది. మూడోసారి అధికారంలోకి వచ్చినా..యువతరం గురించి దృష్టిపెట్టడంలేదనటానికి తాజా నివేదికలు ధ్రువీకరిస్తున్నాయి. చదువుకుని అటు సర్కారు ఉద్యోగాలు రాక..ఇటు ప్రయివేటు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.





న్యూఢిల్లీ : లింగ భేదంతో సంబంధం లేకుండా దేశంలో నిరుద్యోగం తాండవం చేస్తోంది. ప్రస్తుత ఏడాది జూన్‌లో నిరుద్యోగ రేటు ఏకంగా 9.2 శాతానికి ఎగిసి.. ఎనిమిది నెలల గరిష్ఠ స్థాయి వద్ద నమోదయ్యిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) గురువారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఇంతక్రితం మే నెలలో నిరుద్యోగ స్థాయి రేటు 7 శాతంగా ఉంది. ఒక్క నెలలోనే అదనంగా 2.2 శాతం ఎగిసిపడటం.. ఆర్థిక వ్యవస్థలో డొల్లతనానికి.. మందగమనానికి నిదర్శనం. సీఎంఐఈ నిర్వహించిన కన్స్యూమర్ పిరమిడ్స్ హౌస్‌హోల్డ్ సర్వే రిపోర్ట్ ప్రకారం.. 2023 జూన్‌లో నమోదయిన 8.5 శాతం నిరుద్యోగంతో పోల్చినా గడిచిన నెలలో ఈ రేటు మరింత పెరిగింది. నిరుద్యోగుల్లో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఉన్నారు. గతేడాది జూన్‌లో మహిళల్లో నిరుద్యోగం 15.1శాతంగా ఉంటే.. ఈ ఏడాది జూన్‌లో 18.5 శాతానికి ఎగిసింది. పురుషుల్లో నిరుద్యోగం 7.7 శాతం నుంచి 7.8 శాతానికి ...15లో

జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్

మూడోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం



రాంచీ : జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. జేఎంఎం, ఇండియా వేదిక ఎమ్మెల్యేలు బుధవారం సమావేశమై హేమంత్ సోరెన్‌ను తమ నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంగతి తెలిసిందే. దీంతో హేమంత్ సోరెన్ తన ముఖ్యమంత్రి పదవిని మళ్లీ అలంకరించారు. జూన్ 28న బెయిల్‌పై విడుదలైన సోరెన్ ఐదు నెలల క్రితం మనీలాండరింగ్ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడానికి ముందు ముఖ్యమంత్రి పదవికి సోరెన్ రాజీనామా చేశారు. దీంతో అప్పటి నుంచి ముఖ్యమంత్రి పదవీలో ఉన్న చంపాయ్ సోరెన్ బుధవారం రాజీనామా చేసి లేఖను గవర్నర్ సిపి రాధాకృష్ణకు సమర్పించడం, మరోవైపు హేమంత్ సోరెన్ తనకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వాలని గవర్నర్‌ను కోరడం జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జార్ఖండ్ 13వ ముఖ్యమంత్రిగా ...6లో

హెచ్ఐఎల్ లిమిటెడ్

CK BIRLA GROUP — HIL TOGETHER, WE BUILD.

CIN: L74999TG1955PLC000656

రిజిస్టర్డు ఆఫీసు: ఆఫీస్ నెం.1& 2, ఎల్7 ఫ్లోర్, ఎస్ఎల్ఎన్ టర్మినస్, బొటానికల్ గార్డెన్ దగ్గర, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, తెలంగాణ, ఇండియా. టెలిఫోన్: +91 40 68249000, కార్పొరేట్ ఆఫీసు: 6వ అంతస్తు, బిర్లా టవర్, 25, బారఖాంబ రోడ్డు, న్యూఢిల్లీ-110 001. Email: cs@hil.in I Website: www.hil.in

77వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు ఇ-ఓటింగ్‌పై సమాచార ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా తేది.7 మే, 2024నాటి నోటీసులో పేర్కొన్న వ్యాపారానికి సంబంధించి వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి)/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా హెచ్ఐఎల్ లిమిటెడ్ యొక్క సభ్యుల డెబ్బైఏడవ (77వ) వార్షిక సర్వసభ్య సమావేశం ('ఏజిఎం లేదా మీటింగ్") మంగళవారం, 30 జూలై, 2024న మ.3.00గం.లకు ఐఎస్టీకి నిర్వహించబడును.

ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు వార్షిక రిపోర్టుతోపాటుగా ఏజిఎం నోటీసును కంపెనీ/ రిజిస్ట్రార్ అండ్ షేర్‌ట్రాన్స్‌ఫర్ ఏజెంట్/ డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేసిన 28 జూన్, 2024 నాటికి సభ్యులకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా 04 జూలై, 2024న కంపెనీ పంపించింది, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ("సెబి") (ఉమ్మడిగా "అప్లికేషన్ సర్క్యులర్లు"గా పేర్కొనబడును) మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ('సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్')లోని రెగ్యులేషన్ 44 చే జారీచేసిన సంబంధింత ఐటివలీ సర్క్యులర్ తేది.12 మే, 2020, 15 జనవరి, 2021, 13 మే, 2022 మరియు 5 జనవరి, 2023తో చదవగల సర్క్యులర్ తేది.7 అక్టోబర్, 2023 మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ('ఎంసిఏ')చే జారీచేసిన సంబంధిత ఐటివలీ సర్క్యులర్లు తేది.8 ఏప్రిల్, 2020, 13 ఏప్రిల్, 2020, 5 మే, 2020, 13 జనవరి, 2021, 14 డిసెంబర్, 2021, 5 మే, 2022 మరియు 28 డిసెంబర్, 2022తో చదవగల జనరల్ సర్క్యులర్ తేది.25 సెప్టెంబర్, 2023ను అనుసరించి కంపెనీ పంపించింది. కంపెనీ యొక్క వార్షిక నివేదిక యొక్క భౌతిక కాపీని సభ్యుల యొక్క cs@hil.inపై వచ్చిన అభ్యర్థన ప్రకారం పంపించడం జరుగుతుంది, దీనికి సంబంధించి ఫోలియో నెంబర్/డిపి ఐడి మరియు క్లయింట్ ఐడిని పేర్కొనాలి.

కంపెనీ యొక్క 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదికతో పాటుగా 77వ ఏజిఎం నోటీసుకు సంబంధించిన సమాచారం కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.hil.in వద్ద, స్టాక్ ఎక్చేంజీల యొక్క వెబ్‌సైట్స్ అనగా www.bseindia.com మరియు www.nseindia.com వద్ద అందుబాటులో ఉన్నది. వాటి కాపీ నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ('ఎన్ఎస్‌డిఎల్') యొక్క వెబ్‌సైట్ www.evoting.nsdl.com నందు కూడా అందుబాటులో ఉంటుంది.

కంపెనీల చట్టం, 2013 (చట్టం)లోని సెక్షన్ 103 నియమాల ప్రకారం, వీసీ/ఓఏవిఎం ద్వారా ఏజిఎంకు హాజరు అవుతున్న వాటాదారులను కోరం లెక్కించుట నిమిత్తం లెక్కించబడును. ఏజిఎంలో ప్రాక్సీ నియామకలం కొరకు వసతి అందుబాటులో ఉండదు.

[illegible]

రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభం	శుక్రవారం, 26 జూలై, 2024న ఉ.9.00గం.లకు ఐఎస్టీ
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు	సోమవారం, 29 జూలై, 2024న సా.5.00గం.లకు ఐఎస్టీ

[illegible]

లాగిన్ రకం	హెల్ప్‌డెస్క్ వివరాలు
ఎన్ఎస్‌డిఎల్‌తో సెక్యూరిటీలు	లాగిన్‌లో ఏదేని టెక్నికల్ సమస్యను ఎదుర్కొంటున్న సభ్యులు evoting@nsdl.com వద్ద అభ్యర్థనను పంపించుట ద్వారా ఎన్ఎస్‌డిఎల్ హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించండి లేదా కాల్ చేయండి 022-4886 7000
సిడిఎస్ఎల్‌తో సెక్యూరిటీలు	లాగిన్‌లో ఏదేని టెక్నికల్ సమస్యను ఎదుర్కొంటున్న సభ్యులు helpdesk.evoting@cdslindia.com వద్ద అభ్యర్థనను పంపించుట ద్వారా ఎన్ఎస్‌డిఎల్ హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించండి లేదా కాల్ చేయండి టోల్ ఫ్రీ నెం.1800 22 55 33

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
హెచ్ఐఎల్ లిమిటెడ్ కొరకు
సం/-
నిధి బిసారియా
కంపెనీ సెక్రటరీ

తేది: 4 జూలై, 2024
ప్రదేశం: న్యూ ఢిల్లీ

SUVEN LIFE SCIENCES LIMITED

Regd Off: 8-2-334, SDE Serene Chambers, 6th Floor, Road No. 5, Avenue 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India. CIN: L24110TG1989PLC009713 Tel: 91 40 2354 1142 / 3311
email: investorservices@suven.com website: www.suven.com

35వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తక ముగింపు మరియు ఇ-ఓటింగ్ సమాచారం ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఏజియం నోటీసులో ఇవ్వబడినట్లుగా వ్యాపారాలను సమీక్షించుటకు వీడియో కాన్ఫరెన్స్ ('వీసి')/ ఇతర ఆడియో విజువల్ విధానం ("ఓవివిఎం") ద్వారా మాత్రమే శుక్రవారం, 02 ఆగస్టు, 2024న ఉ॥ 11:30 గం.లకు ఐఎస్టీకి సువెన్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ యొక్క సభ్యుల 35వ వార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజియం")ను నిర్వహించబడును, భారత కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ)చే జారీచేయబడిన సంబంధిత సర్క్యులర్లను అనుసరించి మరియు దిసెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజ్ బోర్డు ఆఫ్ఇండియా (సెబీ) ("ది సర్క్యులర్స్") మరియు కంపెనీల చట్టం, 2013 (ది చట్టం)లోని అన్ని వర్తించు నియామాలు మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 (సెబీ (ఎల్ఓడిఆర్))ను అనుసరించి ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండా నిర్వహించబడును. వీసి/ఓవివిఎం వసతి ద్వారా పాల్గొంటున్న సభ్యులను కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 103 క్రింద కోరం నిమిత్తం లెక్కలోకి తీసుకోబడును.

సర్క్యులర్లను అనుసరించి, 31 మార్చ్, 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ & స్టాండ్‌అలోన్ ఆర్థిక నివేదికలతోసహా వార్షిక రిపోర్టు 2023-24తోసహా వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) నోటీసును రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్(ఆర్‌టిఏ)/ సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్(డిపిల)తో వారి ఇ-మెయిల్ ఐడిలను రిజిస్టరుచేసిన కంపెనీ యొక్క సభ్యులకు 04 జూలై, 2024న ఎలక్ట్రానిక్ విధానం [illegible]

(ఇ) రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభ రోజు, తేది మరియు సమయం: సోమవారం, 31 జూలై, 2024 (భా.కా.ప్ర ఉ.9.00గం.లు)

(బి) రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు రోజు, తేది మరియు సమయం: గురువారం, 01 ఆగస్టు, 2024 (భా.కా.ప్ర. సా.5.00గం.లు)

(సి) కటాఫ్ తేది: శనివారం, 26 జూలై, 2024

[illegible]

For Suven Life Sciences Limited
సం/-
ప్రదేశం: హైదరాబాద్
తేది: 4 జూలై, 2024
M. No.: F12400

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) సిఐఎన్:ఎల్65110టిఎన్2014పిఎల్‌సి097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్‌పెట్, చెన్నై-600031.
టెలిఫోన్: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022

ది సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ లోన్స్ పొందియున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల రుణాలు వారి సదరు ఆస్తుల తాకట్టు ద్వారా హామీచూపబడినవి. ఆ విధంగా వారు సదరు రుణ ఒప్పందాల నియమాలు& నిబంధనలను పాటించుటలో విఫలమయ్యారు. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం వారి రుణం ఎన్‌పిఏగా వర్గీకరించబడినది. వారిచే ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత ప్రత్యేకంగా వివరించి జారీచేయబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనుట జరిగింది మరియు సదరు మొత్తాల పై తదుపరి వడ్డీ వర్తించబడుతుంది మరియు వారి సదరు తేదీల నుండి వర్తింపచేస్తూ కాంట్రాక్చువల్ రేటు ప్రకారం దానిని చార్జ్‌చేయుట జరుగుతుందని తెలియజేయనైనది.

క్ర. సం	రుణ ఖాతా నెం.	రుణం రకం	రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి ఉన్న మొత్తం
1	67134491	ఆస్తిపై రుణం	1. జరుపుల శ్రీను 2. జరుపుల లలిత	13.01.2024	INR 41,99,135.50/-
ఆస్తికి సంబంధించి ఇంటి నెం.3-101/బి/1 (పిటిఐ నెం.1000002917), ప్లాట్ నెం.2/ఏ పార్ట్, సర్వే నెం.114/2 పార్ట్, విస్తీర్ణం 100చ.గ. లేదా 83.6చ.మీ. ఇదీని యొక్క ప్లింత్ ఏరియా 400 చ.అ. (ఎసిసి), బోడుప్పల్ గ్రామం మరియు మున్సిపల్ కార్పొరేషన్, వార్డు నెం.6, బ్లాక్ నెం.3, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500092, హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.2పార్ట్, పడమర: ప్లాట్ నెం.3, ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: సుబ్బారావు స్థలం.					

ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా పై పట్టికలో పేర్కొన్నట్లు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)వారికి బకాయి ఉన్న మొత్తాలను వారి సదరు తేదీల నుండికాంట్రాక్చువల్ రేటుతో దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొ॥వాటిని చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్ములను కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కు బకాయి వున్న మొత్తాల రియలైజేషన్ కు దీనిపై పేర్కొన్న ఆస్తుల తాకట్టు పై SARFAESI చట్టం యొక్క సెక్షన్ 14 మరియు సెక్షన్ 13(4) క్రింద క్రింది సంతకందారుచే తగిన చర్యలు తీసుకొనుట ప్రారంభించబడినది. తదుపరి మీరు అమ్మకం/లీజు లేదా ఇతర విధానాల ద్వారా సదరు సెక్యూర్డ్ అసెట్స్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద నిషేధింపబడినారు.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)

తేది:05-07-2024
ప్రదేశం: తెలంగాణ

రిజిస్టర్డ్ కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మార్చేందుకు ప్రకటన

ఫామ్ నెం.ఐఎన్‌సి-26
(కంపెనీస్(వ్యవస్థాపన) రూల్స్,2014లోని రూల్ 30కు అనుగుణంగా)
రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ ఎదుట
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13లోని సబ్-సెక్షన్(4) విషయంలో మరియు కంపెనీస్ (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని రూల్30లోని క్లాజ్-ఎ సబ్ రూల్ (5) విషయంలో

[illegible]

ఏదైనా ఉంటే తెలియజేయవచ్చును. దీనితో పాటు ఒక ప్రతిని ఆతవేసి పిటిషనర్ కంపెనీకి దిగువ పేర్కొన్న రిజిస్టర్డ్ కార్యాలయానికి కూడా పంపాలి.
అమ్‌ధాన్‌షు ప్రయివేట్ లిమిటెడ్
డి1, ప్లాట్ నెం.645, రోడ్ నెం.36, వైష్ణవి బిల్డింగ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ.
అమ్‌ధాన్‌షు ప్రయివేట్ లిమిటెడ్ కొరకు మరియు తరఫున
సం/-
కృష్ణ గుప్తా,
డైరెక్టర్, డిఐఎన్: 09178665.
ప్రదేశం: హైదరాబాద్
తేది: 05 జూలై, 2024

ముత్తూట్ హెూమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్

Muthoot Homefin

కార్పొరేట్ కార్యాలయం: యూనిట్ నెం.19-ఎ&బి, 19వ అంతస్తు, ద వాక్, సేనాపతి బాపట్ మార్గ్, దూపెటెల్ కాలేజ్ దగ్గర, బాదర్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర-400 028

సవరణ

ఇందుమూలంగా ఈ ప్రకటన ద్వారా 07,నవంబర్,2023 తేదీన 'నవ తెలంగాణ' దినపత్రికలో (తెలుగు) ప్రచురితమైన డిమాండ్ నోటీసులో మరియు 08, ఫిబ్రవరి,2024 తేదీన ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ (ఆంగ్ల దినపత్రిక)లో 13(4) స్వాధీనతా ప్రకటనలో రుణగ్రహీత పేరు అరికె చైతన్య బాబా, ఎల్ఏఎన్ నెం.051-05100100కు సంబంధించి దిగువ సవరణ ప్రకటన జారీ చేయబడింది. పైన పేర్కొన్న రెండు ప్రకటనల్లో పొరపాటున ఆస్తి చిరునామా: ఫ్లాట్ నెం.366, సర్వే నెం. 70 71& 72, 12వ వీధి, సూరజ్ నగర్, బోడుప్పల్ గ్రామం& గ్రామ పంచాయతీ, రంగారెడ్డి, తెలంగాణ-500098 చిరునామాకు బదులుగా ఫ్లాట్ నెం.336, సర్వే నెం. 70 71& 72, 12వ వీధి, సూరజ్ నగర్, బోడుప్పల్ గ్రామం& గ్రామ పంచాయతీ, రంగారెడ్డి, తెలంగాణ-500098 చిరునామాతో ప్రచురించబడింది. దయచేసి సరైన ఆస్తి చిరునామాతో సదరు ప్రకటనను చదువుకోవాల్సిందిగా కోరడమైనది. పైన పేర్కొన్న సదరు నోటీసులో ప్రచురితమైన మిగతా అంశాల్లో ఎలాంటి మార్పు లేదని గమనించగలరని మనవి.

ప్రదేశం: ఏపి/ తెలంగాణ
తేది: 05 జూలై, 2024
సం/-అధీకృత అధికారి,
ముత్తూట్ హెూమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్.

SOUTH INDIAN Bank

ఎల్‌బి నగర్-కొత్తపేట్ బ్రాంచ్, 1-2-84/1, ప్రశాంతి ఆర్కేడ్ కొత్తపేట్, ఎల్.బి.నగర్ మున్సిపాలిటీ, హైదరాబాద్, పిన్-500035.
ఫోన్: 040-24140433, ఇమెయిల్ ఐడి: br0546@sib.co.in

బంగారం వేలం

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లీయర్‌చేయుటకు కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. బకాయి మొత్తాలను తిరిగిచెల్లించడంలో రుణగ్రహీత విఫలం చెందినారు, ఇందుమూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారులు "ఎక్కడ ఎలా ఉన్నది" & "అక్కడఅలాగే" &"రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" కచ్చితంగా బంగారు ఆభరణాల ఆన్‌లైన్ వేలంను నిర్వహిస్తారు. రుణగ్రహీత గంగాజీ సాయికిరణ్, గోల్డ్ లోన్‌నెంబరు: 0546653000067357 కొరకు 09-07-2024న మ.12.00గం.ల నుండి మ.03.00గం.ల వరకు https://egold.auction tiger.net ద్వారా ఆన్‌లైన్ ద్వారా వేలం నిర్వహించబడును.

మరింత సమాచారం కోసం దయచేసి 6352632523/ 9023724780పై ఆక్షన్‌టైగర్ వారిని సంప్రదించండి.

సం/- మేనేజర్,
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

SOUTH INDIAN Bank

బ్రాంచ్ చిరునామా: ది సౌత్ ఇండియన్ బ్యాంక్, మేడిపల్లి బ్రాంచ్, ప్లాట్ నెం.8, అవిఘ్న ఎన్‌క్లేవ్, పి&టి కాలనీ, మేడిపల్లి-500098
బ్రాంచ్ మెయిల్ ఐడి: br0743@sib.co.in

బంగారం వేలం

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లీయర్‌చేయుటకు కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. బకాయి మొత్తాలను తిరిగిచెల్లించడంలో రుణగ్రహీత విఫలం చెందినారు, ఇందుమూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారులు "ఎక్కడ ఎలా ఉన్నది" & "అక్కడఅలాగే" &"రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" కచ్చితంగా బంగారు ఆభరణాల ఆన్‌లైన్ వేలంను నిర్వహిస్తారు. రుణగ్రహీత శ్రీ.కట్ట శ్రీనివాస్, గోల్డ్ లోన్ ఖాతా నెంబరు: 0743653000033033& 0743653000039833 కొరకు 10-07-2024న మ.12.00గం.లనుండి మ.03.00గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్ ద్వారా వేలం నిర్వహించబడును.

మరింత సమాచారం కోసం దయచేసి 6352632523 పై ఆక్షన్‌టైగర్ వారిని సంప్రదించండి.

సం/- మేనేజర్,
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank

(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది | CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 7వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్‌పెట్, చెన్నై-600031.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు దీనితో పాటుగా చదవదగిన సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) & 9(1) ప్రకారం ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి సంబంధించి విక్రయ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(ల)కు తెలియజేయునది ఏమనగా దిగువ కాలమ్-(iii) లో పేర్కొన్నదిగువ పేర్కొన్న కాలమ్-(iv)లో పేర్కొన్న స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తనఖాపెట్టబడిన/ఛార్జ్ చేయబడిన మరియు స్వాధీనం చేయబడిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను "ఎక్కడైతే ఉన్నదో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఎలాగైతే ఉన్నదో అలాగే" అనే ప్రాతిపదికన ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి 24 జూలై, 2024 తేదీన రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు) వద్ద నుండి బకాయి ఉన్న మొత్తాన్ని రాబట్టుకునేందుకు కాలమ్-(i) ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ వారు (ఇంతకుముందు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) ఇ-వేలం నిర్వహించి విక్రయించనున్నారు.

విక్రయానికి సంబంధించిన షరతులు, నిబంధనల కోసం దయచేసి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ యొక్క లింక్‌ను www.idfcfirstbank.com వద్ద క్లిక్ చేసి వివరాలను పొందవచ్చును.

క్ర. సం.	(i) డిమాండ్ నోటీసు మొత్తం	(ii) అగ్రిమెంట్ ఐడి	(iii) రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) పేరు	(v) రిజర్వ్ ధర మొత్తం	(vi) ఇఎండి మొత్తం	(vii) వేలం తేది& సమయం	(viii) వేలం యొక్క ఇఎండి తేది& సమయం	(ix) పరిశీలన తేది & సమయం	(x) అధీకృత అధికారి యొక్క పేరు & సంప్రదించు నెంబర్
1	రూ. 1784931.09/- డిమాండ్ నోటీసు: 20 ఏప్రిల్,2021	28885181	శ్రీ కమ్మరి శ్రీహరి & శ్రీమతి ఎంది షాహెదాబేగం మొహమ్మద్	రూ. 2088000.00/-	రూ. 208800.00/-	23 జూలై, 2024 ఉ.11.00గం.ల నుండి మ.1.00 గం.లు	22 జూలై, 2024 ఉ.10.00 గం.ల నుండి మ.5.00 గం.లు	15 జూలై, 2024 ఉ.10.00 గం.ల నుండి మ.5.00గం.లు	పేరు: శ్రీ బెక్కంటి వంశీ, సంప్రదించు నెం.6301049783 పేరు: శ్రీ ఎన్.రాజేందర్ సంప్రదించు నెం. 8093772119

(4) తనఖాపెట్టిన ఆస్తి చిరునామా: మచ్చ బొల్లారం, జిహెచ్ఎంసి పరిధి, అల్వాల్ సర్కిల్, అప్పుడు మల్కాజ్‌గిరి మండలం, రంగారెడ్డి జిల్లా, ప్రస్తుతం అల్వాల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని మున్సిపల్ నెం.2-6- 44/202 (పాత నెం.లు 6-44/4, 4-22 నుండి 4-31) కలిగిన ఆవరణపై "యూనిటి ప్లాజా"గా తెలిసిన బిల్డింగ్ కాంప్లెక్స్‌లోని 35 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోపాటుగా ఉమ్మడి ఏరియాతోకలిపి 725 చ.అ.ల ప్లింత్ ఏరియాలోని 2వ అంతస్తులోని నివాసిత ఫ్లాట్ నెం.202 కలిగిన ఆస్తి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఫ్లాట్ నెం.201 & పడమర: మెట్లు.

డిస్‌క్లైమర్: దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ నోటీసు ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ వారికి స్థిరాస్తిని విక్రయించే అధికారం మాత్రమే ఉన్నది, ఒకవేళ స్థిరాల్లో ఒకవేళ చరాస్తులు ఉన్నచో వాటిని విక్రయించే అధికారం లేదని గమనించగలరు.

తేది: 05-07-2024
సం/-అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)

తెలంగాణ ప్రభుత్వము

శ్రీ పోచమ్మ దేవాలయం

దేవాదాయ ధర్మాదాయ శాఖ, రిజిస్ట్రేషన్ నెం.బి/110/2012 డోర్.నెం. 1-7-180, బాకారం, హైదరాబాద్-500020.

బహిరంగ వేలము ప్రకటన

శ్రీ పోచమ్మ దేవాలయం, ధర్మాదాయశాఖ, డోర్ నె. 1-7-180, బాకారం, ముషీరాబాద్, హైదరాబాద్ ప్రాంగణంలో దాతచే నిర్మించిన టిన్ షెడ్‌ను గొడౌన్ కొరకు నెలసరి కిరాయిపై లీజుకు ఇచ్చుటకు తేది 09-08-2024 శుక్రవారం ఉ॥ 11.30 గం॥లకు శ్రీయుత సహాయ కమీషనర్, దేవాదాయ ధర్మాదాయశాఖ, సికింద్రాబాద్ కార్యాలయము, కుల్షాభవన్, కాచిగూడ బహిరంగ వేలము జరుపబడును. వేలంపాటలో పాల్గొను దలచువారు రూ॥ 30,000/- డిపాజిట్ వేలంపాటకు ఒక గంట ముందు వరకు చెల్లించి బహిరంగ వేలము నందు పాల్గొనగలరు. లీజు కాలపరిమితి-స్వాధీనపరచు కొన్న తేదీ నుండి 3 సం॥లు వరకు మాత్రమే.

సం./- కార్యనిర్వహణాధికారి
ఫోన్ నెం. 8008312007
DIPR. R.O.No. 1496-PP/CL/ADVT/1/2024-25, Dt. 04-07-2024

తెలంగాణ ప్రభుత్వము-దేవాదాయశాఖ

శ్రీ హనుమాన్ దేవస్థానం

కర్మన్‌ఘాట్ (గ్రా.), సరూర్‌నగర్ (మం.), రంగారెడ్డి జిల్లా

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

నెం. 54/ఎస్‌హెచ్‌డి/2024 తేది : 04-07-2024

రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్(మం), కర్మన్‌ఘాట్ (గ్రా.)లోని శ్రీ హనుమాన్ దేవస్థానం యొక్క ఆలయ సముదాయం మొత్తానికి పెయింటింగ్ కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా రూ.32.00 లక్షల మొత్తానికి టెండర్లను ఆహ్వానిస్తున్నాం. మరింత సమాచారం కోసం https://tender.telangana.gov.in ను దర్శించగలరు. బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : 05-07-2024, బిడ్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది(సమర్పించుటకు) : 19-07-2024.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
సెల్ నెం : 9441947219
DIPR. R.O.No. 1484-PP/CL/ADVT/1/2024-25, Dt. 04-07-2024

రిజిస్టర్డ్ కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మార్చేందుకు ప్రకటన

ఫామ్ నెం.ఐఎన్‌సి-26
(కంపెనీస్(వ్యవస్థాపన) రూల్స్,2014లోని రూల్ 30కు అనుగుణంగా)
రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ ఎదుట
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13లోని సబ్-సెక్షన్(4) విషయంలో మరియు కంపెనీస్ (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని రూల్30లోని క్లాజ్-ఎ సబ్ రూల్ (5) విషయంలో

[illegible]

ఏదైనా ఉంటే తెలియజేయవచ్చును. దీనితో పాటు ఒక ప్రతిని జతచేసి పిటిషనర్ కంపెనీకి దిగువ పేర్కొన్న రిజిస్టర్డ్ కార్యాలయానికి కూడా పంపాలి.
అమ్‌ధాన్‌షు ప్రయివేట్ లిమిటెడ్
డి1, ప్లాట్ నెం.645, రోడ్ నెం.36, వైష్ణవి బిల్డింగ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ.
అమ్‌ధాన్‌షు ప్రయివేట్ లిమిటెడ్ కొరకు మరియు తరఫున
సం/-
కృష్ణ గుప్తా,
డైరెక్టర్, డిఐఎన్: 09178665.
ప్రదేశం: హైదరాబాద్
తేది: 05 జూలై, 2024

CASPIAN CORPORATE SERVICES LIMITED

(FORMERLY KNOWN AS INTELLIVATE CAPITAL ADVISORS LIMITED)
CIN: L74110TG2011PLC162524
Registered Office: F - Block, 105, First Floor, Surya Towers, Sardar Patel Road, Secunderabad, Hyderabad 500003, Telangana Office No: +91 40-23410031
Website: www.caspianservices.in Email: csicaldept@gmail.com

వీడియో కాన్ఫరెన్సింగ్/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా నిర్వహించనున్న అసాధారణ సర్వసభ్య సమావేశం ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా క్యాస్పియన్ కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్ (ఇంతకుముందు ఇంటెలివేట్ క్యాపిటల్ అడ్వయిజర్స్ లిమిటెడ్) యొక్క అసాధారణ సర్వసభ్య సమావేశం ('ఇజిఎం') సోమవారం,29,జూలై,2024 తేదీన మ.గం.12-00 (ఐఎస్‌టి)కు వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి)/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా ('ఓఎవిఎం') ఇజిఎంలో పేర్కొన్న నియమాలకు అనుగుణంగా వాణిజ్య నిర్వహణలో భాగంగా నిర్వహించబడును.

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ("ఎంసిఏ") ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్‌కు సమ్మతిగా మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ("సెబి") ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్, కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా ("ద యాక్ట్") మరియు సెబి(లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్),2015 ("సెబి లిస్టింగ్ రెగ్యులేషన్స్")లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క ఇజిఎం ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా విసి/ఓఎవిఎం సౌకర్యం ద్వారా నిర్వహించబడును. ఈక్రమంలో సభ్యులు ఉమ్మడి వేదిక లేకుండా భౌతిక హాజరు లేకుండా హాజరు కావొచ్చును. కంపెనీ/ డిపాజిటరీ పార్టిసిపెంట్/ట్స్ వద్ద సభ్యులు ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలను రిజిస్టర్ చేసుకున్నారో వారంతా హాజరు కావొచ్చును, భౌతిక కాపీ కోరిన సభ్యులు పొందవచ్చును.

విసి/ఓఎవిఎం ద్వారా సదరు యాక్ట్‌లోని సెక్షన్ 103 ప్రకారం ఇజిఎంకు హాజరయ్యే వారంతా కోరం ఉద్దేశం కోసం లెక్కన చేయబడతారని తెలియజేయనైనది.

ఎంసిఏ సర్క్యులర్స్ మరియు సెబి సర్క్యులర్స్‌కు సమ్మతిగా, ఇజిఎం నోటీసును ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఎవరైతే సభ్యులు వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలను కంపెనీ యొక్క రిజిస్ట్రార్ & ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ వద్ద మరియు డిపాజిటరీల వద్ద రిజిస్టర్ చేసుకోన్నారో వారందరికీ 04,జూలై,2024 తేదీన ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఇజిఎం నోటీసు పంపించడం జరిగింది.

కంపెనీ యొక్క ఇజిఎం నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.caspianservices.inవద్ద మరియు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.evotingindia.comవద్ద మరియు బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com వద్ద కూడా అందుబాటులో ఉన్నది.

కంపెనీ వారు రిమోట్ ఇ-ఓటింగ్‌వ విధానం ద్వారా తమ సభ్యులందరికీ ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా నోటీసులో పేర్కొన్న అంశాలకు అనుగుణంగా ఇజిఎం కొనసాగుతున్న సమయంలో మరియు ఇజిఎంలో వాణిజ్య నిర్వహణలో భాగంగా సిడిఎస్ఎల్ యొక్క సేవలను వినియోగించుకుంటూ ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఓటింగ్ నిర్వహణ కోసం సౌకర్యాన్ని కల్పించారు.

ఎ) రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన వివరాలు దిగువ చూపబడినవి:

ఓటింగ్ నమోదు చేసేందుకు అర్హత కలిగిన సభ్యుల యొక్క నిర్ధారణ కోసం కటాఫ్ తేదీ:	సోమవారం, 22, జూలై,2024
ఇ-ఓటింగ్ ప్రారంభం తేదీ:	శుక్రవారం, 26,జూలై,2024, ఉ.గం.9-00 (ఐఎస్‌టి)
ఇ-ఓటింగ్ ముగింపు తేదీ:	ఆదివారం, 28,జూలై,2024, సా.గం.5-00 (ఐఎస్‌టి)

సిడిఎస్ఎల్ వారి ద్వారా ఇ-ఓటింగ్ మాడ్యూల్ ఆదివారం, 28,జూలై,2024 తేదీన సాయంత్రం 5 గంటలకు నిలిపివేయబడుతుంది మరియు సభ్యులు నిర్దేశిత తేదీ మరియు సమయం ముగిసిన తరువాత ఓటింగ్ నమోదు చేసేందుకు అనుమతించబడరు.

బి) సభ్యుల యొక్క ఓటింగ్ హక్కులు వారి యొక్క చెల్లించిన కంపెనీ యొక్క షేర్ క్యాపిటల్‌కు నిష్పత్తిలో సోమవారం, 22,జూలై,2024 నాటికి (కటాఫ్ తేదీ నాటికి) ఉంటుంది. ఇజిఎం కొనసాగుతున్న సమయంలో కూడా ఇ-ఓటింగ్ సదుపాయం కల్పించబడుతుంది మరియు సభ్యులు ఎవరైతే ఇజిఎంకు హాజరవుతారో, మరియు రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా వారి యొక్క ఓట్లను నమోదు చేసుకోలేకపోయారో వారంతా సమావేశం కొనసాగుతున్న సమయంలో ఓటింగ్ నమోదు చేసేందుకు అర్హత పొందుతారు. కటాఫ్ తేదీ నాటికి సభ్యుల యొక్క రిజిస్టర్‌లో పేరున్నవారు/ లబ్ధిదారులైన యజమానుల జాబితాలో నమోదయి ఉన్నవారు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ లేదా ఇజిఎం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్ ద్వారా ఓటు నమోదు చేసేందుకు అర్హత కల్గివుంటారు.

సి) కంపెనీలో వాటాలను కల్గివున్న వ్యక్తి మరియు నోటీసు పొందిన పొందిన తర్వాత కంపెనీ యొక్క సభ్యుడిగా మారినవారు మరియు కటాఫ్ తేదీ నాటికి వాటాలను కలిగివున్నవారు రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ నమోదు చేసేందుకు వీలుగా వారి యొక్క యూజర్ ఐడి మరియు లాగిన్ పాస్‌వర్డ్‌ను పొందవచ్చును, సదరు అభ్యర్థనను helpdesk.evoting@cdslindia.com సిడిఎస్ఎల్ ద్వారా నమోదు చేయాలి.

డి) ఇజిఎం కంటే ముందుగా సభ్యులు ఎవరైతే వారి యొక్క ఓటును నమోదు చేశారో వారంతా ఇజిఎంకు హాజరు కావొచ్చును కానీ మరోసారి ఓటు నమోదు చేసేందుకు అనుమతించబడరు.

డిపాజిటరీల వద్ద వాటాదారులు ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలను రిజిస్టర్ చేసుకోలేదో వారంతా లాగిన్ క్రెడెన్షియల్స్ పొందేందుకు మరియు నోటీసులో ప్రతిపాదించిన ప్రతిపాదనలపై ఓటింగ్ ద్వారా ఓటు నమోదు చేసేందుకు అనుసరించాల్సిన పద్ధతులు:

1) భౌతిక వాటాదారుల కోసం: దయచేసి ఫోలియో నెంబర్, వాటాదారుడి పేరు, షేర్ సర్టిఫికేట్ యొక్క స్కాన్ చేయబడిన కాపీ (ముందు మరియు వెనుక భాగం), పాన్ (స్వీయ ధ్రువీకరణతో కూడిన పాన్ కాపీ), ఆధార్ (ఆధార్ కార్డు యొక్క స్వీయ ధ్రువీకరణ కాపీ)ని పొందుపర్చాలి. ఇ-మెయిల్: csicaldept@gmail.com

2) డీమాట్ వాటాదారుల కోసం: దయచేసి వారంతా డీమాట్ అకౌంట్ వివరాలు (సిడిఎస్ఎల్-16 అంకెల లబ్ధిదారుడి ఐడి లేదా ఎన్ఎస్‌డిఎల్-16 అంకెల డిపిఐడి+సిఎల్ఐడి), పేరు, క్లయింట్ మాస్టర్ లేదా కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్ కాపీ, పాన్ (స్వీయ ధ్రువీకరణతో కూడిన పాన్ కాపీ), ఆధార్ (ఆధార్ కార్డు యొక్క స్వీయ ధ్రువీకరణ కాపీ)ని పొందుపర్చాలి. ఇ-మెయిల్: csicaldept@gmail.com

సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఇజిఎం & ఇ-ఓటింగ్‌కు హాజరు అయ్యే విషయంలో ఏమైనా సందేహాలు లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే దయచేసి helpdesk.evoting@cdslindia.comవద్ద సందర్శించాలి లేదా 022-23058738 మరియు 022-23058542/42 వద్ద సంప్రదించాలి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల వారి ఆదేశాల మేరకు మరియు తరఫున
క్యాస్పియన్ కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్ కొరకు
(ఇంతకుముందు ఇంటెల్లివేట్ క్యాపిటల్ అడ్వయిజర్స్ లిమిటెడ్)
సం/-
సుకుమార్ రెడ్డి గార్లపాటి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00966068

ప్రదేశం : తెలంగాణ
తేది:04 జూలై, 2024

ఛీ...ఆయన మారలేదు!

ప్రజా తీర్పును జీర్ణించుకోలేకపోతున్న మోడీ

- రాజకీయ మార్పులను గుర్తించేందుకు నిరాకరణ
- చట్టసభలో ఇక ఘర్షణ వాతావరణమే
- ప్రతిపక్షాల దాడితో ఉక్కిరిబిక్కిరి తప్పదు
- సర్కారుకు దినదిన గండమే



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల అనంతరం చోటుచేసుకుంటున్న రాజకీయ మార్పులను గుర్తించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ నిరాకరిస్తున్నారు. పది సంవత్సరాల తర్వాత లోక్‌సభలో తన పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదన్న వాస్తవాన్ని ఆయన జీర్ణించుకోలేక పోతున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు మోడీ రెండు గంటలకుపైగా సుదీర్ఘ సమాధానం ఇచ్చారు. ఆయన ప్రసంగిస్తున్నంతసేపూ ప్రతిపక్ష సభ్యులు 'మణిపూర్‌ను రక్షించండి', 'భారత్ జోడో' అంటూ నినాదాలు చేస్తూనే ఉన్నారు.

అంతకుముందు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ప్రసంగంలోని కొన్ని భాగాలను రికార్డుల నుండి తొలగించాలని స్పీకర్ ఓం బిర్లా తీసుకున్న నిర్ణయం ఈ ఘర్షణ వాతావరణానికి కారణమైంది. ప్రతిపక్ష నేత ప్రసంగంలోని కొంత భాగాన్ని రికార్డుల నుండి తొలగించడం కూడా ఇదే మొదటిసారి. ప్రధాని మాటలకు ఎంత విలువ ఉంటుందో ప్రతిపక్ష నేత మాటలకు కూడా అంతే విలువ, గౌరవం ఉంటుంది.

ఘర్షణ తప్పదేమో?

ఏకాభిప్రాయంతో పనిచేస్తామని అధికార, ప్రతిపక్ష సభ్యులు తొలుత హామీ ఇచ్చినప్పటికీ సమావేశాలలో ఎక్కడా ఆ వాతావరణం కన్పించలేదు. 18వ లోక్‌సభ తొలి సమావేశాల తీరును గమనిస్తే రాబోయే కాలంలో ఇరు పక్షాల మధ్య ఘర్షణ తప్పదన్న సంకేతం కన్పించింది. సభలో తరచుగా వ్యక్తిగత దూషణలు కూడా వినిపించాయి.

ఇలాంటి పరిస్థితులలో రాబోయే కాలంలో సభ ఎలా నడవబోతోందని అంచనా వేయడం కష్టమేమీ కాదు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గురించి ప్రధాని ఎంత గొప్పగా మాట్లాడినప్పటికీ 16వ, 17వ లోక్‌సభలు ఎలా నడిచాయో ప్రస్తుత లోక్‌సభ కూడా అదే దారిలో నడుస్తుందేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అవి వికటించిన ఎత్తుగడలే

మోడీ తన ప్రసంగంలో అధిక సమయాన్ని రాహుల్ గాంధీ, కాంగ్రెస్‌పై దాడికే వెచ్చించారు. మధ్యలో వికసిత్ భారత్, లక్‌పతి దీదీ ప్రస్తావన తెచ్చారు. హిందూ సమాజానికి తానే రక్షకుడిని అనే విధంగా వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి ఇవే ఎత్తుగడలను ఆయన సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో అనుసరించారు. అయితే అది వికటించి బీజేపీ 63 స్థానాలను నష్టపోయింది. లోక్‌సభలో మ్యాజిక్ ఫిగర్‌కు ఆమడ దూరంలో నిలిచింది.

అన్నీ వ్యతిరేకతలే

ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీకి అన్నీ కుదుపులు, 'అపశకునాలే' ఎదురవుతున్నాయి. యూజీసీ-నెట్, నీట్ పరీక్షలు ప్రహసనంగా మారాయి. కుంభకోణాలు, లీకేజీలతో అవి రద్దు కావడమో లేదా వాయిదా పడడమో జరిగింది. రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, వెడల్పాటి రోడ్లు, వందేభారత్ రైళ్ల రూపంలో మౌలిక సదుపాయాలు దెబ్బతింటున్నాయి. చివరికి అయోధ్యలో నిర్మించిన రామమందిరంలో కూడా పైకప్పు లీకై నీరు కారింది. రెండు రోజుల క్రితం ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో నిర్వహించిన ప్రార్థనా సమావేశంలో తొక్కిసలాట జరిగి 161 మంది ప్రాణాలు కోల్పోయారు. మణిపూర్‌లో జరిగిన హింసాకాండపై ఆ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ సభ్యుడు బిమోల్ అకోయిజామ్ లోక్‌సభలో చేసిన అర్ధరాత్రి ప్రసంగం అధికార పక్షాన్ని ఉక్కిరిబిక్కిరి చేసింది.


ఇక రోజూ గండమే

16వ, 17వ లోక్‌సభ సమావేశాలలో అంతరాయాలు, వాకౌట్లు, గందరగోళాలు, చివరికి బీజేపీ యేతర సభ్యుల సస్పెన్షన్లు వంటి అవాంఛనీయ పరిణామాలు చోటుచేసుకోవడం తెలిసిందే. అధికార పార్టీకి పూర్తి మెజారిటీ ఉండడంతో అప్పుడు దాని ఆటలు సాగాయి. అయితే ఇప్పుడు లోక్‌సభ పొందిక గతానికి భిన్నంగా ఉంది. అధికార పక్షం తీవ్రమైన పోటీని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రతిపక్ష ఇండియా బ్లాక్ 234 మంది ఎంపీలతో బలంగా ఉంది. కాబట్టి దాని గొంతు నొక్కడం అంత తేలిక కాదు. 17వ లోక్‌సభలో తృణమూల్ కాంగ్రెస్ సభ్యురాలు మహువా మొయిత్రా సభా సంఘం బహిష్కరించింది. ఆ కమిటీలోని పలువురు సభ్యులు ఇటీవలి ఎన్నికలలో పరాజయం పాలయ్యారు. సభలో బీజేపీకి ప్రస్తుతం 240 మంది సభ్యులు ఉన్నారు. అంటే ప్రతిపక్ష కూటమి కంటే కేవలం ఆరు స్థానాలు మాత్రమే ఎక్కువగా ఉన్నాయి. సంకీర్ణ భాగస్వాములతో కలిపి ఎన్డీఏ బలం 293. ఇది ఏ రకంగా చూసినప్పటికీ స్వల్ప మెజారిటీయే. అంటే ప్రభుత్వానికి ఇక దినదిన గండం తప్పదు. అయితే ఈ వాస్తవాన్ని అంగీకరించడానికి మోడీ, బీజేపీ ఇష్టపడడం లేదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు మోడీ ఇచ్చిన సమాధానాన్ని గమనిస్తే ఈ విషయం అర్థమవుతుంది.

దాడిని తట్టుకోవడం ఈజీ కాదు

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చకు మోడీ ఇచ్చిన సమాధానంలో ఈ అంశాలేవీ ప్రస్తావనకు రాకపోవడం గమనార్హం. పరీక్షా పత్రాల లీకేజీని గురించి మాట్లాడినప్పటికీ లక్షలాది మంది యువ విద్యార్థులకు ఆ మాటలు ఊరట ఇవ్వలేకపోయాయి. వారికి సాంత్వన కలిగించలేకపోయాయి. కాగా భవిష్యత్తులో ప్రతిపక్షాల వ్యూహం ఎలా ఉంటుందన్నది ఆయా పార్టీల నేతల ప్రసంగాలను బట్టి అర్థమవుతోంది. ఎన్నికల ప్రచారం సమయంలో ఇండియా బ్లాక్ లేవనెత్తిన నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి పలు అంశాలను రాహుల్ తన ప్రసంగంలో లేవనెత్తి ప్రభుత్వంపై విమర్శలు సంధించారు. పరీక్షా పత్రాల లీకేజీలు కూడా వారికి ఆయుధాలుగా మారాయి.

జరుగుతున్న పరిణామాలను గమనిస్తే రాబోయే కాలంలో మోడీ, బీజేపీలు ప్రతిపక్షాల దాడిని తట్టుకోవడం అంత తేలిక కాదని అనిపిస్తోంది. ఏదేమైనా గతంలో కంటే ఇప్పుడు భిన్నమైన వాతావరణం స్పష్టంగా కన్పిస్తోంది. రాహుల్‌పై వ్యక్తిగత విమర్శలకు స్వస్తి చెప్పి, కాంగ్రెస్‌ను అదే పనిగా నిందించడం మానేసి, ప్రజలు ఇచ్చిన తీర్పును సరిగా అర్థం చేసుకొని, తప్పిదాలను సరిదిద్దుకుంటే మంచిది. లేకుంటే ప్రజల దృష్టిలో మోడీ, బీజేపీ మరింత చులకన కాక తప్పదు.



ఆయనకు సంఘ్‌తో సంబంధాలు !

- ఎన్టీఏ ఛైర్మెన్ జోషీపై గతంలో ఇంటెలిజెన్స్ నివేదిక
- ఆర్ఎస్ఎస్ సిఫారసులతోనే 2006లో ఎంపీపీఎస్సీ ఛైర్మెన్ పదవి
- 2009లో ప్రొఫెసర్ల నియామకంలో భారీగా అవకతవకలు

న్యూఢిల్లీ : ఆర్ఎస్ఎస్ సిఫార్సు మేరకు 2006లో మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంపీపీఎస్సీ) ఛైర్మెన్‌గా ప్రదీప్ కుమార్ జోషీని నియమించారు...ఇది సమాచార హక్కు చట్టం కింద బహిర్గతమైన సమాచారం ఆధారంగా హక్కుల కార్యకర్త అజయ్ దూబే చేసిన ఆరోపణ. 2009లో జోషీ హయాంలో జరిగిన ప్రొఫెసర్ల నియామకంలో పెద్ద ఎత్తున అవకతవకలు చోటుచేసుకున్నాయని అజయ్ తెలిపారు. ఆ ప్రదీప్ కుమార్ జోషీయే ప్రస్తుతం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. ఎన్టీఏ నిర్వాకం కారణంగా పలు ప్రవేశ పరీక్షలను రద్దు చేయడమో, వాయిదా వేయడమో లేదా తిరిగి నిర్వహించడమో జరిగిన విషయం తెలిసిందే.

పేపర్ లీకేజీల నేపథ్యంలో ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ సింగ్‌ను మోడీ ప్రభుత్వం గత నెల 22న పదవి నుండి తప్పించింది. రోజువారీ కార్యకలాపాలకు డైరెక్టర్ జనరల్ బాధ్యుడవుతారు. కానీ నిర్ణయాలు తీసుకునేది మాత్రం ఛైర్‌పర్సనే. కానీ ఆయనపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. విద్యార్థుల ఆందోళనలు, నిరసనలు కొనసాగుతున్నప్పటికీ ఆయన కుర్చీని వీడడం లేదు. జోషీ గతంలో ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్‌గా పనిచేశారు. ఆ తర్వాత 2020 ఆగస్టులో యూపీఎస్సీ పగ్గాలు చేపట్టారు. గత సంవత్సరం ఆగస్ట్ 14 ఎన్టీఏ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించారు.

సంఘ్ సిఫార్సు మేరకే...

జోషీకి బీజేపీ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, బీజేపీ సీనియర్ నేత డాక్టర్ మురళీ మనోహర్ జోషీతో ఆయనకు సంబంధాలు ఉన్నాయని ఆర్‌టీఐ ద్వారా హక్కుల కార్యకర్త దూబే పొందిన విశ్వసనీయ ఇంటెలిజెన్స్ నివేదిక చెబుతోంది. ఈ నివేదికను 2006 జూన్ 8న మధ్యప్రదేశ్ స్పెషల్ బ్రాంచ్ రూపొందించింది. దానిని అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కార్యదర్శికి పంపారు. ఇంటెలిజెన్స్ నివేదికలో భాగంగా సంఘ్ ప్రచారక్ వినోద్‌జీ సంతకం చేసిన చేతిరాత నోట్‌ను కూడా అప్పటి ముఖ్యమంత్రికి పంపారని దూబే తెలిపారు. 'ప్రదీప్ జోషీ ఏబీవీపీకి నేతృత్వం వహించారు. ప్రస్తుతం ఆయన జబల్పూర్‌లోని రాణీ దుర్గాదేవి యూనివర్సిటీలో ప్రొఫెసర్. ఆయన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ కావాలని అనుకుంటున్నారు' అని ఆ నోట్‌లో ఉంది. సంఘ్ సిఫారసు మేరకే జోషీని ఎంపీపీఎస్సీ ఛైర్మెన్‌గా నియమించారని దూబే ఆరోపించారు.

ఆనాడే అవకతవకలు

2009లో ఎంపీపీఎస్సీ ఛైర్మెన్‌గా జోషీ పనిచేస్తున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యా శాఖలో ఫస్ట్ క్లాస్ గెజిటెడ్ ప్రొఫెసర్ల నియామకాలలో అవకతవకలు జరిగాయి. ఈ వ్యవహారం హైకోర్టు వరకూ వెళ్లింది. తప్పుడు ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ల ఆధారంగా అనర్హులైన వారిని ప్రొఫెసర్లుగా నియమించారని ఆరోపణలు వచ్చాయి. తాజాగా పదవి నుండి తొలగించబడిన ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ గత సంవత్సరం జూన్‌లో అందులో చేరారు. ఆయన మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సన్నిహితుడని అంటారు.

విభజన సమస్యలను

పరిష్కరించాలి

- సీఎంల సమావేశాన్ని స్వాగతించిన సీపీఐ(ఎం)
- ఆ గ్రామాలను భద్రాచలంలో కలపాలి
- పోలవరం ముంపు గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపాలి
- కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పర్యవేక్షణకు ఉన్నతస్థాయి సలహామండలిని నియమించాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి తమ్మినేని లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వివిధ అంశాలపై చర్చించేందుకు శనివారం హైదరాబాద్‌లో సమావేశం కావడాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ స్వాగతించింది. ఇరు రాష్ట్రాల మధ్య అనేక సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందని తెలిపింది. అపరిష్కృతంగా ఉన్న విభజన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గురువారం లేఖ రాశారు.

- విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పరిసర గ్రామాలైన పురుషోత్తపట్నం, గుండాల, పిచ్చుకలపాడు, ఎటపాక, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలిపేలా చర్యలు తీసుకోవాలి.
- భద్రాచలం చుట్టూ ఆంధ్ర ప్రాంతం ఆనుకుని ఉండడం వల్ల కనీసం డంపింగ్ యార్డుకు చోటులేదు.
- పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీ పరిధిలో 900 ఎకరాల రాముడి దేవస్థానం భూములున్నాయి.
- మూడు గ్రామపంచాయతీల పరిధిలో రహదారి సమస్యలను కూడా ప్రజలు ఎదుర్కొంటున్నారు.
- పోలవరం బ్యాక్‌వాటర్ సమస్య వల్ల భద్రాచలం, బూర్గంపాడు మండలాలు, ఇతర ముంపు గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపాలి.
- విభజన చట్టంలో (ఎ) ఉక్కు ఫ్యాక్టరీ (బి) ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నాలుగు వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్తుకేంద్రం (సి) కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ (డి) సింగరేణికి సంబంధించిన అంశాలున్నాయి. ఈ కాలంలో ఇవన్నీ నిర్లక్ష్యానికి గురయ్యాయి. తెలంగాణలోని బొగ్గు బ్లాకులను కేంద్రం నేరుగా వేలం పెట్టి సింగరేణి సంస్థను దెబ్బతీస్తున్నది. సింగరేణి బొగ్గు నిల్వలు సరిపడా ఉన్నప్పటికీ ఒడిశా నుంచి బొగ్గు దిగుమతి చేసుకోవాలని థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులకు కేంద్రం ఆంక్షలు పెట్టడం వల్ల ప్రజలపై భారం పడుతున్నది. హైగ్రేడ్ ఇనుప ఖనిజం లభ్యత ఉన్నప్పటికీ నేటికీ ఉక్కు ఫ్యాక్టరీ మంజూరు చేయలేదు. దీన్ని వెంటనే ప్రారంభించాలి.
- కృష్ణా-గోదావరి నదీజలాలపై చట్ట ప్రకారం రెండు రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుల ఏర్పాటులోనూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపరీతమైన జాప్యం చేసింది. ఈ బోర్డుల కార్యకలాపాల పర్యవేక్షణకు కేంద్ర ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి సలహామండలిని నియమించాలి. దీనికి కేంద్ర ప్రభుత్వ జల వనరుల శాఖ మంత్రి ఛైర్మెన్‌గా, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండాలి. వివాదాలను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలి.
- తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలను కలిపేందుకు రహదారుల నిర్మాణంపై విభజన చట్టంలో కేంద్రం హామీ ఇచ్చింది. ఆ పని ఇంకా మొదలుపెట్టలేదు.
- ఇరు రాష్ట్రాలకు సంబంధించిన ఉద్యోగుల సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయి. వాటిని పరిష్కరించాలి. పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఇచ్చిన హామీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అన్ని పక్షాలు, ప్రజల మద్దతును కూడగట్టాలి.

మా గనులు మాకే ఇవ్వాలి



నవతెలంగాణ - కోల్‌సిటీ

బొగ్గుగనుల వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతమవు తున్నాయి. తెలంగాణలోని గనులు ఈ ప్రాంతానికే చెందాలని సింగరేణి కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు ఆందోళనకు దిగుతున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గనులను వేలం వేసేందుకు జూన్ 21 కేంద్రబొగ్గు గనుల శాఖ నామినేషన్లు దాఖలు చేయాలని కోరింది. దేశవ్యాప్తంగా 61 గనులకు వేలం ప్రకటన చేసింది. వీటిలో తెలంగాణకు చెందిన శ్రావణపల్లి బొగ్గుబ్లాకు-3 ఉండటంతో ఈ ప్రాంత కార్మిక సంఘాలు ఆందోళన బాటపట్టాయి.

2015లో నుంచే..

135 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి ఇప్పటి వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న బొగ్గు నిక్షేపాలపై పూర్తి హక్కుదారుగా ఉంది. కేంద్ర ప్రభుత్వం 2015లో ఎంఎండీఆర్(మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్‌మెంట్ రెగ్యులేషన్ యాక్ట్) చట్టం తీసుకురావడంతో దేశంలోని ఖనిజాలపై పూర్తి అధికారం కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి వెళ్లింది. అప్పటి నుంచే ప్రజల సహజ వనరులైన బొగ్గు గనులను వేలం వేస్తూ ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 61గనులకు వేలం ప్రకటన చేసింది. అందులో సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గుబ్లాకు-3 కూడా ఉంది. గతంలో మూడుసార్లు నిర్వహించిన టెండర్లలో మన రాష్ట్రంలోని శ్రావణపల్లితో పాటు సత్తుపల్లి, కోయగూడెం, కెకె-6 గనులు కూడా ఉన్నాయి. వీటిలో కోయగూడెం, సత్తుపల్లి బ్లాకులకు రెండు సంస్థలు టెండర్లు వేయగా.. వాటిని ఆ సంస్థలకు కేటాయించారు. అయినా ఇప్పటి వరకు ఎలాంటి పనులూ మొదలు పెట్టలేదు. తాజాగా శ్రావణపల్లి గనికి మళ్లీ టెండర్లు పిలవడంపై సింగరేణిలో ఆందోళన నెలకొంది.

శ్రావణపల్లి గని బలాబలాలు..

- ఈ గనిలో 94 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉండగా, దీని జీవితకాలం 33 సంవత్సరాలు.
- ఓసీ ఏర్పాటుకు అంచనా వ్యయం సుమారు రూ.1000 కోట్లు
- గ్రేడ్ 9 బొగ్గు వెలువడితే టన్నుకు రూ.6 వేలు లభిస్తుంది.
- గ్రేడ్.1 బొగ్గు రూ.4500 లభిస్తుంది.
- 600 మందికి శాశ్వత ఉద్యోగులకు, 400 మందికి కాంట్రాక్టు ఉద్యోగ అవకాశం ఉంది.
- ఓసీ ఏర్పాటుకు 1936 హెక్టార్ల భూమి అవసరం కాగా దీనిలో అటవీశాఖకు సంబంధించింది-878 హెక్టార్లు కాగా ప్రభుత్వం, ప్రయివేట్‌కు చెందినది 1058 హెక్టార్ల భూమిని గుర్తించారు
- ఈ గని నుంచి బొగ్గు వెలికి తీయదానికి సుమారు నాలుగేండ్లు పట్టే అవకాశముంది.

టెండర్లకు వెళ్లని సింగరేణి..

కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేస్తున్నా ఇప్పటి వరకు సింగరేణి పాల్గొనలేదు. దీంతో తెలంగాణలోని రెండు బొగ్గు బ్లాకులు ప్రయివేటుకు వెళ్లాయి. సింగరేణి అంతటి స్థాయి లేకపోవడంతో ఆ కంపెనీలు పనులు మొదలు పెట్టలేదు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలాన్ని వ్యతిరేకించడంతో సింగరేణి వేలంలో పాల్గొనలేదు. ఇప్పటికే రెండు బొగ్గుబ్లాకులు చేజారడంతో తాజా వేలం ప్రకటనలో సింగరేణి పాల్గొని శ్రావణపల్లి గనికి టెండరు నామినేషన్ వేసింది.

కొంగు బంగారానికి ముప్పు..

తెలంగాణ కొంగు బంగారంగా విలసిల్లుతున్న సింగరేణి సంస్థ మనుగడ ఇప్పుడు ప్రమాదంలో పడింది. ఈ ప్రాంతంలోని బొగ్గు నిల్వలు తరిగి పోతుండటం.. కొత్తగా ఏర్పాటు చేస్తున్న బొగ్గు బ్లాకులు ప్రయివేటుపరం అవుతుండటంతో బొగ్గు ఉత్పత్తిలో అపార అనుభవం ఉన్న సింగరేణి మనుగడ ప్రశ్నార్థకమైంది. 2015కు ముందు గోదావరి-ప్రాణహిత లోయలో 600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న బొగ్గు నిల్వలపై సింగరేణికి గుత్తాధిపత్యం ఉండేది. సింగరేణి ప్రస్తుతం 39బొగ్గు గనుల్లో మైనింగ్ చేస్తుండగా.. రానున్న ఐదేండ్లలో వీటిలో 8 భూగర్భ గనులు, మూడు ఓపెన్ కాస్టులు మూతపడనున్నాయి. ఆ తర్వాత మరో ఐదేండ్లలో 2032 నాటికి మరో 5 భూగర్భ గనులు, 6ఓపెన్ కాస్టులు కలిపి.. 11 గనులు మూతపడతాయి. 2037-38 నాటికి మరో 5గనులు మూతపడ నుండగా.. 12 గనులు మాత్రమే సింగరేణి పరిధిలో ఉంటాయి.

తగ్గిపోతున్న కార్మికుల సంఖ్య

2014నాటికి సింగరేణిలో కార్మికుల సంఖ్య 60 వేలకు పైగా ఉండగా.. ప్రస్తుతం 40 వేలకు తగ్గింది. రానున్న 15ఏండ్లలో గనుల సంఖ్య 12కు తగ్గితే కార్మికుల సంఖ్య 8వేలకు పడిపోయే ప్రమాదం ఉంది. గడిచిన పదేండ్లలో సింగరేణి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.49,666 కోట్లను పన్నుల రూపంలో చెల్లించింది. రాష్ట్ర ప్రభుత్వానికి 9రకాల ట్యాక్సులు, రాయల్టీల రూపంలో రూ.23,446 కోట్లు చెల్లించగా, కేంద్ర ప్రభుత్వానికి 21రకాల పన్నుల ద్వారా రూ.26,207 కోట్లు చెల్లించింది. దీంతో పాటు రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో గనులు విస్తరించి ఉండటంతో ఆ ప్రభావిత ప్రాంత గ్రామాల్లో రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనపై సీఎస్ఆర్ నిధుల కింద అభివృద్ధి పనులు చేపడుతోందని సింగరేణికే ఈ ప్రాంత గనులు అప్పగించాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

శ్రావణపల్లి కావాల్సిందే..

శ్రావణపల్లి ఉపరితల గని ఏర్పాటు అంశం ప్రస్తుతం రాష్ట్రం, దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మంచిర్యాల జిల్లాలోని నెన్నెల మండలంలో శ్రావణపల్లి గనిని ఏర్పాటు చేసేందుకు సింగరేణి 20ఏండ్ల కిందట ప్రణాళిక సిద్ధం చేసింది. అప్పటి నుంచి అనేక రకాల సర్వేలు నిర్వహించి ఇప్పటికే రూ.10 కోట్లకు పైగా ఖర్చు చేసింది. గతంలో దీని ఏర్పాటుపై నిరసనలు వెల్లువెత్తడంతో .. సింగరేణి పూర్తిస్థాయిలో ముందుకెళ్లలేకపోయింది.

సింగరేణి ప్రాంత గనుల వేలంపై నేడు ఆందోళన

కార్మికులు, రాజకీయ పార్టీ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన

చట్టంలో వెసులుబాటు

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎంఎండీఆర్ చట్టంలోనే వెసులుబాటు ఉంది. దానిని వినియోగించుకొని ఈ ప్రాంత గనులను సింగరేణికి కేటాయించేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. ఎంఎండీఆర్ చట్టం ప్రకారం ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి కేటాయిస్తే ఎలాంటి అభ్యంతరమూ ఉండదు. బొగ్గు ఉత్పత్తిలో అపార అనుభవమున్న సింగరేణికి గనులను కేటాయిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాయల్టీ రూపంలో పన్నులు వస్తాయి.

- జనక్ ప్రసాద్, ఐఎన్టీయూసీ నాయకులు.

గనులు వస్తే ఉపాధి పెరుగుతుంది

సింగరేణికి గనులను కేటాయిస్తే ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. నామినేషన్ వేసిన సింగరేణికి శ్రావణపల్లి గనిని కేటాయించాలి. కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి ఈ ప్రాంతానికి చెందిన నేత.. దీనిపై సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలి. గతంలో నామినేషన్ పద్ధతిలో గనులను కేటాయించిన సందర్భం ఉంది. అదేవిధంగా సింగరేణికి కూడా శ్రావణపల్లి గనిని కేటాయించాలి.

- వి.సీతారామయ్య, ఏఐటీయూసీ నాయకులు

2020 నుంచే ముమ్మరం..

ఎంఎండీఆర్ యాక్ట్-2016 నుంచి అమల్లోకి వచ్చినా దేశంలో 2020నుంచి బొగ్గు గనుల వేలం ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పటికే తొమ్మిది సార్లు వేలం నిర్వహించగా.. 10వ విడత వేలం హైదరాబాద్‌లోనే చేపడుతున్నారు. ఎంఎండీఆర్ యాక్ట్-2016లోని సెక్షన్ 17(2)ఏ ప్రకారం ప్రత్యేక అధికారాలతో బొగ్గు బ్లాకులను రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థకు కేటాయించే విచక్షణ కేంద్రానికి ఉంది. ఈ మేరకు బొగ్గు బ్లాకులను సింగరేణికి రిజర్వ్ చేసి తెలంగాణ ప్రాంత ఉనికితో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు. దీనిపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కార్మిక సంఘాల నాయకులు కేంద్రానికి నివేదికలు ఇచ్చారు.

ముంపు ప్రాంతాలు..

ముంపు గ్రామాల్లో ప్రధానంగా శ్రావణపల్లి ఒక్కటి కాగా ఇక్కడ 60 కుటుంబాలు నివాసముంటున్నాయి. పంచాయతీ కేంద్రమైన జెండా వెంకటాపూర్ 350 కుటుంబాలు ఉండగా 150కుటుంబాలు ముంపునకు గురికానున్నాయి. శ్రావణపల్లి శివారులోని సర్వే నంబర్ 4 నుంచి 50 వరకు 100 హెక్టార్లు ముంపునకు గురికానుంది.

భగీరధపేట, శ్రావణపల్లి గ్రామం శివారులోని 40, 96 సర్వే నంబర్, జోగాపూర్, మెట్‌పల్లి, నార్వాయిపేట గ్రామాల రైతులకు చెందిన 200హెక్టార్ల భూమి ముంపునకు గురవుతోంది. 200 హెక్టార్లలో సుమారుగా 90 శాతం మామిడి తోటలు ఉన్నాయి. ఇక్కడ ఎకరానికి రూ.10-20 లక్షల వరకు ధర పలుకుతోంది. ఈ భూములను రైతులు వదులుకోవడానికి సిద్ధంగా లేరు. ఈ ప్రభావిత ప్రాంత గ్రామాలైన వెంకటాపూర్, మెట్‌పల్లి, చిత్తాపూర్, ఆవడం, మామిడిగట్టు, నార్వాయిపేట తదితర గ్రామాల్లో 1200 కుటుంబాలు నివాసముంటున్నాయి. జెండా వెంకటాపూర్లో 20 ఎకరాల్లో ఉన్న ఉన్న క్యాథలిక్ చర్చి ఆస్పత్రి ముంపు జాబితాలో ఉంది.

సంపాదకీయం

శవాల మధ్య వెతుకులాట!

తన తల్లి కోసం, మేనత్త కోసం ముందు ఘటనా స్థలానికి, ఆ తర్వాత అధికార్లు ఆర్డరేసిన అలీఘడ్‌కీ, అక్కడా లేకుంటే ఈటాకి ఉరుకులు పెట్టాడు చందన్ జాతవ్! ఏ శవాల గుట్టల్లోనూ తమవారు లేరు. ఎవరికి కంప్లెయింట్ ఇవ్వాలో తెలీదు. వారి జాడ చెప్పేవారు లేరు. దీనంగా ఆకాశం వైపు చూస్తూ కుమిలి పోయేవారు కొందరు. తన తల్లీ, భార్య, కూతురు విగత జీవులుగా కన్పడి, గుండె పగిలి వారి చితికి నిప్పంటించే లోపు, పదే పదే స్పృహ తప్పిపడే వ్యక్తి కన్నీటిని తుడవగలరా ఈ లోకంలో ఎవరైనా? అది శత్రు దేశాలు బాంబువేసిన ప్రదేశం కాదు. అక్కడ భూకంపమొచ్చి భవనాలు కూలిపోలేదు. వీళ్ళంతా నిరుపేదలు. అంటే సామాజికంగా వెనుకబడ్డవారు కూడా. బతుకులు దుర్భరమై భక్తి మార్గంలో ఓదార్పు దొరకవచ్చునే నమ్మకంతో గడ్డిపోచల్ని కూడా మానులుగా భ్రమపడే అల్ప జీవులు.

ఈ ఘటన జరగంగానే బాబా, ఆయన శిష్యబృందం అక్కడ్నించి మాయమయ్యారు. ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరే లేదు కాబట్టి ఆదిత్యనాథ్ సర్కార్ ఆయన కోసం వేటాడట్లేదు. 'సంఘవ్యతిరేక శక్తులు' జొరబడ్డారట! ఆశ్చర్యమేమంటే మహిళల జాతీయ కమీషన్ చైర్ పర్సన్ (బీజేపీ) జాతీయ కౌన్సిల్ సభ్యురాలే) భోలే బాబానే దీనంతటికి కారణం. ముందు అతన్ని అరెస్ట్ చేయాలని చెప్పింది. ఆదిత్యనాథ్ ఆలోచనలో ఏముందో? ఒక జర్నలిస్టు తీసిన లెక్కప్రకారం ఇటు వంటి ఘటనలు ఇప్పటికి సుమారు డజను జరిగాయి దేశంలో. ప్రజల చైతన్యం పెరగకపోతే లేదా అభ్యుదయ శక్తులు పెంచలేకపోతే ఇవి పునరావృతం అయ్యే ప్రమాదముంది. ప్రజల విలువైన ప్రాణాలు గాల్లో కలిసి పోతాయి.




ఫులురామ్ గ్రామంలో ప్రవచనాలు (సత్సంగ్) వినడానికి వచ్చారు. అది పది, పదిహేను వేల మంది పట్టే స్థలమట (దాన్నే తర్వాత 80 వేల మంది స్థలమని మీడియా చిలక పలికింది) బాబా నారాయణ్ హరి అలియాస్ సాకార్ విశ్వ హరి బాబా అలియాస్ భోలే బాబా 1990 వరకు పోలీస్ కానిస్టేబుల్. 1991 నుండి ఆ అవతారం చాలించి ఈ భోలే బాబాలోకి పరకాయ ప్రవేశం చేశాడు. అప్పర్ ప్రైమరీ విజ్ఞానంతోనే ప్రవచాలు ప్రారంభించాడు. తొక్కిసలాట తర్వాత ఆ భక్తుల భర్తలు, తండ్రులు, కొడుకులు సదరు ఆశ్రమంపై చెప్పులు, రాళ్ళూ ఎందుకు విసిరారు? అంత చిన్న గ్రామంలోకి రెండున్నర లక్షల మంది ప్రవాహంలా వచ్చి పడ్తూంటే జిల్లా యంత్రాంగం గుడ్లప్పగించి చూసిందా? దీనికి బాధ్యతెవరిది? ఈ 'భోలే బాబా' ఆదిత్యనాథ్ బాబా రాజ్యంలోనే ఎందుకవతరించాడు? ఎఫ్ఐఆర్‌లో విశ్వహరి అలియాస్ నారాయణ్ హరి పేరు ఎందుకు చేర్చలేదు? రంగంలోకి దిగిన ఆదిత్యనాథ్ ఇందులో సంఘ వ్యతిరేక శక్తుల కుట్ర కోణం కూడా ఉండవచ్చున్న ప్రకటన వెనుక మాస్టర్ ప్లాన్ ఏమైనా ఉందా?

సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ గారి నివేదికలో నేలంతా బురదగా జారుతూ ఉన్నపుడు భోలే బాబా గారి వ్యక్తిగత సిబ్బంది (బౌన్సర్లు) ప్రజల్ని వెనక్కి నెట్టేయడమే ప్రధాన కారణంగా పేర్కొన్నారు. సదరు బాబా నడిచిన చోట మట్టిని తాకడానికి జనం ఒకరిపై ఒకరు విరగబడ్డారట! ఆ బాబా నడిచిన చోట మట్టిని నోట్లో వేసుకుంటేనో, నుదిటికి రాసుకుంటేనే మంచి జీవితం వస్తుందన్న మూఢనమ్మకం ప్రజల ప్రాణాలను వందల సంఖ్యలో బలిగొంది. ఈ మాజీ పోలీస్ కానిస్టేబుల్ గతంలో లైంగిక వేధింపుల కేసులో జైలుకెళ్ళొచ్చాడు. కరోనా సమయంలో యాభై మందితో 'సత్సంగ్' నిర్వహిస్తానని పర్మిషన్ తీసుకుని యాభైవేల మందిని పోగేశాడన్న ఘనత కూడా ఈయనదే. యూపీలో కరోనా విస్తృతికి ఈయన కూడా తన 'వంతు' కృషి చేశాడన్నమాట.

ఈ ఘటన జరగంగానే బాబా, ఆయన శిష్యబృందం అక్కడ్నించి మాయమయ్యారు. ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరే లేదు కాబట్టి ఆదిత్యనాథ్ సర్కార్ ఆయన కోసం వేటాడట్లేదు. 'సంఘవ్యతిరేక శక్తులు' జొరబడ్డారట! ఆశ్చర్యమేమంటే మహిళల జాతీయ కమిషన్ చైర్‌పర్సన్ రేఖా శర్మ (బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలే) భోలే బాబానే దీనంతటికి కారణం. ముందు అతన్ని అరెస్ట్ చేయాలని చెప్పింది. ఆదిత్యనాథ్ ఆలోచనలో ఏముందో? ఒక జర్నలిస్టు తీసిన లెక్క ప్రకారం ఇటువంటి ఘటనలు ఇప్పటికి సుమారు డజను జరిగాయి దేశంలో. ప్రజల చైతన్యం పెరగకపోతే లేదా అభ్యుదయ శక్తులు పెంచలేకపోతే ఇవి పునరావృతం అయ్యే ప్రమాదముంది. ప్రజల విలువైన ప్రాణాలు గాల్లో కలిసి పోతాయి.

దీన్ని ఆపే బాధ్యత ప్రభుత్వాలదే. శాస్త్రీయ ఆలోచనను ప్రజల్లో పెంపొందించడం పాలకుల బాధ్యతే. హత్రాస్ ఘటనకు కారణమైన భోలే బాబాని అరెస్ట్ చేయాలి. ఇన్ని లక్షల మంది పాల్గొనే సందర్భాల్లో తగిన బందోబస్తుతో పాటు అంబులెన్సులు, వైద్య బృందాలు అందుబాటులో ఉండేలా చూడాలి. భోలే బాబా భక్తులు మధ్యప్రదేశ్, హర్యానా, రాజస్థాన్‌లలోనూ ఉన్నారట! బీజేపీకి సంపూర్ణ మెజారిటీ రాలేదని ఆనందించే అల్ప సంతోషులు మతోన్మాద పెరుగుదలకు ఈ మూఢ విశ్వాసాలు దోహదం చేస్తాయని గుర్తించడం అవసరం. ఫ్యూడల్ సంబంధాలు బలంగా ఉన్న ఉత్తర భారతదేశంలో పేదరికం, నిరక్షరాస్యత కూడా విస్తారంగా ఉన్నాయి. ఇవి హేతుబద్ధమైన ఆలోచనలకు ప్రధాన అవరోధం. ఈ సాంప్రదాయశక్తులను కూకటివేళ్ళతో పెకిలించడమే ప్రజాతంత్రవాదుల కీలక కర్తవ్యం. ఈ మృత్యుఘోషకు కారకులను శిక్షించడం అవసరం.

'వాళ్లు ముస్లింలు' (వే ముసల్మాన్ థే): దేవి ప్రసాద్ మిశ్రా



డాక్టర్ దేవరాజు మహారాజు

వాళ్ల విపత్తులలాగా వచ్చి
పడ్డారని అంటారు
వాళ్ల కాలుష్యంలాగా
వ్యాపించారని అంటారు
వాళ్ల వ్యాధులని అంటారు
వాళ్లనే - బ్రాహ్మణులు
మ్లేచ్ఛులని అంటారు
వాళ్ల ముస్లింలు!

సింధూ నది ఒడ్డున గుర్రాలు దిగి,
వాళ్ల - హిందూ హిందూ హిందూ - అని పిలిచారు
ఒక పెద్ద జాతికి వారొక గొప్ప పేరునిచ్చారు
ఆ నది పేరునే ఆ జాతి వారికిచ్చారు -
మహోధృతంగా ప్రవహిస్తున్న లోతైన
ఆ నదిని, దాటాలనుకున్నారు - వాళ్ల ముస్లింలు!
కబీర్ కున్న విజ్ఞత ఆసరా చేసుకుని ఉండి ఉంటే
వాళ్ల కూడా హిందువుల్లాగే పుట్టేవారు-
వాళ్ల దగ్గర ఎన్నెన్నో కథలుండేవి,
నడిచేవి, ఈదేవి, దాడి చేసేవి, మృత్యువుని కూడా-
వారి గుప్పిట్లో గుర్రాల కళ్లాలుండేవి
వారి కండ్లలో సభ్యత తొణికిసలాడేది
వాళ్ల మృత్యువు కోసం యుద్ధాలు చేసేవారు కాదు-

వాళ్ల ఫోరస్ నుండి వచ్చారు. ఇరాన్ నుండి వచ్చారు
తురాన్నించి, సమర్‌కంద్, షర్‌గనా, సీస్తాన్ నుండి వచ్చారు
తుర్కిస్థాన్ నుంచీ వచ్చారు - వాళ్ల ముస్లింలు!
చాలా దూరం నుండే వచ్చారు కానీ,
ఈ భూమి మీదున్న మరో ప్రాంతం నుండే వచ్చారు.
వారి హావ భావాలు - రూపురేఖలూ అన్నింటికన్నీ
మనుషుల్లాగానే ఉన్నాయి,
వాళ్ల సశక్తులయిన ప్రతిభాశాలురు - ప్రవాసులు!


ప్రతి పక్షం వారి రక్తంలో - మోకాళ్ల దాకా
వారి రక్తంలో భుజాల దాకా - వారు,
మునిగి పోయి ఉండేవారు - అంత మాత్రం చేత
వాళ్ల మృత్యువు కోసం యుద్ధాలు చేసేవారు కాదు-
వాళ్లే ముస్లింలు! ఎందుకంటే, వాళ్ల దగ్గర
దు:ఖ స్మృతులూ, దగ్ధ హృదయాలూ ఉంటాయి గనక!
వాళ్ల గుర్రాలతో పాటు పడుకునే వారు
రాళ్లూ రప్పలపై బీజాలు చల్లేవారు
నిర్మాణాలపై దృష్టి పెట్టేవారు - వాళ్లే ముస్లింలు!
ఒకవేళ సత్యాన్ని సత్యంగా చెప్పగలిగినప్పుడు,
ఆ సత్యాన్ని సత్యంగానే వినగలగాలి
ముఖ్యంగా వాళ్ల అలాగే ఉండేవారు
ఇంతకూ వాళ్లెవరు? ముస్లింలో కాదో తేలేదే కాదు
వాళ్లే ముస్లింలు!

వాళ్ల లేకపోతే లక్నో ఉండేది కాదు
సగం అలహాబాదు ఉండేది కాదు
వేసవి కుటీరాలు ఉండేవి కావు
గుండ్రటి 'డోమ్' లు ఉండేవి కావు -
ఆదాబ్ - ఉండేది కాదు.
మీర్, మగ్దూమ్, మొమెన్ ఉండేవారు కాదు
షబనా - ఉండేది కాదు
వాళ్ల గనక లేకపోతే,
ఈ ఉపఖండపు సంగీతం వినడానికి
ఖుస్రూ ఉండేవాడు కాదు - వారే లేకపోతే,
ఈ దేశంలోని విద్వేషాలతో విసిగి వేసారిన
కబీర్ - ఉండేవాడు కాదు - వారు లేకపోతే,
ఈ భారత ఉపఖండపు దు:ఖాన్ని
కవితామయం చేసిన గాలిబ్ ఉండేవాడు కాదు
వారు లేకపోతే - 1857 నాటి
సిపాయి తిరుగుబాటు ఉండేది కాదు
తొలి స్వాతంత్ర్య సమరం జరిగేది కాదు
వాళ్లున్నారు కాబట్టి చాచా హసన్ ఉన్నాడు
వాళ్లున్నారు కాబట్టి, పతంగులతో ఆకాశం
రంగులమయమై పోయింది!

వాళ్ల ముస్లింలు! భారత్‌లో ఉన్నారు
వారి బంధువులు పాకిస్థాన్‌లో ఉన్నారు -
ఒక్కసారి పాకిస్థాన్ వెళ్లొస్తే బావుండునని
అనుకునే వారు
కానీ, ఆ ఆలోచనతోనే భయకంపితులయ్యే వారు
అప్పుడప్పుడు చిరుసంతోషాలెదురౌతున్నా
భయంతో వణికిపోతుండేవారు
బయట పిఎమ్‌సి సిపాయికి ఎంత భయపడేవారో,
లోపల, జై శ్రీరామ్ నినాదానికీ
అంతే గజగజలాడేవారు
వాళ్ల మురాదాబాద్‌కు భయపడే వారు
మీరట్‌కు, భగల్‌పూర్‌కు భయపడేవారు
విదిలించుకుంటూ ఉండేవారే
కానీ, భయపడి ఛస్తుండేవారు

వాళ్లే ముస్లింలు! 'పవిత్రమైన' రంగులకు భయపడే వారు
వాళ్ల ముస్లింలయినందుకే భయపడేవారు
వాళ్ల పాలస్తీనీయులు కాదు, అయినా కూడా
ఇంటిని చూసుకుని ఇంట్లో, దేశాన్ని చూసుకుని దేశంలో
తమని చూసుకుని తమలో నిబ్బరంగా ఉండలేకపోయేవారు
వాళ్ల ముస్లింలు! చెల్లా చెదరైన రాగ ద్వేషాలు వాళ్ల
అల్లికలు, పూలగుత్తుల తయారీ, బట్టలు కుట్టడం
పండ్లమ్మడం, మెకానిక్‌లు కావడం,
తాళాలూ, పెట్టెలు తయారు చేయడం
వారిశ్రమ - ధ్వని తరంగాలై, నలుదిశలా
ప్రతిధ్వనిస్తూ ఉండేది.
వాళ్ల ముస్లింలే కానీ, సిరియా రాజధాని వారిది కాదు,
వాళ్ల ముస్లింలే కానీ, అరబ్బుల పెట్రోలు వారిది కాదు
వాళ్ల దజ్‌లా నది నీళ్ల కాదు,
ఇక్కడి యమున నీళ్ల తాగేవారు - వారే ముస్లింలు!

ముస్లింలు గనుకనే జాగ్రత్తగా తప్పించుకుని వెళ్లేవారు
ముస్లింలు గనుకనే ఏదైనా చెప్పాలంటే- సందిగ్ధంలో పడేవారు



భారతదేశంలో ముస్లింల పరిస్థితిపై, వారి చూట్టూ తిరుగుతున్న రాజకీయాలపై వెలువడిన ఈ రచన చేసిన మూల రచయిత అగ్రవర్ణానికి చెందిన వాడని గుర్తుపెట్టుకోవాలి! ఇంతటి హృదయ వైశాల్యం ఎంతమందికి ఉంటుంది? చారిత్రక అంశాలకూ, భావోద్వేగాలకూ ప్రాధాన్యమిచ్చిన ఈ రచనలో కవిత్వ లక్షణం తక్కువగా ఉంటే ఉండొచ్చు కానీ, ఉండాల్సిన మానవత్వ లక్షణం బలంగా ఉంది.

దేశంలోని పత్రికలన్నీ ప్రముఖంగా రాసేవి
ముస్లింల కారణంగానే కర్ఫ్యూ విధించబడిందని!
కర్ఫ్యూ ఉండగానే ఒకదాని తర్వాత మరో సంఘటన
జరుగుతూ ఉందని.... వార్తలు వస్తుండేవి.
దడుసుకున్న వాళ్ల ఆడవాళ్లు
లబోదిబోమని మొత్తుకుంటుండే వాళ్లు
వాళ్ల పిల్లలు, గోడలకు అతుక్కుపోయి
బిగుసుకు పోయేవారు - వాళ్లే ముస్లింలు!
వాళ్ల ముస్లింలు గనుకే, తుప్పు పట్టిన
తాళం కప్పల్లా తెరుచుకునే వారు కాదు -
ఐదుసార్లు నమాజు చదివినా ఏం లాభం?
రోజుకు ఎన్నోసార్లు తల బాదుకుంటుండే వారు

ఇప్పుడు వాళ్ల అడగదలుచుకున్నారు
ఈ ఎర్ర కోటను ఏం చేద్దామని?
వాళ్లిప్పుడు అడగదలుచుకున్నారు
ఈ హుమాయూన్ సమాధిని ఏం చేద్దామని?
ఏం చేద్దాం ఈ మసీదుని?
దీని పేరే 'కువ్వత్ - ఉల్ - ఇస్లాం' కదా!
ఇస్లాం శక్తి కేంద్రం - అని కదా దీని అర్థం?
వాళ్ల ముస్లింలు- అల్లం లాగా చేదు, వగరు వాస్తవాలు..
ఎటైనా వెళ్లిపోదామా? - అని అనుకునేవారు
కానీ, వెళ్లలేక పోయేవారు - వాళ్ల ముస్లింలు!
ఇక్కడే ఉందామని నిర్ణయించుకునే వారు
కానీ, ఉండలేక పోయేవారు - వాళ్ల ముస్లింలు!
సగం బలి ఇచ్చిన మేకల్లాగా వారి బాధ వర్ణణాతీతం
ఎంత చిన్న ఇబ్బంది నైనా ఇట్టే పసిగట్టేవారు
తుఫాన్‌లో చిక్కుకున్న నౌకలోని ప్రయాణికుల్లాగ
ఒకరి పక్కన ఒకరు చేరేవారు - వారు ముస్లింలు!

దేశంలో కొంతమంది ఒక చర్చను ప్రారంభించారు-
వీరిని విసిరేయాలంటే ఏ సముద్రంలో విసరాలని?
వీరిని తోసేస్తే ఏ కొండ మీంచి తోసెయ్యాలని?
ముస్లింలు వాళ్ల- ఎర్ర చీమలు కాదు.
సగటు మనుషులు వాళ్ల- అందరితో సరి సమానులు
సింధూకి దక్షిణాన, వేల ఏండ్ల నాగరికత తర్వాత,
అటూ, ఇటూ ఊగులాడే మట్టి బొమ్మలు కాదు వాళ్ల -
సింధూలాగ, హిందూ కుష్ లాగా - నిజాలు వాళ్ల!
పర్వత శిఖరాల వలె తలెత్తుకు నిలబడ్డవాళ్ల!!
నిజాన్ని ఎలా అర్థం చేసుకుంటారో,
అలాంటి నిజం వాళ్ల - వాళ్ల ముస్లింలు!
సభ్యతకు - అనివార్యమైన నియమం వాళ్ల
వాళ్లే ముస్లింలు - అబద్ధపు పుకార్లు కాదు -
వాళ్ల ముస్లింలు - వాళ్ల మనుషులు!

హిందీకవి దేవీ ప్రసాద్ మిశ్రా కవిత 'వే ముసల్మాన్ థే'కు నా తెలుగు అనుసరణ - "వాళ్ల ముస్లింలు" - ఇక్కడ పొందుపరుస్తున్నాను. దేవీ ప్రసాద్ మిశ్రా కవి, కథారచయిత. లఘు చలన చిత్రాల రూపకర్త. 'ఎక్కడైతే ఏమీ లేదో' (జిదర్ కుచ్ నహీ) శీర్షికతో ఈయన సరికొత్త కవితా సంకలనం వెలువరించారు. అలాగే ప్రయోగాత్మకంగా రాసిన కథల్ని 'మనిషినైనందుకు సంస్మరణ (మనుష్య్ హోనేకి సంస్మరణ్) శీర్షికతో వెలువరించారు. 1958 ఆగస్టు 18న ఉత్తరప్రదేశ్, ప్రతాప్‌ఘడ్‌లోని హర్షపూర్ గ్రామంలో పుట్టారు. పుస్తక ప్రచురణకు మక్కువ చూపని ఈ కవి, మిత్రుల ప్రోద్భలంతో కేవలం మూడు పుస్తకాలు మాత్రమే ప్రచురించారు. సాహిత్య రంగానికి సంబంధించి భరత్ భూషణ్ స్మృతి సమ్మాన్, శరద్ బిల్లోర్ సమ్మాన్, సంస్కృతి సమ్మాన్ - వంటివి స్వీకరించారు. 1993లో ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా "ప్రతిభావంతులైన భారతీయులు" - శీర్షికన ప్రచురించిన 13 మంది జీవిత విశేషాలలో - దేవీ ప్రసాద్ మిశ్రా గురించి కూడా ఉంది.

భారతదేశంలో ముస్లింల పరిస్థితిపై, వారి చూట్టూ తిరుగుతున్న రాజకీయాలపై వెలువడిన ఈ రచన చేసిన మూల రచయిత అగ్రవర్ణానికి చెందిన వాడని గుర్తుపెట్టుకోవాలి! ఇంతటి హృదయ వైశాల్యం ఎంతమందికి ఉంటుంది? చారిత్రక అంశాలకూ, భావోద్వేగాలకూ ప్రాధాన్యమిచ్చిన ఈ రచనలో కవిత్వ లక్షణం తక్కువగా ఉంటే ఉండొచ్చు కానీ, ఉండాల్సిన మానవత్వ లక్షణం బలంగా ఉంది.

- కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు విజేత,
విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్ (మెల్బోర్న్‌నుంచి)

ఢిల్లీ 'గజగజ'

ఢిల్లీలో సాధారణంగా వర్షాలు పడవు. అరగంట సేపు వర్షం కురిస్తే బాగా పడినట్టు. అలాంటిది ఇటీవల ఏకబిగిన ఐదు గంటల పాటు వాన కురిసింది. దేశ రాజధాని మొత్తం నీటిలో మునిగిపోయింది. దాంతో వాహనదారుల, పాదచారుల రాకపోకలకు, విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. అండర్‌పాస్‌లో చిక్కుకుని, విద్యుదాఘాతానికి గురై, గోడ కూలి పదకొండు మంది చనిపోయారు. ప్రపంచ స్థాయి నిర్మా ణంగా పేరొందిన బహుళ అంతస్తుల భవనాల పార్కింగ్ కేంద్రాలు జలమయమయ్యాయి. న్యూఢిల్లీలోని లుటియన్స్ ప్రాంతంలోని ఎంపీల ఇళ్లలోకి కూడా నీరు చేరింది. అంతేగాక, సామాన్య ప్రజలు, ప్రజాప్రతినిధుల నివాసాలు సైతం మురుగు నీటిలో మునిగిపోయాయి. 88 ఏళ్ల ఢిల్లీ చరిత్రలో జూన్ 28న ఇరవై నాలుగు గంటల వ్యవధిలో భారీ వర్షపాతం నమోదైంది. 22.81 సెం.మీ వర్షం కురిసింది. కుండపోత వర్షం కురిసిందని వాతావరణ శాఖ అధిపతి మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో 28వ తేదీ ఉదయం గంటకు తొమ్మిది సెంటిమీటర్ల వర్షం కురిసింది. అదే సమయంలో, భారీ వర్షాల కారణంగా ఢిల్లీలో వరద పరిస్థితి ఏర్పడింది.

పెరుగుతున్న జనాభా


ప్రపంచంలోకెల్లా అత్యంత జన సాంద్రత కలిగిన నగరాల్లో ఒకటి ఢిల్లీ. 2030 నాటికి ఢిల్లీ ప్రపంచంలోనే అత్యధిక జనసాంద్రత కలిగిన నగరంగా టోక్యోను అధిగమిస్తుందని ఐక్యరాజ్య సమితి 2018లో ప్రచురించిన ఒక నివేదికలో సూచించింది. 2030 నాటికి ఢిల్లీ జనాభా 3.9 కోట్లకు పెరుగుతుందని అంచనా. ఇక్కడ జనాభా 2000లో 1.16 కోట్లు వుండగా, 2020లో 3 కోట్లు, 2023లో 3.2 కోట్లు వుంది. 52 కి.మీ పొడవు, 48.5 కి.మీ వెడల్పు కలిగిన ఢిల్లీ నగరానికి అనేక ప్రాంతాల నుంచి వలస వస్తుంటారు. నైపుణ్యం కలిగిన కార్మికులు, వృత్తి నిపుణులను మొదలుకొని కూలీల వరకు ప్రతి రోజు కొత్త వారు ఢిల్లీకి చేరుకుంటున్నారు. సగటు వార్షిక జనాభా వృద్ధి 2.7 శాతం వుంటుంది. శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ, నిర్మాణాలు ఢిల్లీ స్థలాకృతికి అనుకూలంగా లేవని నిపుణులు అనేకసార్లు హెచ్చరించారు. అవినీతి, నిర్వహణా లోపం వల్ల ఏర్పడిన సమస్యలే ఇవన్నీ.

అవినీతి, అశాస్త్రీయ నిర్మాణాలు

జి-20 శిఖరాగ్ర సమావేశానికి ముందు 2022 జూన్‌లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రగతి మైదాన్ సొరంగాన్ని ప్రారంభించారు. రెండేళ్ల క్రితం రూ.920 కోట్లతో నిర్మించిన ఈ సొరంగంలో పగుళ్ల ఏర్పడ్డాయి. చిన్నపాటి వర్షానికి కూడా 1.3 కి.మీ సొరంగంలో లీకేజీల కారణంగా నీరు నిలిచిపోయే అవకాశం ఉంది. డ్రెయినేజీ సమస్యలు, నీటి ఎద్దడి నిత్యం సమస్యలుగా మారాయి. గత రెండు వర్షాల్లోనూ నీటి కారణంగా ఇక్కడ రాకపోకలు నిలిచిపోయాయి. మూడు రోజుల పాటు నగరం నిండుకుండలా ఉంది. సొరంగంలో నిర్మాణ పనులకు పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ అధికారులే బాధ్యత వహించాలని ఆరోపిస్తూ వారిపై చర్యలు తీసుకున్నారు.తూర్పు కిద్వారు నగర్‌లో కేంద్ర ప్రభుత్వ అధికారుల కోసం నిర్మించిన 14 అంతస్తుల భవనాన్ని అశాస్త్రీయంగా నిర్మించడం వల్లే దెబ్బతింది. నేలమట్టం కింద నిర్మించిన మూడంతస్తుల పార్కింగ్ ఏరియా నీటితో నిండిపోయింది. 24 గంటల పాటు వందలాది వాహనాలు నీట మునిగాయి. 4608 అపార్ట్‌మెంట్లు ఉన్న ఈ కాంప్లెక్స్‌లో చాలా వరకు లిఫ్టులు పనిచేయవు. అలాగే గోడలకు పగుళ్ల వచ్చాయని ఖైదీలు చెబుతున్నారు. అండర్‌గ్రౌండ్ మెట్రో లైన్లు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా పని చేశాయని, మరి కొన్నిచోట్ల మాత్రం నిర్మాణ లోపాల వల్ల ఇబ్బందులు తలెత్తాయని స్పష్టమవుతోంది. రికార్డుల ప్రకారం ఢిల్లీలో దాదాపు వెయ్యి నీటి వనరులున్నాయి. ఇప్పుడు సుమారుగా 400 మాత్రమే చూడగలుగుతున్నారు. మిగిలిన 600 అదృశ్యమయ్యాయి. అంటే ఆక్రమణలకు గురయ్యాయి. వర్షపు నీరు ప్రవహించే చోటు లేకపోవడం ఢిల్లీ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య.

('దేశాభిమాని' సౌజన్యంతో)

అదానీ ఆదాయం- మోడీ 'రక్షణ'!



సంగిరెడ్డి హనుమంత రెడ్డి
9490204545


ప్రధాని మోడీకి ప్రాణమిత్రులు ఎవరైనా ఉన్నారంటే అతను గౌతమ్ అదానీ, అనిల్ అంబానీ. వారికి ఎలాంటి సహాయం చేయదానికైనా వెనుకాడడు మన 'విశ్వగురు'.వారి మీద ఈగ కూడా వాలనీయడు, ఎప్పటికప్పుడు కంటికిరెప్పలా కాపాడుకుంటాడు. ఇప్పుడు అదానీ ప్రపంచ కుబేరుల్లలో ఒకరిగా ఉన్నాడండే మోడీ భక్తవాత్సల్యమే మరి! ఇంతలా స్నేహం చిగురిం చదానికి కారణమేమిటి? వారు బాల్యమిత్రులు కాదు, ఒకే పాఠశాలలో కలిసినవారు అంతకన్నా కాదు. కానీ ఒకరంటే ఒకరికి అమితమైన ప్రేమ, అంతులేని అభిమానం. 'దేశానికి కాపలాదారున్ని నేను' అని చెప్పుకునే మోడీ, వారికే ఎక్కువ రక్షణగా ఉంటాడనేది జగమెరిగిన సత్యం! వీరి బంధం రోజురోజుకూ బలపడుతున్నదెందుకు? ఒక్క మాటలో చెప్పాలంటే 'నీకిది..నాకది' ఒప్పందం. అందుకే అంతలా ఒకరి కొకరు 'అతుక్కుపోయారు'! ఇంకా చెప్పాలంటే ఇద్దరు ఒకే రాష్ట్రానికి చెందినవారు. ఆదానీకి ఆదాయం కట్టబెట్టేందుకు ప్రభుత్వ కాంట్రాక్టులు కారుచౌకగా కట్టబెడతాడు. ప్రజలపై భారాలు మోపుతాడు. ఆయనకు వ్యాపారంలో అధిక లాభం రావడానికి దేశ, విదేశాల్లోనూ కృషిచేస్తాడు. ఇప్పటికే పలు వ్యాపారాల్లో దేశంలో నెంబర్‌వన్‌గా స్థాయిలో అదానీ ఉన్నాడంటే అది మన 'దేశ్‌కీ నేత' చలువే. ఇవి చాలవు అన్నట్టు! తాజాగా రక్షణ రంగంలోకి అడుగుపెట్టాడు ఆ 'ప్రాణమిత్రుడు'. అన్ని రంగాల్లో అంతులేని లాభాలు గడిస్తున్న అదానీ ఎలా ఎదిగాడు? ఏం చేస్తున్నాడు? ఏం చేయబోతున్నాడనేది ఇప్పుడు ఆసక్తికరమై అంశం.

అదానీ 1962 జూన్ 24న గుజరాత్, అహ్మదాబాద్‌లో మధ్యతరగతి జైన కుటుంబంలో జన్మించాడు. తండ్రి శాంతిలాల్ చిన్న వస్త్ర వ్యాపారి. గౌతమ్ డిగ్రీ డ్రాపౌట్. మొదట వజ్రాల దలాలి వ్యాపారం చేశాడు. ప్రధాని మోడీకి ప్రాణమిత్రుడు. గౌతమ్ నేడు ప్రఖ్యాత వాణిజ్య వేత్త. అదానీ సంస్థల ఛైర్మన్.అత్యంత సంపన్నుల్లో ఇండియాలో రెండవవాడు. ప్రపంచంలో 15వ వాడు. అదానీ బొగ్గు, సిమెంట్ పరిశ్రమలు, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, విమానాలు, మాధ్యమాలు, చిల్లర వ్యాపారాల అధిపతి. దాదాపు అన్ని రంగాల్లో, అన్ని రాష్ట్రాల్లో, విదేశాల్లో తన వ్యాపారాలను విస్తరించాడు. అదానీ, మోడీల 'నీకిది..నాకది' ఒప్పంద బంధం బాహాటం. మోడీ ఆర్థిక, ఆర్థికేతర సౌకర్యాలను అదానీ చూస్తారు. ఆయనకు విద్యుత్తు ఉత్పాదన కేంద్రాలు, నౌక, విమానాశ్రయాలు, ఇతర పరిశ్రమల అప్పగింతలను ప్రధాని పట్టించుకుంటారు. అదానీ మీద వాస్తవ విమర్శల ఈగను కూడా వాలనీయరనేది వాస్తవం.

అదానీ సంస్థ రెండు, మూడేండ్లలో రక్షణ రంగంలో కొనుగోళ్ల కోసం రూ.20,900 కోట్ల యుద్ధభోషాణాన్ని (సైనిక స్థావరాల్లో అపాయాలను, సవాళ్లను ఎదుర్కోవడానికి సాధనాల, డబ్బుల తక్షణనిధి) సిద్ధం చేసింది. డ్రోన్ సాంకేతిక సంస్థలతో సంప్రదిస్తోంది. త్వరలో ఒప్పందం కుదురనుంది. హైదరాబాద్, బెంగళూరులలో రెండేసి డ్రోన్ సాంకేతిక కంపెనీల కొనుగోలు లక్ష్యంగా శక్తియుక్తులను కేంద్రీకరించింది. డ్రోన్ అంటే మగ తేనెటీగ. పలు పనులకు ప్రత్యేకించి రక్షణరంగంలో మనుష్య రహిత యంత్రంగా ఆకాశంలో వాడే పరికరాన్ని డ్రోన్ అంటారు. వీటిని శత్రు క్షేత్రాలకు రహస్యంగా పంపి వారి భద్రత ఇతర ఏర్పాట్ల వివరాలను చిత్రాల ద్వారా సేకరిస్తారు. జూన్ మొదట్లో అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)కు చెందిన ఎడ్జ్ సంస్థల మధ్య రక్షణ, భద్రతల అంశాలపై సహకార ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ఇండియా, యుఎఇల మధ్య సైనిక సహకారాన్ని పెంచుతుందని, భారత సైనిక, పారమిలిటరీ దళాల, పోలీసుల ఆయుధాల అవసరాలను పూర్తిగా తీరుస్తామని, నాలుగు వేల ఉద్యోగాలు ఇస్తామని అదానీ డిఫెన్స్ అంది. ఇరుదేశాల సైనిక సంబంధాలను మెరుగుపరుస్తుందని ఎడ్జ్ నిర్వాహక నిర్దేశకుడు, ముఖ్య కార్యనిర్వాహక అధికారి హమత్ అల్ మరన్ అన్నారు. భారత ప్రభుత్వం, ఈ కంపెనీల మధ్య ఎలాంటి ఆయుధ సరఫరా ఒప్పందం లేనప్పుడు వీరి వాగాడంబరాలు ఎలా సాధ్యం?

భారత ప్రభుత్వ అంతరిక్ష, రక్షణరంగ సంస్థ హిందుస్తాన్ ఏరొనాటిక్స్ లిమిటెడ్‌ను నష్టపర్చి ఫ్రెంచ్ రాఫెల్ యుద్ధ విమానాల ఒప్పందం ద్వారా అనిల్ అంబానీకి చేసిన సాయం మోడీ నాకు చేయరా అని అదానీ అతి విశ్వాసమా? ఈ సహకార ఒప్పందంలో క్షిపణులు, ఆకాశ, భూతల, పదాతిదళ ఆయుధాలు, వాయుతల రక్షణ ఉత్పత్తులు, వేదికలు, వ్యవస్థలు, మనుష్యరహిత వైమానిక వ్యవస్థలు, వేగ నియంత్రిత తుపాకి యుద్ధ సామాగ్రి, ఎదురు దాడి డ్రోన్ వ్యవస్థలు, మనుష్యరహిత భూతల వాహనాలు, ఎలక్ట్రానిక్ యుద్ధ సాధనాలు, అంతర్జాల సమాచార సాంకేతికతలు ఉన్నాయి. యుద్ధ సామాగ్రి, ఆయుధాలకు సంబంధించిన ప్రతి అంశం ఉంది. ఎడ్జ్ ఆధునిక సాంకేతి కతల 25 కంపెనీల రక్షణరంగ పరికరాల సమ్మిళిత పరిశ్రమ. అతి వేగంగా, అత్యంత సామర్థ్యంతో పనిచేసే వినాశ కర యుద్ధ పరికరాలను తయారు చేస్తుంది. 'యుద్ధం వద్దు, శాంతి ముద్దు' అన్న ఉద్యమాల భారతంలో, భారత్ ఎప్పుడూ ఎవరిపైనా యుద్ధానికి దిగలేదు అన్న పాలకులకు ఈ అతిశీఘ్ర ప్రావీణ్యతల ఆయుధాలు పాకిస్తాన్, చైనాలను బెదిరించడానికా? అదానీని అత్యంత సంపన్నుడిని చేయడానికా?

'రక్షణరంగంలో పదేండ్లకు సరిపడా భారీ పెట్టుబడుల ప్రణాళికలు మావద్ద సిద్ధంగా ఉన్నాయని' ఈ ఏడాది మొదట్లో ఒక రక్షణరంగ శిఖరాగ్ర సమావేశంలో అదానీ డిఫెన్స్ ముఖ్య కార్యనిర్వాహకాధికారి ఆశిశ్ రాజవంశి చెప్పారు. ఫిబ్రవరిలో కాన్పుర్‌లో 500 ఎకరాల స్థలంలో రూ.3,000 కోట్ల ఆయుధ కర్మాగారాన్ని అదానీ డిఫెన్స్ స్థాపించింది. రక్షణ దళాల కోసం ఇది చిన్న, మధ్య, భారీ ఆయుధాలను తయారు చేస్తుంది. ఇది దక్షిణాసియాలోనే అతి పెద్ద క్షిపణి, ఆయుధ పరిశ్రమ. క్లిష్ట శత్రుదుర్భేద్య ప్రాంతాలలో ప్రాణనష్టం కలిగించని సుదూర ప్రాంతం నుండి పనిచేసే ఎదురుదాడి డ్రోన్‌లను, ఆయుధాలను ఇక్కడ తయారు చేస్తారు. రక్షణ దళాలు వీటిని దూరప్రాంత నిఘా పర్యవేక్షణలకు వాడవచ్చు. అదానీ అత్యంత ఆధునిక సాంకేతికతల కోసం చూస్తున్నారు.ఈ సాంకేతిక ఖాళీలను భర్తీచేయడానికి యంత్రాలను కొనాలని ఆలోచిస్తున్నారు.



తెలంగాణలో రూ.వెయ్యి కోట్ల ఎదురుదాడి డ్రోన్‌ల, క్షిపణుల పరిశ్రమ స్థాపనను ప్రకటించారు.నావికా క్షిపణి నిరోధ ఆయుధ పరికారాలతో పాటు అనేక పథకాల్లో రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థతో ఇది సహకార ఒప్పందాలను కుదుర్చుకుంది. మనుష్యరహిత ఆయుధ వ్యవస్థలు, క్షిపణుల తయారీలో పెట్టుబడులు పెట్టాలని, స్వదేశీ శతాగ్నిదళ తుపాకుల తయారీలో ప్రవేశించాలని దీని ప్రణాళిక. కొనేవాళ్లు లేకనే కోట్ల పెట్టుబడి పెట్టడానికి ఎంత ధైర్యం? పాలకులే మనవారయితే ప్రభుత్వమే పెద్ద కొనుగోలుదారు కాదా! సర్వసైన్యాధిపతులు రాష్ట్రపతులే ప్రభుత్వాధిపతుల పక్షం వహించినపుడు పాలకులు ప్రయివేటు ఆయుధ పరిశ్రమల అధిపతులకు లాభాలిచ్చే "దేశభక్తిని" అమలు చేస్తారు. ప్రభుత్వాధికారుల స్వీయ లాభాల దృష్టి. పాలకులను ధిక్కరించలేని బలహీనత ప్రజలకు తీరని నష్టం చేస్తాయి. భారత పౌరుల ప్రయోజనాలు కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టబడతాయి.

ఈ మేరకు తెలంగాణలో రూ.వెయ్యి కోట్ల ఎదురుదాడి డ్రోన్‌ల, క్షిపణుల పరిశ్రమ స్థాపనను ప్రకటించారు.నావికా క్షిపణి నిరోధ ఆయుధ పరికారాలతో పాటు అనేక పథకాల్లో రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థతో ఇది సహకార ఒప్పందాలను కుదుర్చుకుంది. మనుష్యరహిత ఆయుధ వ్యవస్థలు, క్షిపణుల తయారీలో పెట్టుబడులు పెట్టాలని, స్వదేశీ శతాగ్నిదళ తుపాకుల తయారీలో ప్రవేశించాలని దీని ప్రణాళిక. కొనేవాళ్లు లేకనే కోట్ల పెట్టుబడి పెట్టడానికి ఎంత ధైర్యం? పాలకులే మనవారయితే ప్రభుత్వమే పెద్ద కొనుగోలుదారు కాదా! సర్వసైన్యాధిపతులు రాష్ట్రపతులే ప్రభుత్వాధిపతుల పక్షం వహించినపుడు పాలకులు ప్రయివేటు ఆయుధ పరిశ్రమల అధిపతులకు లాభాలిచ్చే "దేశభక్తిని" అమలు చేస్తారు. ప్రభుత్వాధికారుల స్వీయ లాభాల దృష్టి, పాలకులను ధిక్కరించలేని బలహీనత ప్రజలకు తీరని నష్టం చేస్తాయి. భారత పౌరుల ప్రయోజనాలు కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టబడతాయి.

పేదల అభ్యున్నతే లక్ష్యం

- ఎన్నికల హామీలు అమలు చేస్తున్నాం
- శ్రీలంక జర్నలిస్టులతో సమాచార మంత్రి పొంగులేటి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలవుతున్నదనీ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూ.చా తప్పకుండా అమలు చేస్తున్నామని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. శ్రీలంక మీడియా ప్రతినిధులు గురువారం సచివాలయంలో మంత్రి పొంగులేటిని కలిశారు. వీరంతా ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ సంస్థ నిర్వహిస్తున్న మీడియా మేనేజ్‌మెంట్‌పై రెండు వారాల శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటున్న సంగతి తెలిసిందే. భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. రాష్ట్రానికి వచ్చిన బందానికి స్వాగతం పలికిన మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు ఘనమైన సాంస్కృతిక చరిత్ర, సహజ వనరులు ఉన్నాయని అన్నారు.



ఎమెర్జింగ్ టెక్నాలజీ రంగంలోనూ రాష్ట్రం ముందంజలో ఉందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం పేదలు, రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని తెలిపారు. రైతులకు ఏక కాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తున్నామన్నారు. పేదలకు ఉచితంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామనీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తుతోపాటు రూ.500కే సిలిండర్ అందిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాలను మంత్రి శ్రీలంక జర్నలిస్టులకు వివరించారు. జర్నలిస్టులతో మాట్లాడిన ఆయన తెలంగాణలో వారు పర్యటించిన ప్రదేశాలు గురించి అడిగి తెలుసుకున్నారు. విదేశాల నుంచి జర్నలిస్టులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ సంస్థను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ జనరల్ శశాంక్ గోయెల్ సంస్థ చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో మీడియాలో కొత్త పరిణామాలు వస్తున్నాయన్నారు. ఈ అభివద్ధి చెందుతున్న టెక్నాలజీతో ఎదురవుతున్న సవాళ్లపై సందర్శకులకు శిక్షణ ఇచ్చామన్నారు. శ్రీలంక జర్నలిస్టులు తమకు లభించిన సాదర స్వాగతం, ఆతిథ్యానికి కతజ్ఞతలు తెలియజేసారు. శిక్షణా కార్యక్రమం ద్వారా తాము ఎంతో ప్రయోజనం పొందామనీ, ఇది తమకు గొప్ప అనుభవమని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దొడ్డికొమురయ్యకు సీఎం నివాళి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన దొడ్డి కొమురయ్యకు సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు ఆ యోధుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.66 కోట్లు

- పీఎంజీఎస్‌వై కింద 25 గూడెంలకు మంజూరు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన(పీఎంజీఎస్‌వై) జన్‌మన్ పథకం ద్వారా రాష్ట్రానికి రూ. 66 కోట్లు మంజూరయ్యాయి. ఈనిధులు ఆదీవాసీ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించనున్నారు. ప్రధానంగా రోడ్ల నిర్మాణానికి వాడనున్నారు. ఆసిఫాబాద్ జిల్లాలోని 25 గూడెంలకు ఈ నిధులను కేటాయించారు. గత ఏడాది కాలంగా ఈ ప్రతిపాదన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ దగ్గర పెండింగ్‌లో ఉంది. ఎన్నికల అనంతరం ఈ నిధులను కేంద్రం విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవ నేపథ్యంలో ఈ నిధులను కేంద్రం మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందింది.

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడంలో రాహుల్ గాంధీ విఫలం- కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాజ్యాంగం గురించి పదేపదే మాట్లాడే రాహుల్ గాంధీ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టడంలో విఫలమయ్యారని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌కి కట్టుబడి ఉన్నామని చెప్పూనే ఇతర పార్టీలలో గెలిచిన వారిని కాంగ్రెస్‌లో చేర్చుకుంటూ రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కుతున్నారన్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తాము ఇచ్చిన న్యాయపత్ర (మ్యానిఫెస్టోకి) విరుద్ధంగా పార్టీలో చేర్చుకుంటూనే, ఫిరాయింపులను అరికడతామంటూ చెబుతున్న మాటల్ని దేశం ఎలా నమ్ముతుందని ప్రశ్నించారు. పార్టీల ఫిరాయింపులను నిరోధిస్తాం అంటూ పొందుపర్చిన మ్యానిఫెస్టో అంశంపై చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌లో చేరిన తర్వాత బీఆర్ఎస్ ఎంపీ కేశవరావు రాజీనామా చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఆ అరడజను మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంగతేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ బీఫాంపై పోటీ చేసిన అంశాన్ని ఆయన ప్రస్తావించారు. వీటన్నింటిపై మౌనంగా ఉంటున్న రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ట్విట్టర్ ద్వారా కేటీఆర్ డిమాండ్ చేశారు.

భూ చిక్కులు..బలవన్మరణాలు

- ఖమ్మం జిల్లాలో వరుస ఉదంతాలు
- భూముల కబ్జాతో రైతుల ఆత్మహత్య
- అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారంకాని వివాదాలు
- నిన్న రైతు ప్రభాకర్ ఆత్మహత్య.. నేడు భద్రయ్య ఆత్మహత్యాయత్నం
- నిత్యం ఏదో ఒక మూల భూ ఘర్షణలు
- పోలీస్, రెవెన్యూ శాఖకు ఫిర్యాదులు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

భూ సమస్యలతో సతమతమవుతున్న రైతాంగం ఆత్మహత్యకు పాల్పడుతోంది. ఖమ్మం జిల్లాలో నిత్యం ఏదో ఒక చోట భూ వివాదాలు నడుస్తుండటంతో పోలీసు, రెవెన్యూశాఖలకు ఫిర్యాదులు వెళ్తున్నాయి. కొందరు రైతులు కలెక్టర్, మంత్రులకు విన్నవిస్తున్నారు. భూ సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో తెలియని కొందరు అమాయకులు విసిగివేసారి మనస్తాపంతో బలవన్మరణానికి పాల్పడుతున్నారు. ఇంకా అనేక వివాదాలు పోలీస్‌స్టేషన్‌లు, తహసీల్దార్ల వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.



మనస్తాపంతో మరో రైతు ..

చింతకాని మండలం పొద్దుటూరుకు చెందిన రైతు బోజెడ్ల ప్రభాకర్ మరణవార్త మరువక ముందే సింగరేణి మండలం ఉసిరికాయలపల్లికి చెందిన మరో రైతు పచ్చిపాల భద్రయ్య పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. తన భూమిని మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాకు చెందిన ఆర్టీఐ మాజీ కమిషనర్ శంకర్‌నాయక్ అన్యాక్రాంతం చేస్తున్నాడనే మనస్తాపంతో పొలంలోనే గడ్డిమందు తాగాడు. వెంటనే కుటుంబసభ్యులు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు.

శిఖం భూముల చిక్కులు

జిల్లాలో అనేక చోట్ల చెరువు శిఖాల విషయంలో వివాదాలు ఉన్నాయి. అవి తమ పట్టా భూములని రైతులంటుంటే.. సొసైటీకి చెందినవని మత్స్యకారులు చెబుతున్నారు. చింతకాని మండలం పొద్దుటూరు రైతు బోజెడ్ల ప్రభాకర్ ఆత్మహత్య విషయంలోనూ ఇదే ప్రధాన కారణంగా ఉంది. పొద్దుటూరు పాముచెరువుకు సమీపంలో ప్రభాకర్‌కు 7.11 ఎకరాల భూమి ఉంది. దానిలో మట్టి పోయించుకుని సాగు చేస్తున్నాడు. శిఖం భూమిని సేద్యం చేస్తున్నాడని మత్స్యసంఘం అభ్యంతరం చెప్పింది. పొక్లెయినర్‌తో గుంతలు తవ్వించడంతో మనస్తాపం చెందిన ప్రభాకర్ తహసీల్దార్ మొదలు కలెక్టరేట్ వరకు వెళ్లినా పరిష్కారం లభించకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడు.



గత ప్రభుత్వంలో భూ సమస్యలు జఠిలం

ధరణితో గత ప్రభుత్వం భూ సమస్యలను జఠిలం చేసింది. కాంగ్రెస్ వచ్చాక సమస్యలను పరిష్కరిస్తామని స్పెషల్ డ్రైవ్‌లు పెట్టినా క్షేత్రస్థాయిలో సరైన యంత్రాంగం లేక సకాలంలో సమస్యలు పరిష్కారం కావడం లేదు. గ్రామీణ స్థాయిలో పట్టున్న వీఆర్‌ఏ వ్యవస్థను పునరుద్ధరించి.. సకాలంలో భూ సమస్యలు పరిష్కరించాలి. లేదంటే మరిన్ని ఉత్పన్నమయ్యే ఆస్కారం ఉంది.



సున్నా నాగేశ్వరరావు, రైతుసంఘం రాష్ట్ర నాయకులు

రైతులు, మత్స్యసంఘాల మధ్య వివాదాలు..

రైతులు, మత్స్యసంఘాల మధ్య అనేక చోట్ల వివాదాలు నడుస్తున్నాయి. ఈ విషయంలో అధికారులు సకాలంలో స్పందించకపోవడంతో వివాదాలు కలెక్టరేట్ వరకు చేరుతున్నాయి. మొన్న ముదిగొండ మండలం మల్లన్నపాలెం నల్లచెరువు శిఖం భూమి విషయంలో వివాదం ఉత్పన్నమైంది. చెరువు తూము తీయాలని రైతులంటుంటే.. నీరు బయటకు పంపితే చేపలే జీవనాధారంగా బతికే తాము ఉపాధి కోల్పోతామని వంద మంది వరకు ఉన్న మత్స్యసంఘం సభ్యులు నిరాకరించారు. ఇదే అదనుగా ఓ రైతు చెరువులో తన పట్టాభూమి ఉందంటూ నాలుగు ఎకరాల మేర పెసర విత్తనాలు నాటాడు. ఇలాంటి వివాదాలు అక్కడక్కడ వెలుగుచూస్తుండటంతో స్థానికంగా కొందరు వీటిని రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. చింతకాని మండలం పొద్దుటూరులో ఇదే జరిగినట్టుగా చర్చించుకుంటున్నారు. తగు న్యాయం చేయకపోతే చేపలపై ఆధారపడిన తాము కూడా ఆత్మహత్య చేసుకుంటామని 70 మత్స్యకార కుటుంబాలు అధికారులను హెచ్చరించడం గమనార్హం.

భూ సమస్యలపై గ్రీవెన్స్‌కు భారీగా ఫిర్యాదులు..

ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే గ్రీవెన్స్ ప్రజావాణి కార్యక్రమానికి భూ సమస్యలపైనే అత్యధికంగా ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు గ్రీవెన్స్‌కు 252 ఫిర్యాదులు రాగా, వీటిలో 38 మాత్రమే పరిష్కరించారు. భూ సమస్యల విషయంలో జాప్యం చోటుచేసుకోవడంతో వివాదాలు మరింత జఠిలంగా మారుతున్నాయి. కొణిజర్ల మండలం మోకాలకుంటకు చెందిన రైతుల మధ్య వివాదం తలెత్తడంతో రైతు భూక్యా సక్రియా గత నెల 21న ఆత్మహత్య చేసుకున్నాడు. తన భూమి వేరేవారి పేరిట రిజిస్ట్రేషన్ చేశారని రఘునాథపాలెం మండల రైతు సాజీరావు అక్టోబర్‌లో ఆత్మహత్యాయత్నం చేశాడు. ఇటీవల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించాడు. ఇంకా దారి, గెట్టు పంచాయితీలు అనేకం జరుగుతున్నా.. అటు పోలీస్, ఇటు రెవెన్యూ అధికారుల వైపు నుంచి సకాలంలో స్పందన రాకపోవడం బలవన్మరణాలు, ఆత్మహత్యాయత్నాలకు దారితీస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి.

నేత కార్మికులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

- చేతినిండా పని కల్పించేందుకు కృషి
- సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి
- టెక్స్‌టైల్ పార్కును సందర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



నవతెలంగాణ - తంగళ్ళపల్లి

నేత కార్మికులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా, ధైర్యంగా ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని బద్దేనపల్లి టెక్స్‌టైల్ పార్కును గురువారం ఆయన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి సందర్శించారు. మరమగ్గాల పని తీరును అడిగి తెలుసుకున్నారు. టెక్స్‌టైల్ పార్కులోని పరిశ్రమలో క్లాత్ ఉత్పత్తి విధానాన్ని పరిశీలించారు. అనంతరం యజమానులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. టెక్స్‌టైల్ పార్కులో ప్రస్తుత పరిస్థితి ఏమిటి? ఎన్ని పరిశ్రమల్లో క్లాత్ ఉత్పత్తి అవుతుంది? ఎందరికి ఉపాధి కల్పిస్తున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిరిసిల్లలోని నేత కార్మికుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. కార్మికులకు చేతి నిండా పని కల్పించేందుకు.. కార్మికుల సమస్యపై సమగ్రంగా అధ్యయనం చేసిన తరువాతే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. పలువురు యజమానులు తమకు విద్యుత్ బిల్లులో 50శాతం సబ్సిడీ ఇవ్వాలని, పరిశ్రమల ఏర్పాటుకు ఎన్‌ఓసీ ఇప్పించాలని, కామన్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అందుకు ఆయన స్పందిస్తూ.. ఈ విషయాలన్నీ సీఎం రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తామని హామీ ఇచ్చారు. బకాయిలు విడతల వారీగా విడుదల చేయిస్తున్నామన్నారు. నేత కార్మికుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు త్వరలో అన్ని సంఘాల నాయకులు, కార్మికులు, యజమానులు, ఆసాములతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ ఆర్ డీడీ వెంకట్రావు, ఏడీ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

20 ఎకరాలున్నా పది ఎకరాలకే

- పెట్టుబడి సాయం రూ.15 వేలు అందించాలి : మంత్రి తుమ్మలకు సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 20 ఎకరాల వరకు భూమి కలిగి ఉన్న రైతాంగానికి పదెకరాల వరకే పెట్టుబడి సాయం రూ.15 వేలు అందించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. 20 ఎకరాలపైన ఉన్న రైతులకు పెట్టుబడి సాయం చేయొద్దని కోరింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గురువారం హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేజీ రాంచందర్, కె సూర్యం, ఎం హన్మేష్, పీవైఎల్ నాయకుడు ఎం రవికుమార్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు పెట్టుబడి సాయం రూ.15 వేలు ఇవ్వాలని పేర్కొన్నారు.

వ్యవసాయేతర భూములు, రియల్ ఎస్టేట్, గుట్టలు, ఎన్‌ఆర్‌ఐలకు పెట్టుబడి సాయం అమలును నిలిపేయాలని డిమాండ్ చేశారు. వరికి ఇస్తానన్న రూ.500 బోనస్ అన్ని రకాల వరి వంగడాలకు అమలు చేయాలని కోరారు. కేవలం సన్న బియ్యానికి ఇస్తామనడం సరైంది కాదని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు కోసం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని సూచిం చారు. కనీస మద్దతు ధర కల్పించడానికి పార్లమెంటులో చట్టం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన కౌలురైతులకు కూడా పెట్టుబడి సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

సౌత్ ఇండియా పాలిటిక్స్ అవసరం

- వైద్య, ఆరోగ్య శాఖలో నిర్లక్ష్యం తగదు
- మందుల కొరత రానివ్వొద్దు :వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

"మా ప్రజలు.. మా ప్రాంతం.. మా రాష్ట్రం.. మా సంస్కృతి.. మా నిధులు.. మా అభివృద్ధి అనే భావనతో పాటుపడే కేరళ, తమిళనాడు లాంటి సౌత్ ఇండియా పాలిటిక్స్ అవసరం. నిత్యం ప్రజల్ని అంటిపెట్టుకుని ఉంటూ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలి" అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ మంజుశ్రీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ.. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ప్రజా ప్రతినిధులు నా ప్రాంతం, నా ప్రజలు అనే భావనతో జవాబు దారీతనంతో ఉండాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వైద్య, ఆరోగ్య శాఖలో నిర్లక్ష్యం, నిర్లిప్తత పనికిరాదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే తక్షణ వైద్యం అందేలా వాటిని మరింత పటిష్టంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల ఆస్పత్రుల్లోనూ మందుల కొరత ఏర్పడకుండా సెంట్రల్ డ్రగ్స్ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. రెగ్యులర్, ఎసెన్షియల్ డ్రగ్స్ ఎప్పటికప్పుడూ అందుబాటులో ఉండేందుకు జాగ్రతలు తీసుకోవాలన్నారు. అనేక ప్రాంతాల్లో డయాలసిస్ కేంద్రాల్లేక కిడ్నీ రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సదాశివపేటలో త్వరలోనే డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

తెల్లాపూర్ పెద్ద పారిశ్రామిక ప్రాంతమైనందున అక్కడ కమ్యూనిటీ ఆస్పత్రిని మంజూరు చేస్తామన్నారు. సంగారెడ్డి జిల్లాలో అనేక రకాల వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. సారవంతమైన భూములు, సాగునీటి వనరులు, పరిశ్రమలు, ఉన్నత విద్యా సంస్థలున్నాయన్నారు. అయినా జిల్లా ఆశించిన మేరకు అభివృద్ధి చెందలేదన్నారు. రోడ్లు, భవనాల నిర్మాణం కోసం అవసరమైన నిధుల్ని ఇస్తామన్నారు. స్థానిక సంస్థలకు ప్రజా ప్రతినిధులు లేనందున ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేష్ షెట్కర్, రఘునందన్‌రావు, ఎమ్మెల్యేలు చింత సునీతారెడ్డి, ప్రభాకర్, మాణిక్యం, సంజీవరెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో దొడ్డి కొమురయ్య విగ్రహం పెడతాం

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి
- జనగామలో కొమురయ్య విగ్రహం ఆవిష్కరణ



నవతెలంగాణ-కల్చరల్/ వరంగల్ డెస్క్

"తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు, నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి నిలిచిన దొడ్డి కొమురయ్య మనందరికీ స్ఫూర్తి కావాలి.. ఆయన విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ప్రాధాన్యం ఉన్న ప్రదేశంలో ఏర్పాటు చేస్తాం.." అని రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పక్షాన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడారు. సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని గుర్తు చేశారు. అమరవీరుల త్యాగాలను ప్రభుత్వం విస్మరించదని తెలిపారు. దొడ్డి కొమురయ్య ఆశయ మార్గంలోనే ప్రజా పాలన చేస్తున్నామని చెప్పారు. బీసీ కమిషన్ చైర్మెన్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య బడుగు, బలహీనవర్గాలకు జరుగుతున్న అన్యాయంపై నాడు దొరలను, నైజాం నవాబును ఎదిరించి పోరాడి ప్రాణం అర్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నేడు ప్రభుత్వాలు బడుగు, బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా క్షేత స్థాయిలో అర్హులకు చేరుతున్నాయా అని పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ వాగ్గే మల్లేష్, క్యామ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య విగ్రహం ఆవిష్కరణ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని జనగామ జిల్లా కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. నల్లగొండ, భువనగిరి, జనగామ ప్రాంతాలు ఉద్యమాలకు నిలయాలని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల స్ఫూర్తితో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేద్దామన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. గొల్ల కురుమల కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరనున్నట్టు తెలిపారు.

బీఆర్ఎస్‌ను ఓడించినందుకు జనం బాధపడుతున్నారు

- ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదు
- చివరి వరకు తెలంగాణ కోసం పోరాడుతా : కార్యకర్తలతో గులాబీ బాస్ కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్‌ను ఓడించినందుకు జనం బాధపడుతున్నారని ఆ పార్టీ అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. గురువారం ఖమ్మం, మహబూబాబాద్, వేములవాడ, నర్సాపూర్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాలనుంచి తనను కలిసేందుకు ఎర్రవెల్లి నివాసానికి వచ్చిన వారితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనతికాలంలోనే ఆదర్శ పాలన అందించిందని అన్నారు. విద్యుత్, సాగునీరు, తాగునీరు వ్యవసాయం తదితర రంగాల్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా కొనసాగిందన్నారు. ఓటమితో కుంగిపోకుండా కొత్త ఉత్సాహంతో విజయం వైపు పయనించాలని కార్యకర్తలకు సూచించారు. "ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదు. ప్రతిపక్ష పాత్రకూడా శాశ్వతం కాదు. ప్రజా తీర్పే శిరోధార్యం. వారు ఎలాంటి పాత్రను అప్పగించినా దాన్ని చిత్తశుద్ధి తో నిర్వర్తించాలి. అధికారం కోల్పోయామని బాధపడడం నిజమైన రాజకీయ నాయకుని లక్షణం కాదు. ప్రజాసంక్షేమం కోసం కొనసాగే నిరంతర ప్రక్రియే రాజకీయం. దానికి గెలుపోటములతో సంబంధం ఉండదు. ప్రజలతో మమేకమై, సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారి అభిమానాన్ని సాధించాలి" అని కేసీఆర్ పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కొనసాగించక పోవడంతో తెలంగాణ సమాజం తీవ్రంగా నష్టపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేననీ, రాష్ట్రం సంపూర్ణ అభివద్ధి సాధించడమే తమ అంతిమలక్ష్యమని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూరు మాజీ ఎమ్మెల్యే అషన్నగారి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో కవులు, కళాకారుల పాత్ర మరువలేనిది

తెలంగాణ సాధనలో కవులు, కళాకారుల పాత్ర మరువలేనిదని కేసీఆర్ గుర్తు చేశారు. ఎర్రవెల్లి నివాసంలో తనను కలిసిన ప్రముఖ కవి ఎమ్మెల్సీ గోరేటి వెంకన్నతో ఉద్యమం నాటి ముచ్చట్లను పంచుకున్నారు. ఉద్యమం ఉధృతంగా సాగుతున్న ఆనాటి ప్రత్యేక పరిస్థితుల్లో తెలంగాణ సమాజాన్ని సాహిత్య, సాంస్కృతిక ప్రక్రియల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేశారని కొనియాడారు. స్వరాష్ట్ర సాధన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో ఆరు దశాబ్దాల పాటు జరిగిన నష్టాలను సరిదిద్దుకుంటూ తెలంగాణను దేశానికే తలమానికంగా తయారు చేశామని పేర్కొన్నారు. తమ హక్కులను కాపాడుకునే దిశగా ఎప్పటికప్పుడు ప్రజల్లో చైతన్యం నింపడంలో కవులు రచయితలు ముందుండాలని కోరారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు వర్దెల్లి వెంకన్న రాసిన 'పిట్ట వాలిన చెట్టు' పుస్తకాన్ని కేసీఆర్‌కు అందించారు. సమావేశంలో ఎమ్మెల్సీ మధుసూదనాచారి, శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులున్నారు.

కాంగ్రెస్‌ది ప్రతీకార పాలన



- బీఆర్ఎస్ కార్యాలయం ఇటుక కదిలినా గాంధీ భవన్ కూలుద్ది
- మా పార్టీ శ్రేణుల జోలికొస్తే ఊరుకోం : మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఒక ఇటుక కదిలినా.. కాంగ్రెస్ జిల్లా కార్యాలయం గాంధీ భవన్ కూలుతుందని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ హెచ్చరించారు. తమ పార్టీ జోలికి, కార్యాలయాల జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టి 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన అని చెప్పి, ప్రతీకార పాలన చేస్తోందని విమర్శించారు. హామీలపై నిలదీస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత కేసీఆర్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాలకు స్థలాలను కేటాయించిందన్నారు. మిగతా పార్టీలకు ఏ విధంగానైతే స్థలాలను కేటాయించిందో బీఆర్ఎస్‌కు కూడా అదే విధంగా కేటాయించినట్టు వివరించారు. ఇక్కడ తమ కార్యాలయానికి కేటాయించిన స్థలాన్ని రద్దు చేయాలంటూ కాంగ్రెస్ స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారని చెప్పారు. అయితే, వారు పంపిన నోటీసులకు వివరణతో కూడిన సమాధానాన్ని బుధవారం డిప్యూటీ కమిషనర్‌కు అందించామన్నారు. గతంలో ప్రభుత్వం హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి కూడా మున్సిపాలిటీ స్థలాన్ని కేటాయించిందని, వారు పార్టీ కార్యకలాపాలకు వాడకుండా ఆంధ్రబ్యాంకుకు కిరాయికి ఇచ్చారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కార్యాలయాలు కట్టుకోవడానికి అప్పుడున్న నామినల్ రేట్ ప్రకారం స్థలాలు కేటాయించినట్టు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్.రాజశేఖరరెడ్డి బోయినపల్లి మెయిన్ రోడ్‌లో 10 ఎకరాల భూమిని రాజీవ్ గాంధీ నాలెడ్జ్ సెంటర్‌కు కేటాయించారని, అది కూడా అదే జీవోను అనుసరించి కేటాయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగూర్ల వెంకటేశ్వర్లు, కుడా మాజీ చైర్మెన్ మర్రి యాదవ్, తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, కో-ఆర్డినేటర్ పులి రజనీకాంత్, కార్పొరేటర్లు చెన్నం మధు, బోయిన్‌పల్లి రంజిత్‌రావు, నల్ల స్వరూపారాణి, ఇమ్మడి లోహిత రాజు ఉన్నారు.

ఇక బహుళ ధ్రువ ప్రపంచమే

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిఘటించాలని జిన్‌పింగ్ దేశాలకు పిలుపిచ్చారు. పుతిన్ మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక శక్తి సామర్థ్యాలకు సంబంధించి కొత్త కేంద్రాలు ఆవిర్భవిస్తున్నాయని, బలోపేతమవుతున్నాయని చెప్పారు. రష్యా సన్నిహిత మిత్ర దేశం బెలారస్ ఎస్‌సీఓలో 10వ సభ్య దేశంగా మారడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. షాంఘై సదస్సులో జిన్‌పింగ్ మాట్లాడుతూ, విదేశీ జోక్యాన్ని ప్రతిఘటించేందుకు మనందరం చేతులు కలపాలి. ఒకరికొకరం మద్దతునిచ్చుకోవాలి. పరస్పరం ఆందోళనలను పంచుకోవాలి. మన దేశాల భవిష్యత్తు, మార్గనిర్దేశనం, లక్ష్యం, ప్రాంతీయ శాంతి భద్రతలు, అభివృద్ధి ఇవన్నీ మన నియంత్రణలోనే వుండాలి." అని జిన్‌పింగ్ సదస్సులో మాట్లాడుతూ పేర్కొన్నారు. చరిత్ర పుటల్లో ఎస్‌సీఓ ఎప్పుడూ మంచి స్థానాన్ని దక్కించుకునేలా చూడడం, న్యాయం, పారదర్శకత వైపే వుండడం చాలా కీలకమని వ్యాఖ్యానించారు. న్యాయమైన ప్రపంచ వ్యవస్థకు మనం బాసటగా నిలబడాలని, చట్టబద్ధమైన హక్కుల పరిరక్షణకు, సాంప్రదాయ విలువలను కాపాడేందుకు కృత నిశ్చయులై ముందుకు సాగాలని పుతిన్ కోరారు. తమ సరిహద్దులకు సమీపంగా వుండే ప్రాంతాల్లో తమ ప్రభావాన్ని పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ, ప్రాంతీయ భద్రతలో ఎస్‌సీఓ మరింత కీలక పాత్ర పోషించాలని సంయుక్త డిక్లరేషన్ పేర్కొంది. "బల ప్రయోగం పెరుగుతోంది. అంతర్జాతీయ చట్టాల నిబంధనలు ఒక పద్ధతి ప్రకారం ఉల్లంఘించబడుతున్నాయి. ఘర్షణలు పెరుగుతున్నాయి. ప్రపంచ సుస్థిరతకు ముప్పులు కూడా పెరుగుతున్నాయి." అని డిక్లరేషన్ పేర్కొంది. గాజాలో త్వరగా, సంపూర్ణంగా, స్థిరంగా కాల్పుల విరమణ జరగాలని పిలుపిచ్చింది. పాలస్తీనా సమస్యకు సమగ్ర పరిష్కారాన్ని కనుగొనాలని పిలుపిచ్చింది. దేశాల సార్వభౌమాధికారం, స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రతలను పరస్పరం గౌరవించుకోవాలని డిక్లరేషన్ పిలుపిచ్చింది.

జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్

(మొదటిపేజీ తరువాయి)

హేమంత్ సోరెన్ చేత గవర్నర్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సోరెన్ తండ్రి, జెఎంఎం అధ్యక్షులు శిబు సోరెన్, అతని తల్లి రూపి సోరెన్, భార్య కల్పనా సోరెన్, ఇండియా వేదిక నాయకులు పాల్గొన్నారు. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం హేమంత్ సోరెన్‌కు ఇది మూడోసారి. కాగా, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల తరువాత జార్ఖండ్‌లో ఎమ్మెల్యేల సంఖ్య 76కు తగ్గింది. ఇండియా వేదికలోని జెఎంఎంకు 27, కాంగ్రెస్‌కు 17, ఆర్జేడీకి ఒక్క ఎమ్మెల్యే ఉన్నారు. బీజేపీకి 24 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం ఎమ్మెల్యేలు సంఖ్య 81కాగా, ఇటీవల నలుగురు ఎమ్మెల్యేలు లోక్‌సభకు ఎన్నికయ్యారు. బీజేపీ ఎమ్మెల్యే జైప్రకాశ్ భాయ్ పటేల్ కాంగ్రెస్‌లో చేరడంతో అతనిపై వేటు పడింది. జార్ఖండ్‌లో ఈ ఏడాదిలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

ఆర్డీఓ కార్యాలయ ఆస్తుల జప్తుకు కోర్టు ఆదేశం

- పీపీరావు ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం చెల్లించనందుకే..

రెండు నెలల గడువు కోరిన ఆర్డీఓ



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సకాలంలో ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం అందజేయకపోవడంతో కోర్టు ఏకంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ఆర్డీఓ కార్యాలయ ఆస్తులను జప్తు చేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు గురువారం కోర్టు అధికారితో కలిసి వచ్చిన న్యాయవాదులు ఆర్డీఓ కార్యాలయ ఆస్తులను జప్తు చేసేందుకు సిద్ధమయ్యారు. అదే సమయంలో వచ్చిన ఆర్డీఓ పరిహారం మొత్తాన్ని జమ చేసేందుకు రెండు నెలల గడువు కోరుతూ అండర్‌టేకింగ్ ఇవ్వడంతో కోర్టు అధికారి, న్యాయవాదులు వెనుతిరిగారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. దహెగాం మండలం హత్ని గ్రామ శివారులో పాల్వాయి పురుషోత్తం రావు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. ఈ ప్రాజెక్టు భూనిర్వాసితులకు రూ.5.33 కోట్లను ప్రభుత్వం పరిహారంగా చెల్లించాల్సి ఉంది. ఏండ్లు గడుస్తున్నా పరిహారం అందకపోవడంతో బాధితులు కోర్టును ఆశ్రయించారు. దీనితో ఆసిఫాబాద్ సీనియర్ సివిల్ జడ్జి గత నెల 27న కాగజ్‌నగర్ ఆర్డీఓ కార్యాలయ చరాస్తులను జప్తు చేయాలని తీర్పు నిచ్చారు.

ఈ తీర్పు ఆధారంగా గురువారం సిర్పూరు(టి) కోర్టు అధికారి శేఖర్, నిర్వాసితుల తరపు న్యాయవాదులు మందల విక్రంరెడ్డి, గంటా శ్రీనివాస్, మునిగెల రాజయ్య ఆర్డీఓ కార్యాలయానికి వచ్చారు. ఏఓ ప్రమోద్‌తో మాట్లాడి చరాస్తుల జప్తుకు సంబంధించిన పత్రాలను తీసుకున్నారు. కార్యాలయంలోని కంప్యూటర్లు, టేబుళ్లు, కుర్చీలు, అల్మారాలను జప్తు చేసేందుకు సిద్ధం చేశారు. అదే సమయంలో కార్యాలయానికి వచ్చిన ఆర్డీఓ సురేష్ కోర్టు అధికారి శేఖర్, న్యాయవాదులతో చర్చించారు. గడువు కోరుతూ అండర్‌టేకింగ్ ఇస్తే కోర్టుకు సమర్పిస్తామని కోర్టు అధికారి శేఖర్ చెప్పడంతో ఆర్డీఓ ఉన్నతాధికారులతో మాట్లాడారు. అనంతరం రెండు నెలల సమయం కోరుతూ ఆర్డీఓ సురేష్ ఆసిఫాబాద్ సీనియర్ సివిల్ జడ్జికి అండర్‌టేకింగ్ ఇస్తూ లేఖ ఇవ్వడంతో అధికారి, న్యాయవాదులు వెనుతిరిగి వెళ్లిపోయారు.



నివాళులు అర్పిస్తున్న తమ్మినేని, నాయకులు

వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి

- అదే దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- రాష్ట్ర వ్యాప్తంగా కొమురయ్య వర్ధంతి కార్యక్రమాలు

నవతెలంగాణ-కొత్తగూడెం/విలేకరులు

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని కొనసాగించడమే ఆ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ(ఎం), ప్రజాసంఘాల కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయనకు నివాళులర్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని మంచికంటి భవన్‌లో కొమురయ్య చిత్రపటానికి తమ్మినేని పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూమి, భుక్తి, వెట్టి నుంచి విముక్తి కోసం మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగిందని, దొడ్డి కొమురయ్యను నైజాం పాలకులు చంపడం వల్ల ఆ పోరాటం ఉవ్వెత్తున కొనసాగిందని తెలిపారు. భూస్వాములు, జాగీర్దారులకు వ్యతిరేకంగా కొమురయ్య స్ఫూర్తితో వేలాది మంది పేదలు, కౌలు రైతులు పోరాటాల్లోకి వచ్చారన్నారు. నైజాం నవాబును గద్దె దించే వరకు పోరాటం కొనసాగిందని వివరించారు. నేడు బీజేపీ ప్రభుత్వం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రకు వక్ర భాష్యం చెబుతూ పోరాట చరిత్రను నీరుగారుస్తోందని విమర్శించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వాస్తవాలను, సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలపై ఉందని చెప్పారు. చరిత్రను వక్రీకరించే బీజేపీ వైఖరిని ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, ఎం.జ్యోతి, ఎంబీ.నర్సారెడ్డి, కారం పుల్లయ్య, కె.బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు నివాళి అర్పించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ శశాంక కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కొమురయ్య ఆశయాలను సాధించాలి : జూలకంటి

దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో దొడ్డి కొమురయ్య 75వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఆనాడు దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో, సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మల్లు నాగార్జున్‌రెడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారకభవన్‌లో కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

జనగామ పట్టణం, హనుమకొండ సీపీఐ(ఎం) కార్యాలయాల్లో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు.

దొడ్డికొమురయ్యకు చైర్మెన్, స్పీకర్ ఘన నివాళి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యకు శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఘనంగా నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన చిత్ర పటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొమురయ్య పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు, సీఎల్పీ కార్యాలయ కార్యదర్శి శ్రీకాంత్, చీఫ్ మార్షల్ కరుణాకర్, ఉభయ సభల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అప్పుల బాధతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య

నవతెలంగాణ - కొనరావుపేట



(ఫైల్)

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో అప్పుల బాధతో ఆటో డ్రైవర్ గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మారానికి చెందిన సావనపెల్లి స్వామి(35) ఆటో నడుపుకుంటూ, వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. కొంత కాలంగా ఆటో సరిగా నడవకపోవడంతో ఫైనాన్స్‌లో కిస్తీలు కట్టలేకపోయాడు. దాంతో ఫైనాన్స్ నిర్వాహకులు రెండు నెలల కిందట ఆటోను లాక్కెళ్లారు. దీనికితోడు ఇటీవల స్వామి భార్య పద్మకు గుండె ఆపరేషన్ జరిగింది. దాంతో మరిన్ని అప్పులయ్యాయి. ఆరోగ్యం బాగాలేక 15రోజుల కిందట భార్య పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో అప్పుల బాధ తట్టుకోలేక మద్యానికి బానిసై తీవ్ర మనస్తాపం చెందిన స్వామి బుధవారం అర్ధరాత్రి ఇంటి ముందు ఉన్న జామ చెట్టుకు ఉరేసుకున్నాడు. గమనించిన తల్లి మైసవ్వ స్థానికులకు తెలపడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. స్వామికి భార్య, కుమారుడు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఎన్టీఏను రద్దు చేయాలి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో విద్యార్థుల పట్ల మోడీ సర్కార్ అవలంబిస్తోన్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విద్యార్థి సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. నీట్, నెట్ పరీక్షల్లో అవకతవకలు, పేపర్ లీక్‌కు కారణమైన ఎన్టీఏను రద్దు చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ బంద్ జరిగింది. కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఎఫ్ఐతో ఇతర సంఘాలు కూడా కలిసి బంద్ నిర్వహించాయి. ప్రభుత్వ విద్యాసంస్థలు శిథిలావస్థకు చేరుకున్నాయని విద్యార్థి సంఘాల నేతలు విమర్శించారు.

కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దేశమంతటా విద్యార్థులు తమ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల ఎదుట ఆందోళనకు దిగారు. ఎన్టీఏను రద్దు చేయాలని, కేంద్ర విద్యా మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వివిధ రాష్ట్రాల్లో పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. బంద్ కారణంగా ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థలు మూతపడ్డాయి. కొన్ని రాష్ట్రాల్లో ముందుగానే విద్యా సంస్థలు సెలవును ప్రకటించాయి.

త్రిపురలోని అగర్తలలో రాష్ట్రంలోని బీజేపీ నేతృత్వంలోని పోలీసులు 50 మందికిపైగా విద్యార్థులతో పాటు ఎస్ఎఫ్ఐ త్రిపుర రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సులేమాన్ అలీ, సద్నిపాన్ దేబ్, గిరిజన విద్యార్థి సంఘం (టిఎస్‌యు) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేతాజీ దేబ్ వర్మ, సుజిత్ త్రిపురలను అరెస్టు చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లా నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ దేశంలో విద్యను మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు వీధుల్లోకి వచ్చి బంద్‌ను విజయవంతం చేశారు. కాశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలో ప్రభుత్వ విద్యా విధానాలకు వ్యతిరేకంగా తమ అసమ్మతిని నమోదు చేసేందుకు విద్యార్థులు ఇండ్ల నుంచి బయటకు వచ్చారు.

కేరళ రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు రాష్ట్ర రాజ్‌భవన్‌కు భారీ మార్చ్‌ను నిర్వహించి బంద్‌ను నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి అనుశ్రీ, అర్షో, సీఈసీ సభ్యులు అఫ్సల్, విచిత్ర, సెరీనా, అంజు కృష్ణన్‌లను పోలీసులు అరెస్టు చేశారు. దేశవ్యాప్త బంద్ పిలుపునకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలోనూ భారీ స్పందన లభించింది. ఈ రాష్ట్రాల్లో నిరసన ప్రదర్శనల్లో ఎస్ఎఫ్ఐతో పాటు ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ, ఏఐఎస్ఏ, పీడీఎస్‌యూ, పీడీఎస్ఓ సంఘాలు బంద్‌లో పాల్గొన్నాయి. అలాగే ఎస్ఎస్ఐ తమిళనాడు రాష్ట్ర కమిటీ బంద్‌ను విజయవంతంగా నిర్వహించింది. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో ఎస్ఎఫ్ఐ నిరసన ర్యాలీ నిర్వహించింది.

పశ్చిమ బెంగాల్‌లోని అన్ని ప్రధాన విశ్వ విద్యాలయాల్లో విద్యార్థులు బంద్‌ను విజయవంతం చేశారు. ముఖ్యంగా విద్యార్థుల మద్దతు, ఉత్సాహం కారణంగా బెంగాల్‌లోని చాలా పాఠశాలలు, ఇతర విద్యా సంస్థలు మూసివేయబడ్డాయి. జల్పాయిగురి జిల్లాలో ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టు చేశారు. ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జేఎన్‌యూ)లో రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి విద్యాశాఖ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. వందలాది మంది విద్యార్థులు బంద్‌లో పాల్గొన్నారు.

దేశ యువతను బీజేపీ మోసం చేస్తోంది : మయూఖ్ బిశ్వాస్

మోడీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటోందని, యువతను మోసం చేస్తోందని ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిశ్వాస్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ హయాంలో పేపర్ లీకేజీలు, మోసం, అవినీతి నీట్, నెట్ సహా పలు పరీక్షల్లో అంతర్భాగాలుగా మారాయని విమర్శించారు. ఈ పోరాటం ఎస్ఎఫ్ఐ ఒక్క సంఘానిదే కాదని, అనేక మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, వైద్యులతో ఎస్ఎఫ్ఐ నిలుస్తుందని అన్నారు. ఫీజు పెంపు నుండి కోవిడ్ అనంతర సమస్యల వరకు విద్యార్థి ఉద్యమం ఐక్యతను ఈ దేశం చూసిందని తెలిపారు. అంతేకాక ఈ పోరాటం ఇతర ప్రజాస్వామిక, ప్రగతిశీల విద్యార్థి సంఘాలతో కొనసాగుతోందని స్పష్టం చేశారు. నీట్, నెట్ పరీక్షలు రాసిన విద్యార్థులకు నష్టపరిహారం ఇవ్వాలని, పీహెచ్‌డీ అడ్మిషన్లల్లో నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రవేశ పరీక్షల మాఫియాలను ప్రోత్సహించే జాతీయ స్థాయి ఉమ్మడి ప్రవేశ పరీక్షలతో అడ్మిషన్లు చేసే విధానాలను ఉపసంహరించుకోవాలన్నారు. టిస్ ముంబయి, ఐఐటి ముంబయి నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వరకు విద్యార్థి సంఘ నేతలపై దాడులను, ప్రజాస్వామ్యాన్ని అణచివేయడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. అలాగే దేశంలోని పాఠశాలల మూసివేతను ఆపాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలోనూ బంద్ సక్సెస్

నీట్ పరీక్ష అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి మళ్లీ పరీక్ష నిర్వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. అయితే, భద్రాద్రి కొత్తగూడెంలో తెల్లవారుజామునే నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్లకు తరలించారు. అక్రమ కేసులు పెడతామని బెదిరించడంతో హింసించారని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని ఖండిస్తూ శుక్రవారం జిల్లా బంద్‌కు పిలుపునిచ్చారు.

- 'నీట్'పై కేంద్ర మంత్రులు స్పందించకుంటే అడ్డుకుంటాం • చలో ఢిల్లీ నిర్వహిస్తాం
- కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి : విద్యార్థి,యువజన సంఘాల నేతల డిమాండ్
- కాచిగూడ నుంచి నారాయణగూడ వరకు భారీ ర్యాలీ
- భద్రాద్రిలో తెల్లవారుజామునే అరెస్టులు
- కేసులు పెడతామంటూ బెదిరించిన పోలీసులు
- నేడు జిల్లా బంద్‌కు పిలుపు



నవతెలంగాణ-అంబర్‌పేట/ విలేకరులు

రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు స్పందించకుంటే అడుగడుగునా అడ్డుకుంటామని, చలో ఢిల్లీ కార్యక్రమం కూడా నిర్వహిస్తామని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలో ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు, డీవైఎఫ్ఐ, ఏఐవైఫ్, పీవైఎల్ ఆధ్వర్యంలో బంద్ చేశారు. కాచిగూడ నుంచి నారాయణగూడ ఫ్లై ఓవర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ.. దేశంలో 24 లక్షల మంది నీట్ విద్యార్థులు లక్షలాది రూపాయలు వెచ్చించి కోచింగ్ తీసుకుని చదివితే మోడీ నాయకత్వంలో బీజేపీ నాయకులు వారి భవిష్యత్‌ను నాశనం చేశారని అన్నారు. కోట్ల రుపాయాల అవినీతికి పాల్పడి ఎన్టీఏను తమ జేబు సంస్థగా మార్చుకుని విద్యార్థులు జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. మోడీ ప్రభుత్వం ఈ అంశంపై నోరు మెదపడం లేదని, ఈ అంశాన్ని పక్కదోవ పాటించడం కోసం సీబీఐ విచారణ అంటూ డ్రామా చేస్తున్నదని విమర్శించారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి, టి.నాగరాజు మాట్లాడుతూ.. బీహార్‌లో పేపర్ లీకేజీ జరిగిందని పోలీసులు తేల్చినా కేంద్రం జరగలేదని వాదించడం సిగ్గుచేటన్నారు. తక్షణమే సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. నీట్ సమస్య పరిష్కారం గురించి ఆలోచించకుండా బీజేపీ రాజకీయ స్వలాభం చూసుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నెట్ పరీక్ష రద్దు, నీట్ పరీక్షలో అవకతవకల వల్ల విద్యార్థులకు అనేక రూపాల్లో నష్టం జరిగిందని, వారికి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఎన్టీఏ నిర్వహించిన 17 రకాల పరీక్షలపై కూడా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ నాయకులు మహేష్ మాట్లాడుతూ.. దేశంలో పోటీ పరీక్షల పేపర్లను లక్షలాది రూపాయలకు అమ్ముకుంటున్నారని, ఎన్టీఏను రద్దు చేసి ఆయా రాష్ట్రాలే పరీక్షలు నిర్వహించుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, నాయకులు ఎస్.నాగేశ్వరరావు, పి.రామకృష్ణ (పీడీఎస్‌యు), వలి ఉల్లాఖాద్రి, ధర్మేంద్ర(ఏఐవైఎఫ్), కె.ఎస్.ప్రదీప్(పివైఎల్), తెలంగాణ విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షులు మాసంపల్లి అరుణ్ కుమార్, ఎం.మమత, కె.అశోక్ రెడ్డి, లెనిన్, రమేష్, రవి నాయక్, రమ్య, భావన (ఎస్ఎఫ్ఐ), గ్యార నరేష్, క్రాంతి, రెహమాన్, చైతన్య, (ఏఐఎస్ఎఫ్), గడ్డం శ్యామ్, కె.శ్రీనివాస్, గౌతమ్, ఆసిఫ్, గణేష్, రాకేష్, శ్రీహరి, శ్రీను, వెంకటేష్(పీడీఎస్‌యు), ఎం.డి.జావేద్, హస్మిబాబు(డీవైఎఫ్ఐ), నేర్లకంటి శ్రీకాంత్, బాలకృష్ణ, మజీద్, అనిల్, కళ్యాణ్ (ఏఐవైఎఫ్), బి.ఎస్.కృష్ణ, ఎం.రవికుమార్(పీవైఎల్) తదితరులు పాల్గొన్నారు.

జిల్లాల్లో...

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. ఘట్కేసర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ తీసి.. అక్కడ ధర్నా నిర్వహించి ప్రధాని మోడీ ఫొటో దహనం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. ప్రయివేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందగా బంద్ పాటించాయి. ఖమ్మంలో, వైరా నియోజకవర్గం కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

భద్రాద్రి కొత్తగూడెంలో తెల్లవారుజామున 4 గంటలకే విద్యార్థి, యువజన సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించి అరెస్టులు చేసి రోజంతా మానసికంగా ఇబ్బందులు పెట్టారన్నారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కిన్నెరసాని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్‌ను భయభ్రాంతులకు గురి చేశారని, మధ్యాహ్నం 3 గంటల వరకు కనీసం భోజనం పెట్టలేదని, పలుచోట్ల కేసులు పెడతామని బెదిరించారని అన్నారు. దీన్ని ఖండిస్తూ శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు.

రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో భారీ ర్యాలీలు తీశారు. ములుగు జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున రాస్తారోకో చేశారు. వరంగల్‌లో భారతి డిగ్రీ కళాశాల నుంచి పోచమ్మ వరకు ర్యాలీ, అనంతరం రాస్తారోకో చేపట్టారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ తీశారు. ఆదిలాబాద్‌లో సబ్ జైలు ముందు రాస్తారోకో నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతమైది.

ఆర్థిక కష్టాలు తీర్చండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా, రాష్ట్ర పునర్‌నిర్మాణానికి అవసరమైన సహకారంపై చర్చించారు. గత ప్రభుత్వం విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సాయం కోరడంతో పాటు మౌలిక వసతుల కల్పన, అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని కోరారు. అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు, కీలక రహదారుల మరమ్మతులు, పట్టణ, గ్రామీణ పేదల ఇండ్లు, జల్‌జీవన్ మిషన్ కింద ఇంటింటికీ తాగునీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేశారు.పలువురు కేంద్రమంత్రులను కలిసి వినతులు సమర్పించారు.

నేతన్నల జీవితాలను రాజకీయం చేయొద్దు

- వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించాలి
- కార్మికులకు ఉపాధి కల్పించాలి : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు
- ఆత్మహత్య చేసుకున్న నేత కార్మికుల కుటుంబాలకు పరామర్శ
- బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

నేతన్నల జీవితాలను రాజకీయం చేయొద్దని, వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించి కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. సిరిసిల్లలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న నేత కార్మిక కుటుంబాలను గురువారం పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్‌తో కలిసి పరామర్శించారు. బాధిత కుటుంబాలను ఓదార్చి సీపీఐ(ఎం) అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆత్మహత్య చేసుకున్న కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం జౌళిశాఖ కార్యాలయంలో కార్మికులతో మాట్లాడుతూ.. ఆత్మహత్యలు చేసుకోవద్దని.. పోరాటాల ద్వారానే హక్కులను సాధించు కుందామని సూచించారు. చేనేత జౌళిశాఖ ఏడీని కలిసి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆపరేల్ పార్క్‌లోని వర్కర్ టూ ఓనర్ వర్క్ షెడ్లను పరిశీలించిన అనంతరం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో సమావేశంలో చెరుపల్లి మాట్లాడారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వకపోవడం, కరెంటు సబ్సిడీ తొలగించడం, మార్కెట్‌లో డిమాండ్ లేకపోవడం, పెండింగ్ బకాయిలు.. ఈ నాలుగు సమస్యలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ఏడు నెలల్లో ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో తొమ్మిది మంది నేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని రాజకీయ కోణంలో చూడకుండా సమస్యను పరిష్కరించాలని కోరారు. పవర్‌లూమ్ పరిశ్రమకు ఉచిత విద్యుత్ అందించాలన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వాలని, జనతా వస్త్రాల పథకం ద్వారా చీర, పంచె సిరిసిల్లలో ఉత్పత్తి చేయించాలన్నారు. వర్కర్ టూ ఓనర్ పథకం కింద నిర్మించిన షెడ్లు దెబ్బతింటున్నాయని, వెంటనే వాటిని పూర్తిచేసి కార్మికులను యజమానులుగా చేయాలని కోరారు. యారన్ సబ్సిడీ, బతుకమ్మ చీరల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ కొనసాగించాలన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో చేనేత జౌళిశాఖ కమిషనర్ శైలజా రామయ్యర్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో జరిపిన చర్చల్లో నేత కార్మికుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ సమావేశంలో పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్, జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, నాయకులు సిరిమల్లె సత్యం, జవ్వాజీ విమల, సూరం పద్మ, అన్నదాస్ గణేష్ పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో భూపోరాటాలు

- తెలంగాణ రైతు సంఘ రాష్ట్ర కార్యదర్శి టి సాగర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో మరో భూ పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ పిలుపు నిచ్చారు. హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం కొమురయ్య 78వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం సాగర్ మాట్లాడుతూ.. జులైన 4న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రారంభమైన దినమని గుర్తు చేశారు. దొరల అణచివేతకు, అరాచకాలకు వ్యతిరేకంగా, కౌలు, లెవీ రద్దు చేయాలని, కూలిరేట్లు పెంచాలని, పేదలకు భూములు పంచాలని, వెట్టిచాకిరీని నిర్మూలించాలని ప్రజా పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు.

విస్నూర్ దేశముఖ్ ఇలాకాలోని కడివెండిలో ప్రారంభమైన ఆ పోరాటంలో విస్నూర్ రామచంద్రారెడ్డి గూండాల కాల్పుల్లో కొమురయ్య అమరుడయ్యారని తెలిపారు. ఆయన వీరమరణంతో తెలంగాణలో ఊరూరా ప్రతిఘటనా పోరాటాలు ఉవ్వెత్తున లేచాయని వివరించారు. భూస్వాముల గూండాల నుంచి తమను తాము రక్షించుకోవడానికి ప్రజలు గొడ్డలి, పార, పలుగు, గుతుపలు, వడిశేల వంటి వ్యవసాయ పనిముట్లను ఆత్మరక్షణ ఆయుధాలుగా మలుచుకు న్నారని తెలిపారు. ఆ క్రమంలోనే ఆ పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటరూపం తీసుకున్నదని వివరించారు.ఆ తర్వాత భూస్వాముల గడీలు నేలమట్టమయ్యాయనీ, దొరలు పల్లెలు విడిచి పట్నాలకు పరుగు తీశారని తెలిపారు. సింగ్రనీ, వేలాది గ్రామాలు భూస్వాముల నుంచి విముక్తి చెందాయని చెప్పారు.

గ్రామరాజ్య కమిటీలు ఏర్పాటు చేసుకుని ప్రజలు తమను తాము పాలించుకుని నిజమైన ప్రజారాజ్యాన్ని అనుభవించారన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పంచుకున్నారని తెలిపారు. భూస్వామ్య వ్యవస్థను కూల్చడం, వెట్టిచాకిరీ, దోపిడీ, పీడనలు లేని వ్యవస్థ కోసం జరుగుతున్న పోరాటం కోసం దొడ్డి కొమురయ్య రక్త తర్పణం చేశాడని చెప్పారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భూములను బడా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రైతు సంఘం మరో భూ పోరాటానికి సిద్ధమవుతున్నదని తెలిపారు. అదే దొడ్డి కొమురయ్యకు నిజమైన నివాళి అవుతుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జంగారెడ్డి, ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రిప్రసాద్, రైతు సంఘం నాయకులు ఆర్ రాహులు తదితరులు పాల్గొన్నారు.

జలాశయాలు వెలవెల

(మొదటిపేజీ తరువాయి)

నీళ్లు రాకపోవడం వల్ల సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 1000 గ్రామాలకు తాగునీరుకు గడ్డు కాలం దాపురించే అవకాశాలు ఉన్నాయి.

ఇప్పటి వరకు ఎగువ ప్రాంతమైన కర్నాటక, మహారాష్ట్రలో వర్షాలు లేకపోవడం వల్ల కింది ప్రాంతాలకు వరద రావడం లేదు. ఆల్మట్టి మొదలుకొని నాగార్జున సాగర్ దాక రిజర్వాయర్లు వెల వెలబోతున్నాయి. ఆల్మట్టి పూర్తి స్థాయి సామర్థ్యం 279.72 టీఎంసీలు కాగా.. 30.63 టీఎంసీలు మాత్రమే నీటి నిల్వ ఉంది. 5,974 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. నారాయణపూర్ డ్యాంలో 37.64 టీఎంసీలకుగాను 25 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఉజ్జయనిలో 117.24 టీఎంసీలకు గాను 39.60 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పాలమూరు వరప్రదాయణి అయిన జూరాలలో 9.68 టీఎంసీలకు గాను 8.670 టీఎంసీల నీరు



నిల్వ ఉంది. తుంగభద్ర రిజర్వాయరులోకి 105.79 టీఎంసీలకు గాను తాజాగా 5.46 టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉంది. ఉమ్మడి జిల్లాకు సాగు నీరందించే బహుళార్థక ప్రాజెక్టు శ్రీశైలంలో 215 టీఎంసీలకు 37.25 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. నాగర్జున సాగర్‌లో 312 టీఎంసీలకు తాజా లెక్కల ప్రకారం 122.20 టీఎంసీల నీరు మాత్రమే ఉంది.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రధానంగా సాగు, తాగునీటి వనరు శ్రీశైలం. ఇక్కడి నుంచే మిషన్ భగీరథ ద్వారా ఒక్క గద్వాలకు తప్ప మిగతా నాలుగు జిల్లాలకు తాగునీరు అందిస్తోంది. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 4 లక్షల ఎకరాలు తరి, మరో నాలుగు లక్షల ఎకరాల మెట్ట సేద్యానికి సాగు నీరు అందుతుంది. జూరాల నుంచి వచ్చే నీటి ఆధారంగా కోయిల్‌సాగర్, బీమా, నెట్టెంపాడు ప్రాజెక్టుల ద్వారా మరో 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. ఆశించిన స్థాయిలో వరదలు లేకపోవడంతో ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారింది. పత్తి, మక్క, వేరుశనగ, కంది, పెసర వంటి ఆరుతడి పంటలను సైతం కాల్వల నీటి ఆధారంగానే సాగు చేస్తారు. వరి నారుమళ్లకు సమయం ఆసన్నమైంది. కాల్వల ద్వారా నీరు వస్తేనే వరి సాగు చేస్తారు. ఇప్పటి వరకు కాల్వల నుంచి నీరు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు సైతం ఆలస్యం కావడం చేత బోరు బావుల ద్వారా పత్తి పంటలకు నీరు అందిస్తున్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, వనపర్తి జిల్లాల పరిధిలో కాల్వల ద్వారా దాదాపు రెండు 4 లక్షల సాగునీరందేది. వనపర్తి, ఖిలాఘనపూర్, గోపాల్‌పేట వంటి మండలాల పరిధిలో దాదాపు లక్ష ఎకరాలకు సాగు నీరందేది. వర్షాలు లేక ఇటు సాగు, తాగునీరు జిల్లా ప్రజలకు ప్రశ్నార్థకంగా మారింది.

పత్తికి సమయం దాటిపోలేదు..

పత్తి పంటకు ఇంకా సమయం గడిచి పోలేదు. మరో వారం రోజులకు వర్షాలు వచ్చినా విత్తుకోవచ్చు. వరి, మొక్క జొన్న పంటలకు సైతం సమయం మించి పోలేదు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎగువ నుంచి వరదలు రావడం ఆలస్యమైతే వరిసాగు చేసే రైతులు ప్రత్యమ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి.

– వెంకటేశ్వర్లు, జేడీఏ , నాగర్‌కర్నూల్

వెల్ఫేర్ బోర్డు

అడ్వయిజరీ కమిటీని పునరుద్ధరించాలి

- పెండింగ్ క్లయిమ్‌లను వెంటనే పరిష్కరించాలి
- దారిమళ్లించిన నిధులను వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో అడ్వయిజరీ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో పునరుద్ధరించాలని తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంఘం(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర గౌరవాధ్యక్షులు వంగూరు రాములు డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఆ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంక్షేమ పథకాల పెండింగ్ క్లయిమ్‌లను వెంటనే క్లియర్ చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఇతర శాఖలకు దారి మళ్లించిన నిధులను వెంటనే వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని కార్మిక శాఖను డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.కోటంరాజు మాట్లాడుతూ..బోర్డులో వేల కోట్ల రూపాయలున్నా కార్మికులకు నష్టపరిహారాలను పెంచడంపై ఎందుకు తాత్సారం వహిస్తున్నారని కార్మిక శాఖ అధికారులను ప్రశ్నించారు. బోర్డులో రిజిస్టర్ అయ్యే సమయంలో జరిగే చిన్నచిన్న తప్పులను కూడా హైదరాబాద్‌కు వచ్చి సరిచేసుకోవాలని చెప్పటం దారుణమన్నారు. జులై 10న జరిగే డిమాండ్స్ డేలో భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకర రామ్మోహన్, కార్యనిర్వాహక అధ్యక్షులు ముదాం శ్రీనివాస్, నాయకులు ఎల్క సోమన్న, బి.జంగయ్య, సీహెచ్.లక్ష్మినారాయణ, ఉప్పలయ్య, శ్రీనివాసులు, గాలన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ బ్యాంకు లాకర్ నుంచి 1.2 కేజీ బంగారం బిస్కెట్లు స్వాధీనం

- తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్న ఈడీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

అక్రమ మైనింగ్ కేసులో నిందితుడైన పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి చెందిన బ్యాంకు లాకర్ నుంచి 1.2 కేజీల బంగారు బిస్కెట్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.1 కోటి పైనే ఉంటుందని అంచనా వేశారు. పటాన్‌చెరు, సంగారెడ్డిలో అక్రమ మైనింగ్ జరపటం ద్వారా భారీ మొత్తంలో ప్రభుత్వ ఖజానాకు మహిపాల్‌రెడ్డి, ఆయన సోదరుడు మధుసుదన్‌రెడ్డి గండిగొట్టారని ఈడీ అభియోగం మోపిన విషయం తెలిసిందే. దాదాపు రూ.300 కోట్ల మేరకు అక్రమ మైనింగ్‌కు పాల్పడినట్టుగా కూడా ఈడీ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలోనే దర్యాప్తును ముందుకు కొనసాగించిన ఈడీ అధికారులు.. తాజాగా పటాన్‌చెరులోని ఎస్బీఐ బ్యాంకులో మహిపాల్‌రెడ్డి లాకర్ నుంచి రూ.కోటికి పైగా విలువైన బంగారు బిస్కెట్లను సీజ్ చేశారు. ఈ బంగారు బిస్కెట్లను విదేశాల నుంచి కొనుగోలు చేసినట్టుగా అనుమానిస్తున్నారు. వీటికి సంబంధించి ఎలాంటి రశీదులు కూడా లేవని ఈడీ అధికారులు తేల్చారు. అలాగే, బుధవారం పటాన్‌చెరులోని యాక్సిస్ బ్యాంకు లాకర్ నుంచి మహిపాల్‌కు సంబంధించి విలువైన డాక్యుమెంట్లను కూడా స్వాధీనపర్చుకున్న విషయం తెలిసిందే. అయితే, డాక్యుమెంట్లలో వందకు పైగా బినామీలకు చెందిన పేర్లతో రూ. కోట్ల విలువైన భూముల దస్తావేజులు కూడా ఉన్నట్టు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ మేరకు ఇప్పటికే మహిపాల్‌రెడ్డిని, ఆయన సోదరుడిని, ఆయన(మహిపాల్‌రెడ్డి) కుమారుడిని విచారించిన ఈడీ అధికారులు.. మరోసారి వీరిని విచారించటానికి రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది.

గురుకుల పనివేళల్లో శాస్త్రీయతా లోపం

- విద్యార్థులు, ఉపాధ్యాయులపై పెరుగుతున్న మానసిక ఒత్తిడి
- ప్రభుత్వం పున: సమీక్షించాలి : టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గురుకుల విద్యాసంస్థలకు నిర్ణయించిన పనివేళల్లో శాస్త్రీయత లోపించిందనీ, విద్యార్థులపై మానసిక ఒత్తిడిని పెంచేవిధంగా ఆ టైమింగ్స్ ఉన్నాయని టీఎస్‌యూటీఎఫ్ ఆందోళన వెలిబుచ్చింది. ప్రభుత్వం ఆయా పనివేళలను పున్ణ సమీక్షించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. జంగయ్య, చావ రవి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం లెక్కకు మిక్కిలి గురుకులాలను ప్రారంభించి అరకొర సౌకర్యాలున్న అద్దెభవనాల్లో వాటిని నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ పని వేళలు ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయంగా లేవని వారు తెలిపారు. విద్యార్థులు మూడు గంటలపాటు ఏకబిగిన అసౌకర్యమైన తరగతి గదుల్లో కూర్చోవటం, ఉదయం 7.45 నుండి మధ్యాహ్నం 1.45 వరకు భోజనం చేయకుండా ఉండటం ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

ఉపాధ్యాయులకు స్టాఫ్ క్వార్టర్స్ లేకుండా ఊరికి దూరంగా విద్యాసంస్థలు ఉన్న నేపథ్యంలో ఉదయం పాఠశాలకు వెళ్ళిన ఉపాధ్యాయులు రాత్రి 9.00 వరకు అక్కడే ఉండాల్సిన దుస్థితి నెలకొన్నదని తెలిపారు. ప్రభుత్వ సెలవులు, పండుగ సెలవుల్లో కూడా పనిచేయాల్సిన సందర్భంలో ఉపాధ్యాయులు తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల మానసిక నిపుణులు, బాలల హక్కుల కమిషన్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా ఉన్న పనివేళలను సవరించాలని వారు డిమాండ్ చేశారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో

రాహుల్‌గాంధీ బొమ్మతో శవయాత్ర

- అడ్డుకున్న పోలీసులు, పలువురి అరెస్టు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేశాడంటూ గురువారం హైదరాబాద్‌లో బీజేపీ కార్యాలయం నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు ఆయన బొమ్మతో శవయాత్ర చేసేందుకు బీజేవైఎం శ్రేణులు యత్నించాయి. పార్లమెంట్ సాక్షిగా హిందూవులకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని కార్యకర్తలు నినాదాలు చేశారు. కార్యక్రమానికి అనుమతి లేదంటూ బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఎదుటనే పోలీసులు భారీకేడ్లతో అడ్డుకున్నారు. ముందుకు దూసుకెళ్లేందుకు యత్నించగా బీజేవైఎం నాయకులు, పలువురు కార్యకర్తలను అరెస్టు చేశారు. ఈ క్రమంలోనే తోపులాట జరిగింది. దీంతో అక్కడే రాహుల్‌గాంధీ బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ మాట్లాడుతూ..పోలీసులు లాఠీచార్జి చేయడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి పరాకాష్ట అని విమర్శించారు. శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న తమను అడ్డుకోవడమేంటని ప్రశ్నించారు.

గురుకుల ఉపాధ్యాయులపై ఒత్తిడి

- జీవో 16ను ఉపసంహరించుకోవాలి :గురుకుల జేఏసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గురుకుల ఉపాధ్యాయులపై ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నదని గురుకుల జేఏసీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మామిడి నారాయణ, డాక్టర్ మధుసూదన్ గురువారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ గురుకులాలకు కామన్ టైం టేబుల్ నిర్ధారిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో 16ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సుమారు 700 వరకు గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో వసతుల లేమితో కొట్టు మిట్టాడుతున్నాయని తెలిపారు. ఏ ఒక్క పాఠశాలలో ఉపాధ్యాయుడు నివసించే విధంగా క్వార్టర్స్‌ను నిర్మించలేదని పేర్కొన్నారు. జీవోను తీసుకొచ్చే ముందు ఏ ఒక్క సంఘంతో చర్చించకుండా కనీసం టీచర్ ఎమ్మెల్సీలతో కూడా చర్చించకుండా ఏకపక్షంగా విడుదల చేయటమేంటని ప్రశ్నించారు. వెంటనే ఆ జీవోను వెనక్కి తీసుకోవాలనీ, లేదంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

అప్రమత్తత అవశ్యం

- స్టాక్ మార్కెట్ల హెచ్చుతగ్గుదలపై ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్

ముంబయి : స్టాక్ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో హెచ్చుతగ్గులు నమోదవుతున్న నేపథ్యంలో అత్యంత అప్రమత్తంగా వుండాల్సిందిగా భారత ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ గురువారం మార్కెట్ రెగ్యులేటర్ సెబికి, సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎస్ఏటీ)లకు సూచించారు. 'వెన్నెముక స్థిరంగా వుండేలా' చూసేందుకు మరిన్ని ట్రిబ్యునల్ బెంచ్‌లను ఏర్పాటు చేయాలన్నారు.

బీఎస్ఈ సెన్సెక్స్‌లో 80వేల పాయింట్ల మైలురాయికి చేరుకోవడానికి సంబంధించిన ఇటీవలి వార్తలను ఉదహరిస్తూ, భారత్ చాలా ఉన్నత స్థాయిలోకి ప్రవేశిస్తున్న క్షణమిదని వ్యాఖ్యానించారు. అయితే ఇటువంటి సమయాల్లోనే రెగ్యులేటరీ అధికారులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, సమతుల్యత కోల్పోకుండా చూడాలని కోరారు.



ముంబయిలోని కొత్త ఎస్ఏటీ సముదాయాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. స్టాక్ మార్కెట్‌లో ఊపు, ఉత్సాహాన్ని ఎక్కువగా చూస్తున్నపుడు సెబీ, ఎస్ఏటీల పాత్ర మరింత పెరుగుతుందని తాను నమ్ముతానన్నారు. ఆ విజయాలను ఆస్వాదించాలని అయితే అదే సమయంలో మరింత అప్రమత్తత అవశ్యమని స్పష్టం చేశారు. సుస్థిరమైన, భవిష్యత్ పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని నెలకొల్పడంలో సెబీ, ఎస్ఏటీ వంటి వేదికలకు గురుతరమైన జాతీయ ప్రాముఖ్యత వుందని ఆయన చెప్పారు. తమ పెట్టుబడులను చట్టం కాపాడుతుందని, వివాదాలు తలెత్తితే వాటిని పరిష్కరించే సమర్థవంతమైన యంత్రాంగం వుందని పెట్టుబడుదారులు నమ్మేలా వ్యవహరించాలన్నారు. దేశ మార్కెట్లలో వారు మరింగా పెట్టుబడులు పెట్టేలా చూడాలన్నారు. ఇలా పెట్టుబడులు వెల్లువెత్తడం వల్ల మరింత మెరుగైన ఆర్థిక ప్రయోజనాలు చేకూరతాయని అన్నారు. ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, మొత్తంగా సర్వతోముఖాభివృద్ధి చోటు చేసుకుంటుందన్నారు.

ఆ ఆరోపణలు అవాస్తవం

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె.నవీన్ కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమనీ, నిరూపించడానికి తాను సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె.నవీన్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ వ్యవహారంలో తనపై ఒక దినపత్రికలో వచ్చిన వార్తను ఆయన ఖండించారు. ఆ వార్తలో పేర్కొన్నట్టు ప్రణీత్ రావు, శ్రవణ్ రావులతో తనకు కనీస పరిచయాలు కూడా లేవని స్పష్టం చేశారు.

కనీసం ఫోన్లో కూడా వారితో మాట్లాడిన సందర్భాలు లేవని తెలిపారు. రాజకీయ కక్షసాధింపు చర్యలో భాగంగా కొంత మంది తన పేరును ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. అధికారులు ఈ విషయంలో లోతైన దర్యాప్తు చేసి నిజానిజాలు తెలుసుకోవాలని కోరారు.

ఆటో డ్రైవర్లపై వేధింపులు మానుకోవాలి

- ఆటోవాలాకు నెలకు జీవనభృతి రూ.4500 ఇవ్వాలి : ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్-సీఐటీయూ



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్పెషల్ డ్రైవ్ పేరుతో ఆటో డ్రైవర్లను వేధించడం మానుకోవాలి.. ఇప్పటికే ఫ్రీ బస్సు స్కీమ్ వల్ల నష్టపోయి ఇబ్బందుల్లో ఉన్న డ్రైవర్లను ఆదుకోవాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్(ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్- సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్, నగర కార్యదర్శి కె.అజయ్‌బాబు అన్నారు. ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి ఇస్తానన్న రూ.12వేలు ఖాతాల్లో వేయాలని, ఫ్రీ బస్సు స్కీమ్ వల్ల నష్టపోయిన ఆటో డ్రైవర్లకు జీవనభృతిగా నెలకు రూ.4500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఆటో డ్రైవర్లపై ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీస్ అధికారుల స్పెషల్ డ్రైవ్‌కు వ్యతిరేకంగా ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ర్యాలీ తీసి నిరసన వ్యక్తం చేశారు. బి.లక్ష్మణ్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, అజయ్‌బాబు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రైవర్లను, రవాణా రంగాన్ని ఆదాయ వనరుగా చూస్తున్నాయన్నారు. అందుకే నిత్యం ఏదో ఒక పేరుతో చలానాలు వేయడం.. ఫీజులు, ట్యాక్స్‌లు పెంచడం వంటివి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లపై ఆర్థిక భారాలు వేస్తున్నాయని, ఇది సరికాదని, వారిని బతకనివ్వాలని కోరారు. ఇప్పటికే మోటార్ వెహికల్ యాక్ట్-2019 తీసుకొచ్చి కేంద్ర ప్రభుత్వం డ్రైవర్లపై జైలు శిక్షలతో పాటు వివిధ రకాల ట్యాక్స్‌లు, ఫీజులు పెంచిందని అన్నారు. వీటిని భరించడమే కష్టంగా ఉంటే.. రాష్ట్రంలో ఫ్రీ బస్ స్కీమ్ తేవడం వల్ల వేలాది మంది ఆటో డ్రైవర్లు మరింత నష్టపోతున్నారన్నారు. డ్రైవర్లకు నష్టపరిహారం ఇస్తామని వాగ్దానం చేసి విస్మరించడమే కాకుండా స్పెషల్ డ్రైవ్ పేరుతో ఈ వేధింపులు ఏమిటని ప్రశ్నించారు. స్కూల్ పిల్లలను ఆరుగురు వరకు తీసుకెళ్లొచ్చని జీవో ఉన్నా.. నలుగురు, ఐదుగురిని తీసుకెళ్తున్నా చలానాలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పెషల్ డ్రైవ్ పేరుతో ఆటో డ్రైవర్లను వేధించడం ఆపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భారత న్యాయ సంహిత-2023 హిట్ అండ్ రన్ సెక్షన్స్‌ను వెనక్కి తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని ఆయా సెక్షన్స్ అమలు చేయబోమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని, డ్రైవర్లకు సంక్షేమ పథకాలు కల్పిస్తూ.. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర సహాయ కార్యదర్శి డీఎల్ మోహన్, నాయకులు కె.రమేష్, ఆటో యూనియన్ నాయకులు బి.మల్లేష్, కిరణ్, మోహన్‌దత్, ఆంజనేయులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక కార్యాచరణ

వరద ముప్పు నుంచి నగరానికి విముక్తి

- త్వరలో పట్టాలెక్కనున్న 2050 మాస్టర్ ప్లాన్
- సెప్టెంబర్ 9న కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించనున్న సీఎం : వరంగల్‌పై సమీక్షలో మంత్రి పొంగులేటి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్ నగర అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ జిల్లా మంత్రులు కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రెండో



అతి పెద్ద నగరమైన వరంగల్‌ను హైదరాబాద్‌కు దీటుగా తీర్చిదిద్దుతున్నట్టు తెలిపారు. 2050 జనాభా కనుగుణంగా నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఫార్మా సిటీ, ఎకో టూరిజం, విద్యా వైద్య సంస్థలు తదితర అన్ని అంశాలు మాస్టర్ ప్లాన్‌లో ఉండాలన్నారు. నగరంలో నిర్మించే రింగ్‌రోడ్డుతో జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని ఆదేశించారు. కాళోజీ కళాక్షేత్రాన్ని ఆయన జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ తొమ్మిదిన సీఎం ప్రారంభిస్తారని తెలిపారు. నర్సంపేటలోని మెడికల్ కాలేజీని ఈ ఏడాది నుంచి ప్రారంభించ డానికి చర్యలు చేపట్టాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా చొంగ్తుని ఆదేశించారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కాజీపేట్ అయోధ్యాపురం ఆర్ఓబీ నిర్మాణ పనుల్లో జాప్యం చోటు చేసుకోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరం వరద తాకిడికి గురి కాకుండా డ్రెయినేజీ వ్యవస్థను విస్తరించాలనీ, ఇందుకోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు.

నాలాలు, చెరువులు ఆక్రమణలకు గురి కాకుండా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలందేలా డాక్టర్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఎంజీఎం ఆస్పత్రిలో వసతులను మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, శాసన సభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, దొంతి మాధవరెడ్డి, కె.నాగరాజు, శాసనమండలి సభ్యులు బండ ప్రకాష్, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ కార్యదర్శి దాన కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి వర్సిటీ ఆఫ్ సెంటర్‌పై చర్యలకు హైకోర్టు ఆదేశం

నవతెలంగాణ-హైదరాబాద్



అనుమతి లేకుండా మల్లారెడ్డి యూనివర్శిటీ ఆఫ్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గురువారం హైకోర్టు ఆదేశించింది. బాలానగర్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఫర్ కామర్స్ అండ్ డిజైన్ పేరుతో ఆఫ్ క్యాంపస్ ఏర్పాటు చట్ట వ్యతిరేకమని పేర్కొంటూ నవీన ఎడ్యుకేషనల్ సొసైటీ వేసిన పిటిషన్‌లో జస్టిస్ భాస్కర్‌రెడ్డి పైవిధంగా ప్రభుత్వాన్ని ఆదేశించారు. యుజీసీ రూల్స్ ప్రకారం ఆ సెంటర్ ఏర్పాటుకు అనుమతి లేదన్నారు. ఈ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి, యూజీసీ ఇతరులను ఆదేశించారు.

కాళేశ్వరం అక్రమాల కేసుల విచారణ వాయిదా

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పలు పిటిషన్లను గురువారం హైకోర్టు విచారించింది. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోవడంపై ఇప్పటికే విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారంలో ఉత్తర్వులు ఇవ్వబోమని చెప్పింది. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విచారణతోపాటు సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జి జస్టిస్ పిసి ఘోష్ విచారణ జరుగుతోందని తెలిపింది. కెఎ పాల్, రామ్మోహన్‌రెడ్డి కోదండరాం, జడ్సన్ వేసిన పిటిషన్లను చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాదే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారించింది. సీబీఐ దర్యాప్తు చేయాలనే పిల్‌లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేయాలంది. విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఈ కేసుల్లో మధ్యంతర ఉత్తర్వుల జారీకి నిరాకరించింది. వ్యాజ్యాలపై విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తున్నట్టు పేర్కొంది.

టీచర్ల బదిలీలపై స్టేకు నిరాకరణ

రాష్ట్రంలో టీచర్ల బదిలీలు, ప్రమోషన్లను నిలిపివేస్తూ గురువారం స్టే ఆదేశాలు జారీకి హైకోర్టు నిరాకరించింది. బదిలీలు, పదోన్నతులు చేయాలనే నిర్ణయంలో జోక్యం చేసుకుంటే దాని ప్రభావం విద్యాబోధనపై ఉంటుందని అభిప్రాయపడింది. ఇతర జిల్లాల నుంచి రంగారెడ్డి జిల్లాకు బదిలీలు చేస్తే తమ సీనియార్టీకి నష్టం జరుగుతుందని పేర్కొంటూ 40 మంది వేసిన వ్యాజ్యాలను విచారించిన సింగిల్ జడ్జి ఆ 40 పోస్టులను రిజర్వు చేయాలని ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఆదేశాలను రద్దు చేయాలంటూ ఇతర ఉపాధ్యాయులు వేసిన అప్పీల్ పిటిషన్లను జస్టిస్ అభినంద్ కుమార్ సావిలి జస్టిస్ ఎ. లక్ష్మీనారాయణ డివిజన్ బెంచ్ కొట్టేసింది. సింగిల్ జడ్జి ఆర్డర్‌లో జోక్యం చేసుకోబోమనీ, బదిలీలు, ప్రమోషన్ల వ్యవహారంపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు చెప్పింది.

నేనా..ఇంకొకరా.. అధిష్టానం ఇష్టం

- 2023లో మిస్సయ్యాం...వచ్చేది మా ప్రభుత్వమే
- 'స్థానికం' కోసం ఎంపీ ఎన్నికల కంటే ఎక్కువ కష్టపడుతాం : ఎంపీ ఈటల రాజేందర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా తనను నియమిస్తారా? ఇంకొకరిని నియమిస్తారా? అనేది పార్టీ అధిష్టానం చేతుల్లో ఉందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఎప్పుడు ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలి? ఎవరికి ఏ హోదా ఇవ్వాలి? అనే విషయంలో అధిష్టానం వ్యూహాత్మకంగా ముందుకెళుతుందని స్పష్టం చేశారు. తెలంగాణలో రకరకాల కారణాల వల్ల 2023లో అధికారంలోకి రాలేకపోయామనీ, కానీ, రానున్న కాలంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.



గురువారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో తమ పార్టీకి 15 శాతం ఓట్లు పడితే ఎంపీ ఎన్నికలకు వచ్చేసరికి అది 36 శాతానికి పెరిగిందని చెప్పారు. ఎంపీ ఎన్నికల్లో కంటే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎక్కువ కష్టపడతామన్నారు. జీహెచ్ఎంసీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సంపాదించి స్థానికంగా బలపడుతామని ధీమా వ్యక్తం చేశారు. ఫిరాయింపుల నిరోధక చట్టం ఉన్న తర్వాత కూడా రాజ్యసభ, లోక్‌సభ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు దాన్ని అపహాస్యం చేస్తూ పార్టీ కండువాలు మార్చడం మంచి పద్ధతి కాదని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ ఇలా చేసే ప్రజల్లో పలుచనయ్యారని గుర్తుచేశారు. బీఆర్ఎస్‌కు 39 మంది ఎమ్మెల్యేలున్నారనీ, అందులో 26 మంది మారితేనే వారికి ఫిరాయింపుల చట్టం వర్తించ దన్నారు. కానీ, బీఆర్ఎస్ నుంచి ఏ ఎమ్మెల్యే వెళ్లినా కాంగ్రెస్ కండువా కప్పడం బరితెగించడమే అవుతుందని వ్యాఖ్యానించారు.

ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ప్రారంభం

- మొదటి రోజు 56,674 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు
- రేపటి నుంచి ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరానికిగాను 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమైంది. ఈ మేరకు ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 12 వరకు ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. మొదటి రోజు 56,674 మంది అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుక్ చేసుకున్నారని పేర్కొన్నారు. శనివారం ఆరు నుంచి 13 వరకు ధ్రువపత్రాల పరిశీలన నిర్వహిస్తామని వివరించారు. ఈనెల ఎనిమిది నుంచి 15 వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశముందని పేర్కొన్నారు. అదేనెల 19న తొలివిడత సీట్ల కేటాయింపు ఉంటుందని వివరించారు. అభ్యర్థులు ఇతర వివరాల కోసం www.://tgeapcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

6,7 తేదీల్లో ఏఐఎన్‌యూ ఆధ్వర్యంలో యూరాలజీ సదస్సు

- శస్త్రచికిత్సల్లో అత్యాధునిక పద్ధతులపై దృష్టి
- 800 మందికిపైగా యూరాలజిస్టులు హాజరయ్యే అవకాశం
- మూత్రనాళ పునర్నిర్మాణాలపై 24 లైవ్ సర్జరీలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యూరాలజీ, నెఫ్రాలజీ సేవలకు దేశంలోనే పేరెన్నికగన్న ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక యూరాలజీ సదస్సు రెండో ఎడిషన్‌ను యూరేత్రా ఏ ఏఐఎన్‌యూ పేరుతో హైదరాబాద్‌లో ఈ నెల ఆరు, ఏడు తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ మేరకు గురువారం సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్టు, ఆండ్రాలజిస్టు డాక్టర్ భవతేజ్ ఎన్‌గంటి ఒక ప్రకటన విడుదల చేశారు. జేఆర్‌సీ కన్వెన్షన్, ట్రేడ్ ఫెయిర్స్ ప్రాంగణంలో జరిగే ఈ సదస్సులో యూకే, మెక్సికో, గల్ఫ్ దేశాలు, ఆఫ్రికా, నేపాల్, బంగ్లాదేశ్, ఆగ్నేయాసియా దేశాలతో సహా దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 800 మందికిపైగా యూరాలజిస్టులు పాలుపంచుకోనున్నారు. మల్లిక్ రాజు పూర్ణ యూరోకేర్ ఫౌండేషన్ ఈ కార్యక్రమానికి సహ నిర్వాహకులుగా ఉండనున్నారు. దేశంలో అతిపెద్ద యూరాలజీ సదస్సు ఇదే. సదస్సులో 24 లైవ్ సర్జరీలు ప్రదర్శిస్తారు. మూత్రనాళ పునర్నిర్మాణాలలో కొత్త టెక్నిక్‌లు నేర్పించనున్నారు. శస్త్రచికిత్సల్లో సంక్లిష్ట అంశాలు, మూత్రనాళం సన్నబడినప్పుడు పిల్లలు, పురుషులు, మహిళల్లో ఎలా చేయాలనేవాటిని చూపిస్తారు. జన్యుపరమైన ఇంజినీరింగ్ చేసిన సామాగ్రి, రీజనరేటివ్ మెడిసిన్‌లో సెల్ థెరపీ లాంటి అత్యాధునిక పద్ధతుల గురించి కూడా చర్చిస్తారు. పుణెకు చెందిన డాక్టర్ సంజయ్ కులకర్ణి, కోయంబత్తూరుకు చెందిన డాక్టర్ గణేశ్ గోపాలకృష్ణన్ లాంటి యూరాలజీ దిగ్గజాలతో పాటు ఐఎస్‌బీ హైదరాబాద్ మాజీ డీన్ అజిత్ రంగ్నేకర్ ఈ సదస్సులో కీలకప్రసంగాలు చేయనున్నారు. "మూత్రనాళ పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు చాలా సంక్లిష్టం. వీటిలో వైఫల్యాలు కూడా ఎక్కువే. అందువల్ల బాగా శిక్షణ పొందిన, నైపుణ్యం ఉన్న యూరాలజిస్టుల అవసరం బాగా ఎక్కువ. యూరాలజిస్టులందరికీ విజ్ఞానం పంచడం, తద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించడం మా సదస్సు ప్రధాన లక్ష్యం" అని భవతేజ్ వివరించారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్‌పై తప్పుడు ప్రచారం తగదు

- ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వీఎస్.రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



కొంతమంది తమ యూనియన్‌పై తప్పుడు ప్రచారం చేయడం తగదని సూచించారు. జూన్ 16న ఇచ్చిన ప్రకటనను వక్రీకరించి రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ కోల్పోతున్న ఆదాయానికి సంబంధించి నిధులను రాబోయే పూర్తిస్థాయి బడ్జెట్‌లో కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరామని గుర్తుచేశారు. తమ వార్తను చాలా పత్రికలు సరిగానే ప్రచురించాయని తెలిపారు. ఒకట్రెండు పత్రికల్లో మార్పులకు గురై వచ్చిన వార్తను పట్టుకుని కొందరు తప్పుడు ప్రచారం చేయడం తగదని హితవు పలికారు.

ప్రభుత్వాస్పత్రుల్లో కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- డీఎంఈకి ఏఐటీయూసీ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వాస్పత్రుల్లో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్ డీ యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ తదితరులు రాష్ట్ర వైద్యవిద్య సంచాలకులు డాక్టర్ వాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం జీతాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని డీఎంఈ హామీ ఇచ్చినట్టు తెలిపారు.

పాలన గాలికి...పాలకులు ఢిల్లీకి

- కాంగ్రెస్ సర్కారుపై పొన్నాల ఫైర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాలనను గాలికొదిలేసిన కాంగ్రెస్ పాలకులు ఢిల్లీలో మకాం వేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ పర్యటనలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు తమ సొంత ప్రయోజనాలు నెరవేర్చుకుంటున్నారని విమర్శించారు. ఆరుగురు మంత్రులను నిర్ణయించలేని దౌర్భాగ్యపు స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఎద్దేవా చేశారు. మంత్రి వర్గంలో కాంగ్రెస్ ఏనాడూ సామాజిక సమతూకాన్ని పాటించలేదని ఎద్దేవా చేశారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్న నీచ చరిత్ర ఆ పార్టీదని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌లో చేర్చుకున్న ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యే ముందే రాష్ట్ర ప్రయోజనాల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏం మాట్లాడతారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వనరులను దోపిడీ చేసేందుకే గురుశిష్యుల భేటీ అవుతున్నారనే అనుమానం కలుగుతోందన్నారు. నిరుద్యోగుల డిమాండ్లను నెరవేర్చకుంటే వారి ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు.



దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిలు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిగుళ్ల శ్రీనివాస్, పర్వతాలు, దొడ్డి నర్సింహ, కొత్త రామారావు, పల్లె కుమార్, కాసం మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, రఘు, తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కాప్రా

విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్‌లు పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

కాపు భవన్‌లో గురువారం కాప్రా కాపు కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పేద పిల్లలకు బుక్స్, బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాపు పేద పిల్లలకు 210 సెట్లు బుక్స్ బ్యాగ్స్ పంపిణీ చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కాప్రా కాపు కులాల అధ్యక్షుడు జీవీఎన్ రావు. అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, రెడ్డి శ్రీనివాస్ రావు, మాజీ కార్యదర్శి దాసరి ప్రసాద్, నూతనంగా ఎన్నికైన కార్యదర్శి వి నాగు, కోశాధికారి ఉంగరాల నాయుడు, కొల్లా రామారావు, బండి సాయి, రామాంజనేయులు, ప్రసాద్‌తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని శ్రీశ్రీ నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో గురువారం తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు, తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా శ్రీశ్రీ నగర్ శాఖ కార్యదర్శి కె. మనోచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమకి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొముర య్యని కొనియాడారు. తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను స్మరించుకున్నారు. దొడ్డి కొమరయ్య ఉమ్మడి వరంగల్ జిల్లా, జనగాం తాలూకా, కడివెండి గ్రామంలో జన్మించారని అన్నారు. ఆయన విస్నూరు దేశముఖ్ చేసే ఆగడాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారని, కనుక ప్రతీ ఒక్కరు ఆయన ఆశయ సాధనకు కృషి యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీపీఐ నాయకులు ఆశి యాదయ్య, రాములు, చంద్రమ్మ, ఉమారాణి, అంజి, ఎమ్. దావూద్, కృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిది..

కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఆద్యుడు విస్నూరు రాంచంద్రారెడ్డి నిరంకుశత్వానికి, నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వీరోచితమైన పోరాట పటిమను ముందుతారాలకు అందించిన సాయుధపోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కుత్బుల్లాపూర్ సీపీఐ మండల కార్యదర్శి ఈ.ఉమామహేష్ అన్నారు. గురువారం దొడ్డి కొమరయ్య 78 వ వర్ధంతి సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిదని వారి పోరాట పటిమను పునికి పుచ్చుకొని భవిష్యత్ తరాలకు న్యాయ మైన, స్వచ్ఛమైన, కుల మత రహిత సమసమాజాన్ని అందివ్వాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు అమరుల త్యాగాలను కేవలం ఒక కులానికో, లేదా మతానికి ఆపాదించడం సమంజసం కాదని వ్యాఖ్యానిం చారు. సమస్త ప్రజలకు భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రజల స్వతంత్రం కోసం వారి భవితకు ప్రాణత్యాగం చేశారని నేడు మనం చేసే పని వల్ల వారి త్యాగాలకు అర్థం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తపరిచారు. అమరుల ఆశయాల ను ముందుకు తీసుకెళ్లినప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు ఉజ్జిని హరినాథ్ రావు, తోటపల్లి శంకర్, చర్లపల్లి రాములు, సహదేవ్, కృష్ణోజీ,శ్రీనివాస్, యాదయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యాసంస్థల బంద్ విజయవంతం

- స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించిన కాలేజీలు, స్కూళ్ల యాజమాన్యాలు
- ఒకరోజు ముందుగానే విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారమిచ్చిన యాజమాన్యాలు
- విద్యార్థి యువజన సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీలు, నిరసనలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశవ్యాపిత విద్యాసంస్థల బంద్ గ్రేటర్‌వ్యాప్తంగా విజయ వంతం అయ్యింది. దేశంలో నీట్ పరీక్ష లీకేజీ, నెట్, సీఎస్ఐఆర్, నీట్ పీజీ పరీక్షల రద్దు అంశాలపై మోడీ సర్కార్ మౌనం వీడాల ని, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నీట్ రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 20 రోజులుగా వరుస ఆందోళనలు జరుగు తున్నా.. కేంద్రం స్పందించడం లేదు. ఈ నేపథ్యంలో నీట్ రద్దు చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం చేపట్టిన భారత విద్యాసంస్థల బంద్‌కు గ్రేటర్‌లోని అన్ని విద్యా సంస్థలు మద్దతు తెలిపాయి. ఈ దేశవ్యాప్త బంద్‌కు సంబంధించి ఒక్క రోజు ముందుగానే ఆయా కాలేజీలు, పాఠశాలల యాజమా న్యాలు తమ విద్యార్థులు వారి తల్లిదండ్రుల కు సమాచారం పంపించాయి. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపించలేదు. ఫలితంగా గ్రేటర్‌లోని అన్ని పాఠశాలల్లో జీరో హాజరు నమోదైనట్టు తెలిసింది.

హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు సంపూర్ణంగా బంద్ పాటించాయి. నీట్ పేపర్ లీకేజీను నిరసిస్తూ... విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన దేశవ్యాపిత విద్యాసంస్థల బంద్‌కు ఆయా యాజమాన్యాలు స్వచ్ఛందంగా సహకరించాయి. ఫలితంగా గ్రేటర్ వ్యాప్తంగా బంద్ సంపూర్ణంగా జరిగింది. నారాయణగూడ, సికింద్రాబాద్, జూబ్లీహిల్స్, ముషీరా బాద్, అంబర్‌పేట్, ఉప్పల్, మేడ్చల్, కూకట్‌పల్లి, మాదాపూర్, మణికొండ, అన్ని ప్రాంతాల్లోని వివిధ జోన్లలో స్కూల్, కాలేజ్ మేనేజ్‌మెంట్లు స్వచ్ఛందంగా ముందు రోజే బంద్ అని ప్రకటించాయి. అలాగే అన్ని జోన్లలో గవర్నమెంట్ విద్యాసంస్థల ను సైతం ఎస్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, టీవైఎల్, విద్యార్థి యువజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బంద్ చేయించారు. ఫలితంగా గ్రేటర్ పరిధిలో బంద్ సక్సెస్ అయ్యింది. పాఠశాలలు, కళాశాలలు బంద్ అనంత రం.. మోడీ ప్రభుత్వం మౌనం వీడాలని కోరుతూ బర్కత్‌పూర సిగ్నల్ నుంచి నారాయణగూడ చౌరస్తా వరకు విద్యార్థి, యువజన సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దేశంలో 24 లక్షల మంది నీట్ విద్యార్థులు లక్షలాది రూపాయలు వెచ్చించి కోచింగ్ తీసుకుని చదివితే మోడీ నాయకత్వంలో బీజేపీ నాయకులు కోట్ల రుపాయలు అవినీతికి పాల్పడి ఎన్‌టీఏను తన జేబు సంస్థగా మార్చుకుని విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మండిపడ్డారు. నీట్‌పై తక్షణమే సుప్రీంకోర్టు జడ్జీతో విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. నెట్, నీట్ పరీక్ష రద్దు వల్లన అభ్యర్థులకు అనేక రూపాల్లో నష్టం జరిగిందని, చార్జీలు, పరీక్ష ఫీజులు నష్టపోయారని, వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు స్పందించకుంటే రాష్ట్రంలో అడుగడుగునా వారిని అడ్డుకుంటామని హెచ్చరిం చారు. త్వరలో ఛలో ఢిల్లీ కార్యక్రమం కూడా నిర్వహిస్తామని వారు తెలిపారు. ర్యాలీ, నిరసన కార్యక్రమాల్లో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ రాష్ట్ర, జిల్లా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతానికి కృషి చేశారు.

కాలనీలో అభివృద్ధి పనుల పరిశీలన



- కార్పొరేటర్ సతీష్ గౌడ్..

నవతెలంగాణ-బాలానగర్

ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీలో అభివృద్ధి పనులను కార్పొరేటర్ సతీస్ గౌడ్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేతాజీ కాలనీలో అంతటా విడీసీసీ రోడ్లు వేశారని, కేవలం రెండు రెండు వీధులు మాత్రమే రోడ్ల నిర్మాణం పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సంతోషిమాత ఆలయం ఎదురుగా, పూర్ణా టిఫిన్ సెంటర్ పక్కన రెండు లైనులకు ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు సహకారంతో నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కాగా రోడ్డులో రెండు పైపులు వేయించాల్సిందిగా కాలనీ వాసులు కోరడంతో వెంటనే జలమండలి మేనేజర్ అనిల్ కుమార్‌ను, పిలిపించి పైప్ లైన్ వేస్తామని రోడ్డు పనులు పూర్తి చేయిస్తామని కార్పొరేటర్ తెలిపారు. దానికి సానుకూలంగా అనిల్ కుమార్ స్పందించి, రెండు రోజుల్లో పైప్ లైన్ వేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బస్తీలలో ఇలాంటి సమస్యలు తలెత్తిన ప్రజలు తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేతాజీ కాలనీ ప్రధాన కార్యదర్శి వెంకట్రామ్, నరసయ్య, కరుణాకర్, పుల్లయ్య గుప్త, స్వామి, సురేందర్ నాయుడు పాల్గొన్నారు.

యజమానుల నిర్లక్ష్యం వల్లే .. కార్మికుల ప్రాణాలు పోతున్నాయి



- సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్



నవతెలంగాణ-దుండిగల్

యజమానుల నిర్లక్ష్యం వల్లే కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి అని సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి కౌసల్య కాలనిలో డాల్ఫిన్ డెవలపర్స్ చేపట్టిన బహుళ అంతస్తుల నిర్మాణంలో కార్మికులు పనిచేస్తున్న పని ప్రదేశంలో మెటీరియల్ పైకి తీసుకెళు తున్న క్రేన్ అకస్మాత్తుగా క్రింద పడిపోయింది. కింద పనిచేస్తున్న కార్మికులు ఒకరు మృతి చెందగా.. మరొకరు గాయాల పాలయ్యారు. యాజమాన్యం భద్రత ప్రమాణాలు పాటించక పోవడం వల్లనే కార్మికులు తరచు ప్రమాదంకు గురైచున్నారని ఎం.చంద్రశేఖర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మృతుడు ఎలవంటి రాములు 56 సంవత్సరాలు అతనికి భార్య ఇట్టమ్మ ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారు రాయకోడ మండల్ హస్నాబాద్ గ్రామంకు చెందినవారు. గత ఎన్నో సంవత్సరాలుగా అశోక్ నగర్‌లో నివాసం ఉంటూ భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. విధుల్లో భాగంగా బాచుపల్లిలో డాల్ఫిన్ డెవలపర్స్ యాజమాన్యం బి.బాబురావు నిర్మిస్తున్న బహుళ అంతస్తు నిర్మాణం పనుల్లో క్రేన్ మెటీరియల్ తెగ్గిక్రింద పడి ఒకరు మృతి చెందగామరొకరు గాయాలు కావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాచు భవన నిర్మాణంలో ఇటీవల తరచు కార్మికులు మృత్యువాత పడుచున్నారని ముఖ్యంగా యాజమాన్యం భద్రత ప్రమాణాలు పాటించక పోవడంతో కార్మికుల రక్షణ కరువైందని, బాచుపల్లి వరుస సంఘటనలు చోటు చేసుకు ంటు న్నాయన్నారు. లేబర్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం సైతం యాజ మాన్యాల నిర్లక్ష్యంకు దోహదం చేస్తుందని తెలిపారు. వెంటనే లేబర్ అధికారులు కలగజేసుకుని కార్మిక మృతుడు కుటుంబా నికి రూ.25 లక్షల రూపాయల నష్టపరిహారం ఇప్పించ వలసిందిగా సీఐటీయూ బాచుపల్లి మండల కమిటీ డిమాండ్ చేస్తుంది. బాచుపల్లి మండలంలో జరుగుతున్న నిర్మాణాల్లో లేబర్ అధికారులు తనిఖీలు నిర్వహించి, ప్రమాదాలు అరికట్టే చర్యలు చేపట్టాలని సీఐటీయూ డిమాండ్ చేస్తుంది. ఈ సందర్భంగా యాజమాన్యంతో మాట్లాడే ప్రయత్నం చేయగా సరైన సమాధానం చెప్పకుండా అక్కడ నుంచి పారిపోయారు. కావున యజమాని బి.బాబురావు పై క్రిమినల్ చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సీఐటీయూ డిమాండ్ చేస్తుంది. కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో బాచుపల్లి మండల నాయకులు యాదగిరి ప్రవీణ్ సతీష్ శంకర్ ఉన్నారు.

స్వామి వివేకనంద స్మారక వేడుకలు



నవతెలంగాణ-బాలానగర్

స్వామి వివేకనంద స్మారక వేడుకలు ట్వింకల్ స్టార్స్ స్కూల్, ప్రశాంతో నగర్ కూకట్‌పల్లి, హైదరాబాద్ స్వామి వివేకనందుని వర్ధంతి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. వారి సూక్తులు, మంచి మాటలు స్మరించుకొని వారికి గౌరవార్ధంగా పూల మాలలు సమర్పించుకున్నారు. ఈ కార్యక మంలో ట్వింకల్ స్టారు విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రశాంత నగర్ కాలనీ వాసులు స్కూల్ కర్సపాండెంట్ శ్రీమతి విజయలక్ష్మి గౌతుల్, డైరెక్టర్ డా: గోకుల్ కుమార్ పాల్గొన్నారు.

కోలన్ హన్మంత్ రెడ్డిని కలిసిన చిరు వ్యాపారులు



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌కు చెందిన చిరు వ్యాపారుల దుకాణాలను అధికారులు ఎత్తివేసిన నేపథ్యంలో గురువారం వారు కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్ రెడ్డిని కలిసి వారి సమస్యలు వివరించారు. దీనికి కొలన్ హనుమంత రెడ్డి వెంటనే సానుకూలంగా స్పందించి పై అధికారులకు ఫోన్ చేసి వారి సమస్యలకు పరిపరిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

అల్లూరిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

విద్యార్థులు, యువత అల్లూరి సీతారామరాజును స్ఫూర్తిగా తీసుకోవాలని అవినీతి, అరాచక, అత్యాచార, అక్రమాల నిర్మూలనకు నడుం కట్టాలని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సుభాష్ నగర్ డివిజన్ అల్లూరి సీతా రాజు నగర్‌లో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ ...భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యం లేని సమయంలో దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఎందరో పోరాట యోధులలో అగ్రగణ్యుడు అల్లూరి అన్నారు. ఈ నేల నాది, ఈ భూమి నాది అని పోరాడి.. స్వాతంత్ర పోరాట స్ఫూర్తి తీసుకుని వచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు. స్వాతంత్రం నా జన్మ హక్కు అని ఆచరణలో చూపిన వ్యక్తి అల్లూరి అన్నారు. అతివాదం ఉండాలని సాయుధ పోరాట చైతన్యం తీసుకుని, ప్రాత స్మరణీయుడు అల్లూరి అన్నారు. అల్లూరి తెగువ పోరాట పటిమ నుంచి యువత స్ఫూర్తి పొందాలని పిలుపు నిచ్చారు. అల్లూరి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి క్షత్రియ సేవా సమితి జాయింట్ సెక్రటరీ ప్రదీప్ వర్మ, నర్సింహా రావు, భిక్షపతి, గణేష్, సంతోష్, శ్రీకంత్, మనోజ్ వర్మ, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

వంగవీటి మోహన రంగా సేవలు మరువలేనివి

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కీర్తిశేషులు వంగవీటి మోహన రంగా సేవలు మరువలేని మని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి గాజులరామారం ఉషోదయ యు.ఎం.సి.సి.చౌరస్తాలో కాపు సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాపుల అభివృద్ధి కొరకు రంగా చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు,వంగవీటి రంగ అభిమానులు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మానుకొండ సూర్యావతి వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

మానుకొండ సూర్యావతి వర్ధంతి సందర్భంగా ఈసీఎల్ కమలానగర్ జిల్లా ఆఫీసులో వారికి నివాళ్లర్పింఆచరు. ఐద్వా మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఏం వినోద, జిల్లా నాయకులు ఎ.శారద మాట్లాడుతూ మానుకొండ సూర్యావతి ఐద్వా జాతీయ రాష్ట్ర నాయకురాలుగా పనిచేశారు అలు పెరుగని పోరాటాలు ఎనలేని కృషి చేసినట్టు తెలిపారు. మహిళల సమస్యలకు పరిష్కారాలు చేసేంతవరకు తెలుగు రాష్ట్రాలలో మారుమూల ప్రాంతాలలో కృషి చేశారన్నారు. స్వాతంత్ర పోరాట సమరయోధురాలగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని కీలక పాత్ర పోషిం చారని తెలిపారు. ఆమె ఆశయాలను కర్తవ్యాలను నెరవేరుస్తా మన్నారు. కార్యక్రమంలో కాప్రా సర్కిల్ కార్యదర్శి సపియ సుల్తానా ,జిల్లా శ్రామిక మహిళా నాయకులు ఎన్ సబిత, కె శోభ, కె శ్రీలత, ఎండీ గౌస్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆలయ ప్రాంగణాల్లో మౌలిక వసతులు కల్పించాలని జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ డీసీ రమేష్‌కు కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ వినతి పత్రం అందజేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదయాలకు ప్రతిరూపమైన బోనాల జాతర, మూసాపేట డివిజన్ పరిధిలో మూసాపేట్, మోతినగర్ ప్రాంతాల్లో ఈ నెల ఆఖరి వారంలో బోనాల జాతర జరగనున్న సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడారు. ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత గురించి, అలాగే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా చిత్తారమ్మ తల్లి జాతరకు హనుమాన్ చౌక్ నుంచి చిత్తారమ్మ దేవాలయం వరకు రోడ్డు కిరువైపులా, తాత్కాలిక విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. అవసరం ఉన్న దేవాలయాల వద్ద చిప్స్, డస్ట్ వేయించాలని కోరుతూ, అలాగే వేలాదిమంది భక్తులు తరలి వస్తారని దానిని దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్ర.స్వామి, మూసాపేట్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.


మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం



- బీజేపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్.మల్లారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సమస్త మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం అని బీజేపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్.మల్లారెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్ పరిధిలో కేంద్ర, రాష్ట్ర పార్టీల పిలుపు మేరకు జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి నుంచి జయంతి వరకు జరపవలసిన కార్యక్రమంలో భాగంగా గురువారం యండమూరి లేఅవుట్ కాలనీలో బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ జెకె.శేఖర్ యాదవ్,స్థానిక కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరితోపాటు బీజేపీ శ్రేణులు, కాలనీ వాసులతో కలిసి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని డివిజన్లోని ప్రతి ఇంట్లో మీకు ఇష్టమైన వారి పేరుపై ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ నేత, రాష్ట్ర యువమోర్చా మీడియా కన్వీనర్ రేవతి రెడ్డి, జిల్లా నాయకులు బక్కా శంకర్ రెడ్డి, గరిగే శేఖర్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి శ్రీనివాస్ రావు, డివిజన్ కోశాధికారి బాలకృష్ణ, ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, గురువారం కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్‌ని కలిసి శాలువాతో సత్కరించారు. నవతెలంగాణ-దుండిగల్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | జులై 05, 2024 | www.navatelangana.com

రేపటి నుంచి పీజీ ప్రవేశ పరీక్షలు

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న కామన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్ష ఈ నెల 6 నుంచి 16 వరకు నిర్వహించనున్నారు. 8 యూనివర్సిటీల్లో 45 కోర్సుల్లో ఉన్న 45 వేల సీట్లకు గాను ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. నిత్యం 3 సెషన్ల వారిగా ఉదయం 9 నుంచి 11 గంటల వరకు , మధ్యాహ్నం 1 నుంచి 2-30 వరకు , సాయంత్రం 4-30 నుంచి 6 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను కనీసం గంటన్నర ముందే అనుమతించనున్నట్టు కన్వీనర్ ప్రో.ఐనవోలు పాండురంగ రెడ్డి చెప్పారు. అభ్యర్థులు కనీసం అరగంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. కెమిస్ట్రీ విభాగనికి 5,800, కామర్స్ విభాగానికి 5,500 మంది అత్యధికంగా దరఖాస్తులు చేసుకున్నారని చెప్పారు. 37 సెంటర్లలో 73, 566 విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.

యువతకు వివేకానంద స్ఫూర్తి ప్రదాత

- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ



భారతీయ ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటి చెప్పిన గురువు, మహా మేధావి స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. తన ఉపన్యాసాలతో జగతిని జాగృతం చేసిన మహా మేధావి, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా తార్నాక డివిజన్‌లోని లాలాపేట్ వారి విగ్రహానికి డిప్యూటీ మేయర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.



గార్బేజ్ వల్నరబుల్ పాయింట్‌లను తొలగించాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో

గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ (జీవీపీ)ల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ నగరంలోని పలు ప్రాంతాల్లో శానిటేషన్‌పై ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కూకట్ పల్లి, మూసాపేట్ భరత్ నగర్, రైతు బజార్ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీ చేశారు. వీధుల లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ఎప్పటి కప్పుడు చెత్త లేకుండా శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. పలు జోనల్ కమిషనర్లు కూడా వారి ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్, ఎల్ బి నగర్, సికింద్రాబాద్ జోనల్ కమీషనర్ లు అనురాగ్ జయంతి, హేమంత్ కేశవ్ పాటిల్, రవి కిరణ్ శానిటేషన్ పై ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ఢిల్లీలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ జూబ్లీహిల్స్ అసెంబ్లీ సీనియర్ నాయకులు బరి గల జ్ఞానేశ్వర్, పులి రామ్, బడుగు సతీష్, ఫనీల్ కుమార్, విష్ణు తదితరులు. నవతెలంగాణ-జూబ్లీహిల్స్

స్టాండింగ్ కమిటీలో వివిధ అంశాలకు ఆమోదం

- కల్నల్ సంతోష్ బాబు కుటుంబానికి బంజారాహిల్స్‌లో స్థలం కేటాయింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో



స్టాండింగ్ కమిటీ సమావేశంలో 8 అంశాలతోపాటు ఒక టేబుల్ ఐటమ్‌కు సభ్యులు ఆమోదం తెలిపారు. 2020 ఇండో చైనా యుద్ధంలో అమరుడైన కల్నల్ సంతోష్ బాబు కుటుంబానికి బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14 లోని 711 చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తూ స్టాండింగ్ కమిటీ తీర్మానం చేసింది. గురువారం నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి అధ్యక్షతన 3వ స్టాండింగ్ కమిటీ సమావేశం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన 8 అంశాల్లో ఎక్కువగా రోడ్లు, జంక్షన్ల అభివృద్ధికి సంబంధించి ఆమోదం తెలిపినట్టు వివరించారు. జీహెచ్ఎంసీలో పలువురు ఉన్నతాధికారుల మార్పులు జరిగినందున కొత్తగా వచ్చిన అధికారులకు కార్పొరేటర్లు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ ఆమ్రపాలి కాట, స్టాండింగ్ కమిటీ సభ్యులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మహమ్మద్ ఖాదీర్, పొడవు అర్చన, మహమ్మద్ నజీర్ ఉద్దీన్, గౌస్ ఉద్దీన్ మహమ్మద్, మన్నె కవితా రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, ఆవుల రవీందర్ రెడ్డి, చింతల విజయ్ శాంతి, కంది శైలజ, అధికారులు ఈఎన్‌సీ జియా ఉద్దీన్, ప్రాజెక్టు సీఈ దేవానంద్, సీఈ కోటేశ్వర రావు, అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్, శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీతా రాధిక, యాదగిరి రావు, సునంద రాణి, సిసిపి రాజేంద్ర ప్రసాద్ నాయక్, చీఫ్ ఎంటమాలజీ డా. రాంబాబు, చీఫ్ వెటర్నరి డాక్టర్ అబ్దుల్ వకీల్, శానిటేషన్, లేక్స్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన అంశాలు

- జీఐఎస్ ఆధారిత సర్వే అమలు మరియు ప్రాపర్టీస్, యుటిలిటీల మ్యాపింగ్ కోసం (Neo Geo Info Technologies Pvt Ltd) ఏజెన్సీకి అదనపు రెండు సంవత్సరాల అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్, నిర్వహణ ఖర్చు వినియోగ అనుమతి కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేయుటకు కమిటీ ఆమోదం తెలిపింది.

- పైప్ లైన్ రోడ్ నుండి కుత్బుల్లాపూర్ మెయిన్ రోడ్ వయా వెన్నెల గడ్డ చెరువు వరకు ప్రతిపాదిత 18 మీటర్లు, 9 మీటర్ల రోడ్డు వెడల్పు, పైప్ లైన్ రోడ్డు నుండి గజానన్ ఎన్ క్లేవ్ వరకు 18 రోడ్డు వెడల్పుకు, వెన్నల గడ్డ చెరువు కట్ట నుండి గోదావరి హెూమ్స్, గాయత్రీ నగర్ వరకు ప్రతిపాదిత 12 మీటర్ల రోడ్డు వెడల్పు నకు ప్రభావితమవుతున్న 105 ఆస్తులను ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ లో ఆర్.డీ.పీలను చేరుస్తూ ప్రభుత్వానికి పంపేందుకు కమిటీ ఆమోదించింది.

- కిషన్‌బాగ్ జంక్షన్, ఇండియానా హెూటల్ నుండి రోడ్ నెం.9, చింతల్ మెట్ మీదుగా పిల్లర్ నెంబర్ 202 వరకు ప్రతిపాదిత 30 మీటర్ల రోడ్డు వెడల్పునకు ప్రభావితమయ్యే 418 ఆస్తుల సేకరణకు, ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్ రోడ్డు వెడల్పు 24 మీటర్ల నుండి 30 మీటర్లకు పెంచుటకు ఆమోదం కొరకు ప్రభుత్వానికి సిఫార్సు చేయడానికి కమిటీ ఆమోదం తెలిపింది.

- బార్కాస్ డివిజన్ మజీద్-ఇ-నూర్ ఇస్మాయిల్ నగర్ నుండి బిస్మిల్లా కిరాణా స్టోర్, అహ్మద్ నగర్, బండ్లగూడ వరకు ప్రతిపాదిత 18 మీటర్ల రోడ్డు వెడల్పు నకు ప్రభావితమయ్యే 153 ఆస్తులను మాస్టర్ ప్లాన్‌లో చేర్చి ఆమోదం కోసం ప్రభుత్వానికి పంపేందుకు కమిటీ ఆమోదం తెలిపింది

- చాదర్‌ఘాట్ వద్ద మూసీ నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం జైలు గార్డెన్ నుండి శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వరకు ప్రతిపాదిత 12.4 మీటర్లు, 21 మీటర్లు, 36 మీటర్ల రోడ్డు వెడల్పు కోసం ప్రతిపాదిత 21మీటర్ల వంతెన నిర్మాణంలో ప్రభావితమయ్యే 35 ఆస్తుల సేకరణకు, రోడ్డు వెడల్పు పెంచడానికి మరియు మాస్టర్ ప్లాన్‌లో అలైన్‌మెంట్‌ను మార్చడానికి ఆమోదం కొరకు ప్రభుత్వానికి సిఫార్సు చేయుటకు కమిటీ ఆమోదం.

- ఉప్పర్‌పల్లి పీవీఆర్ ఎక్స్‌ప్రెస్ హైవే పిల్లర్ నెంబర్ 178 నుండి సన్‌రైజ్ కాలనీ ధాని రెసిడెన్సీ, సన్‌రైజ్ వ్యాలీ వరకు ప్రతిపాదిత 12 మీటర్ల రోడ్డు వెడల్పు కోసం ప్రభావితమయ్యే 67 ఆస్తుల సేకరణకు మాస్టర్ ప్లాన్‌లో చేర్చి ప్రభుత్వ ఆమోదం కోసం పంపేందుకు కమిటీ ఆమోదించారు.

- రివైజ్డ్ సి.ఎస్.ఆర్ ప్రతిపాదనలతో జంతు సంరక్షణ కేంద్రం నిర్మాణ పనులను మెస్సర్స్ రాంకీ ఫౌండేషన్ వారికి సి.ఎస్.ఆర్ కింద సొంత నిధులతో చేపట్టి, 'ఎన్‌జీఓ ఆల్ ఫర్ యానిమల్స్ ఫౌండేషన్' హైదరాబాద్‌కు ప్రతిపాదించిన కావాల్సిన వైద్య సదుపాయాలను కల్పించి స్వాధీనం చేసేందుకు 25 సంవత్సరాల కాలానికి లీజు ఇవ్వడానికి ప్రభుత్వానికి అనుమతి కొరకు సిఫార్సు చేయుటకు కమిటీ ఆమోదం లభించింది.

- ఎస్ఆర్‌డీపీ పథకం కింద మేజర్ రోడ్ డెవలప్‌మెంట్ అప్‌గ్రేడేషన్ లో భాగంగా 60 అడుగుల వెడల్పుతో జోహ్రా బీ దర్గా జంక్షన్ అభివృద్ధి మరియు విస్తరణకు రూ.4. 50 కోట్ల ఖర్చు చేసిన మొత్తానికి స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలుపుతూ, కార్పొరేషన్ జీహెచ్ఎంసీ అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ అండ్ ర్యాటిఫికేషన్ కు కమిటీ ఆమోదం తెలిపింది.

- 2020 ఇండో చైనా యుద్ధంలో అమరుడైన కల్నల్ సంతోష్ బాబు భార్య సంతోషికి బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 14 లోని 711 చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తూ స్టాండింగ్ కమిటీ తీర్మానం చేసింది.

బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

నవతెలంగాణ-ఓయూ



జంట నగరాల్లో బోనాలు వేడుకలు ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం ఏర్పాట్లు జరపాలని, అన్ని విభాగాలు సమన్వయంగా ఏర్పాట్లు జరపాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన చిలకలగూడలోని చారిత్రాత్మక కట్టమైసమ్మ దేవాలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు బోనాలు పనులను ప్రారంభించారు. తన వ్యక్తిగత విరాళంగా రూ.7 లక్షలను అందించి, కొత్త రంగులను ఏర్పాటు చేసి పనులను పద్మారావు గౌడ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తమ ప్రభుత్వ హయాంలోనే బోనాలు వేడుకలు ఘనంగా నిర్వహించే ఆనవాయితీని ప్రారంభించామని తెలిపారు. ఆలయాలకు నిధులను అందించే పద్ధతిని ప్రవేశపెట్టమని చెప్పారు. కట్ట మైసమ్మ ఆలయాన్ని అభివద్ధి చేశామని, రూ.40 లక్షలను వినియోగించి ఆలయానికి అదనపు స్థలాన్ని సమకుర్చమని తెలిపారు. నగరంలోనే అత్యధిక నిధులు బోనాలు వేడుకలకు కట్ట మైసమ్మ ఆలయానికి లభించేలా ఏర్పాట్లు జరిపామన్నారు. ఆలయం లో ఈ నెల 28, 29 వ తేదిల్లో జరిగే బోనాలు వేడుకలను ఘనంగా జరువుకోనేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు జరుపుకోవాలని, భక్తులకు అన్ని సదుపాయాలు సూచించారు. కార్పొరేటర్ సామల హేమ, ఆలయం చైర్మెన్ గుంటి కష్ణ, కార్యనిర్వహణాధికారి మహేందర్, నేతలు రాజ సుందర్, మహేందర్, సాయి యాదవ్, దేవేందర్, ఆలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు, నేతలు పాల్గొన్నారు.

7న ఓయూలో ఎమ్మార్పీఎస్ రజతోత్సవాలు

నవతెలంగాణ-ఓయూ

ఈ నెల 7న ఓయూలో ఎమ్మార్పీఎస్ రజతోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీలో గురువారం ఎమ్మార్పీఎస్ కరపత్రంను కన్వీనర్ రాజేష్ మాదిగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 1994లో జులై 7న ప్రకాశం జిల్లాలో ప్రారంభమైందని తెలిపారు. 30 సంవత్సరాలుగా మాదిగల కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమం చేస్తున్నదన్నారు. ఈ మేరకు ఈ నెల 7న రవీంద్రభారతిలో రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆధ్వర్యంలో మాదిగల రజతోత్సవాలు జరుపుతున్నామని.. విజయవంతం చేయాలని కోరారు. ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రాజేష్ మాదిగ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మాదిగలకు రిజర్వేషన్ ఇస్తా అంటూ మోసం చేస్తున్నదన్నారు. మాదిగ ఓటుతో గెలిచిన బీజేపీ గుండెల్లో డప్పుదరువు వేసేలా మాదిగ జాతి అంతా కదలి రజోత్సవాల సభ ను విజయవంతం చేయడానికై పల్లె పల్లె నుంచి తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, దిలీప్, సాయి, నవీన్ పాల్గొన్నారు.

బల్కంపేట ఎల్లమ్మ కల్యాణానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-బేగంపేట్



ఈ నెల 9న జరగనున్న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కల్యాణానికి హాజరుకావాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు నిర్వహకులు ఆహ్వానం అందజేశారు. గురువారం ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఈఓ అంజనీ దేవిలు వెస్ట్ మారేడ్ పల్లిలో ఎమ్మెల్యే నివాసంలో తలసానిని కలిసి ఆహ్వన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి ప్రసాదాలను అందజేశారు. వారి వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, ఆలయ కమిటీ సభ్యులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ తదితరులు ఉన్నారు.

6న బల్కంపేట ఆలయాన్ని సందర్శించనున్న ఎమ్మెల్యే

ఈ నెల 6న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించనున్నట్టు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం నేపథ్యంలో దేవాదాయ, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, ఎలెక్ట్రికల్, ఆర్ అండ్ బీ, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు తదితర శాఖలకు చెందిన అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లపై పర్యవేక్షించనున్నట్టు చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి సంవత్సరం అమ్మవారి కళ్యాణాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామని, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా అమ్మవారి కళ్యాణాన్ని వీక్షించేందుకు వచ్చే లక్షలాది మంది భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా అన్ని శాఖల ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా అక్కడికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టే నిర్వహకులకు కూడా అవసరమైన అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించేలా చర్యలు చేపడతామని చెప్పారు.



పి.జె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ డివిజన్ కూరగాయాల మార్కెట్‌లోని ప్రభుత్వ నిషాల్క్ ప్రభాత్ ఉన్నత పాఠశాలలో, అంతకుముందు ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ (వాసవి సేవా కేంద్రం)లో కార్పొరేటర్, పి.జే.ఆర్ ఫౌండేషన్ చైర్మెన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి పవన్‌తో కలిసి గురువారం విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో విద్యాసంస్థల బంద్ విజయవంతం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ, అన్ని విద్యార్థి సంఘాల ఒకరోజు విద్యాలయాల బంద్ పిలుపు కార్యక్రమం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో విజయవంతమైంది. స్వచ్ఛందంగా బంద్‌ను పాటించి సహకరించిన రహమత్ నగర్, బోరబండ డివిజన్‌లలోని ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు, ప్రభుత్వ విద్యాసంస్థల హెచ్ఎంలకు ఎస్ఎఫ్ఐ, సీపీఐ(ఎం) ధన్యవాదాలు తెలుపుకుంటుందని నాయకులు తెలిపారు. మొత్తం 12 డిమాండ్లతో కూడిన కరపత్రాలు పంచుతూ అవి వెంటనే పరిష్కరించాలని, గురువారం ఒక్కరోజు విద్యాలయాల సమ్మె జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జోన్ కార్యదర్శి సునీల్, పవర్ మనోజ్, వెంకట్, దయ, జిల్లా కమిటీ మెంబర్ కవిత ,సచిన్, అంజి, కేశవులు, డీవైఎఫ్ఐ నాయకులు కష్ణ పాల్గొన్నారు. సీపీఐ(ఎం) నాయకులు టి. సాయి శేష గిరి రావు పాల్గొని విద్యార్థి సంఘాలకు సహకరించారు. 12 డిమాండ్లను నెరవేర్చే వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని విద్యార్థి సంఘాల నాయకులు, సీపీఐ(ఎం) నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

'ఆ ఐదు మండలాలు తెలంగాణకు ఇవ్వాలి'



నవతెలంగాణ-ఓయూ

ఆంధ్రాలో కలిపిన ఐదు మండలాలు తెలంగాణకు ఇవ్వాలని జనరల్ విద్యార్థుల జాయింట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ కోరారు. ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో ఐదు పంచాయతీల అంశాలపై గడ్డం శ్రీరామ్ ఓయూలో గురు వారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఐదు పంచాయతీల సమస్యను ముందుగా విద్యార్థి జేఏసీ రాష్ట్ర స్థాయి నుంచి దేశ స్థాయికి తీసుకు వెళ్లిందన్నారు. అనేక సార్లు చల్లగుల్ల నాగేశ్వరరావు, ఎట పాక భాస్కర్, ఆవులూరి సత్యనారాయణ గుండాల, కన్న య్య గూడెం సవీన్‌లతో ఐదు పంచాయతీల గురించి అనేక కార్యక్రమాలు చేసి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులను డీసీసీ అధ్య క్షుడు పోడెం వీరయ్య ద్వారా కలిసి ఐదు పంచాయతీల సమస్యను నాడు పార్లమెంట్‌లో ప్రస్తావించమని అడిగినట్టు చెప్పారు. పోడెం వీరయ్య సహాయంతో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిందని తెలిపారు. అలాగే చంద్రబాబు నాయుడు భద్రాచలానికి వచ్చినప్పుడు ఇటీవల ఎన్నికల ముందు విద్యార్థి ఓయూ జేఏసీ ఐదు పంచాయతీలు భౌగోళికంగా తెలంగాణలో ఉండి పాలనరీత్యా ఆంధ్ర చేత పరిపాలిస్తున్నారని.. ఐదు పంచాయతీల వారు ఆంధ్రకు వెళ్లాలన్నా తెలంగాణ దాటాలని తెలంగాణ వారు తెలంగాణలోకి వెళ్ళాలి అన్న ఐదు పంచాయతీలు దాటాలని కాబట్టి విభజన సమయంలో జరిగిన సాంకేతిక సమస్య (భద్రాచలం ముంపు మండలాలన్నీ ఆంధ్రకు పునర్విభజన అనే కేంద్ర ప్రభుత్వ చట్టం ద్వారా జరిగినవి)ను అర్థం చేసుకోవాలన్నారు. భద్రాచలంలోనే ఉండి భద్రాచల పట్టణంలోనే అంతర్భాగంగా ఉన్న ఐదు పంచాయతీలు కూడా ముంపు మండలాలతో మొత్తం ఆంధ్రకి అన్న కేంద్ర ప్రభుత్వ చట్టం కారణంగా ఇవి ఆంధ్రకు వెళ్లాయన్నారు. ఈ మేరకు చంద్రబాబుకు భద్రాచలం వచ్చినప్పుడు చెప్పగా తమ ప్రభుత్వం వచ్చినంక పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారని తెలిపారు. కావున 11 సంవత్సరాలుగా జీవత్సవంలా బతుకుతున్న ఐదు పంచాయతీ ప్రజలను తెలంగాణలో కలపాలని కోరారు. ఈ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమస్యను పరిష్కరించాలని ఓయూ విద్యార్థి జేఏసీ అభ్యర్థించింది. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం నేపథ్యంలో సమావేశం వద్దకు ఐదు పంచాయతీ ప్రజలు రావాలని ఓయూ జేఏసీ పిలుపునిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ ఓయూ కన్వీనర్ నరేందర్, చల్లా శ్యాం ,చల్లా చంటి, గోపి ప్రశాంత్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా ప్రయివేటు యూనివర్సిటీలు కట్టబెట్టారు

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

నవ తెలంగాణ-ఓయూ



గత ప్రభుత్వం రాజకీయ పలుకుబడి గల నాయకులకు పైరవీ కారులకు ఇష్టానుసారంగా ప్రయివేటు యూనివర్సిటీలను కట్టబెట్టారని వాటిపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరుతూ ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి, కార్యదర్శి శ్రీ రాం వెంకటేశ్ కు వినతిపత్రం సమర్పించినట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ. గత ప్రభుత్వం ఇండ్ల స్థలాల కింద నమోదైన భూములకు,వివాదంలో ఉన్నవాటికి కూడా అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. రాజ్యాంగ బద్ధంగా ఉండాల్సిన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయకుండా ప్రయివేటు యూనివర్సిటీ లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. అవసరమైతే ప్రయివేటు యూనివర్సిటీలో చట్టం చేసైన సరే ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.

మాదిగ శక్తి అధ్యక్షుడిగా ప్రశాంత్ బాబు

నవతెలంగాణ-కంటోన్మెంట్



బాలం రాయి దళిత నాయకుడు సముద్రాల ప్రశాంత్ బాబు కంటోన్మెంట్ మాదిగ శక్తి అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు మాదిగ శక్తి రాష్ట్ర వ్యవస్థాప అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్నీ గురువారం ప్రశాంత్ బాబుకు నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ బాబు మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో దళితుల సమస్యలు పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఆ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు చెప్పారు.

కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా విజయం సాధించి నేటికీ నెల రోజులు కావస్తున్న సందర్భంగా గురువారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ కుటుంబ సమేతంగా కొల్హాపూర్‌లోని మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు .అమ్మ వారి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి మహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడు ఉండాలని, కంటోన్మెంట్ ప్రజలు ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా,ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు



నవతెలంగాణ-బేగంపేట్

పద్మారావు నగర్ నూతన అధ్యక్షుడిగా బాల్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతనంగా ఎన్నికైన పద్మారావు నగర్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు గురువారం వెస్ట్ మారేడ్ పల్లిలోనిఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మారావు నగర్ పార్క్‌ను ఎవరూ ఊహించని రీతిలో అభివద్ధి చేశామని తెలిపారు. నూతన అధ్యక్షుడు బాల్ రెడ్డి, ఇతర కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. పార్క్ అభివద్ధి, సౌకర్యాల కల్పన విషయంలో తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఇప్పటికే పార్క్‌లో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ఎంతో సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు పార్క్‌కు వచ్చే వారికి కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఏమైనా ఉంటే అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నూతన కమిటీ ప్రధాన కార్యదర్శి లా యక్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, శ్రీనివాస్, సలహా దారులు కృష్ణారావు, జీకే. రావు, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



గుండె సంబంధిత వ్యాధుల చికిత్స కోసం సుభాష్ నగర్‌కు చెందిన నూర్జకు రూ. ఒక లక్ష 20 వేల ఎల్ఓసి చెక్కును గురువారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కార్యాలయంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బేగంపేట్

బోనాల పండుగను విజయవంతం చేయండి

- ఆదం సంతోష్

నవతెలంగాణ-ఓయూ



చిలకలగూడ కట్టమైసమ్మ దేవాలయంలో ఈ నెల 28, 29 తేదీల్లో జరగనున్న అమ్మవారి బోనాల పండుగను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్ కుమార్ అన్నారు. బోనాల పండుగను పురస్కరించుకొని గురువా రం ఆలయంలో బోనాల జాతర ఏర్పాటపై జీహెచ్ఎంసీ, జలమం డలి, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు, ఆలయ కమిటీ ప్రతిని ధులు సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆదం సంతోష్ కుమార్ హాజరై అమ్మవారి బోనాల జాతర పండుగ సందర్భంగా అధికారులంతా తమ శాఖ పరమైన ఏర్పాట్లను పక్కాగా చెప్పట్టాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ చైర్మెన్ గుంటి కృష్ణ, ఈఓ మహేందర్, డీజీఎం వై. కృష్ణ, ఇన్‌స్పెక్టర్ అనుదీప్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నగరానికి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు రాక

- ఘన స్వాగతం పలికేందుకు టీడీపీ శ్రేణుల కసరత్తు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు టీడీపీ నాయకులు సిద్ధమయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్ గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో నగర నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అరవింద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా శుక్రవారం సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు వస్తున్న చంద్రబాబు నాయుడుకు ఘనంగా స్వాగతం పలికి, బేగంపేట నుండి జూబ్లీహిల్స్‌లోని వారి నివాసం వరకు ఊరేగింపుగా వెళ్తామన్నారు. 40 ఏండ్ల సుదీర్ఘమైన రాజకీయ చరిత్రలో ఏమచ్చ లేని నాయకుడు చంద్రబాబు నాయుడని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర రాజకీయాల్లోనే గాక జాతీయ రాజకీయాల్లో సైతం చంద్రబాబుకు ప్రత్యేక గుర్తింపుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన చేసిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో ఇప్పటికీ నిలిచి ఉన్నాయన్నారు. హైదరాబాద్ నగరానికి చంద్రబాబు నాయుడికి ఉన్న ప్రత్యేకమైన అనుబంధం సుదీర్ఘ కాలమైనదని తెలిపారు. ముఖ్యంత్రిగా నగరానికి వస్తున్న చంద్రబాబుకు నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, ముఖ్యంగా తెలంగాణ ప్రజలు, ఐటీ ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు పి.సాయిబాబా, ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూశాఖ ఇమేజ్ పెరిగేలా

పౌరులకు సమర్థవంతమైన సేవలు అందించాలి

వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని పౌరులకు సకాలంలో సమర్థవంతంగా రెవెన్యూ సేవలు అందించేందుకు అధికారులు పునరుత్తేజంతో పనిచేసి రెవెన్యూశాఖకు మంచి పేరు తేవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ అనుదీప్ దురిశెట్టి కోరారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారీగా తహసీల్దార్ కార్యాలయాల పనితీరును సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఆఫ్ లైన్, ఆన్‌లైన్, వాట్సప్ ప్రతి దరఖాస్తులకు ఇన్‌వార్డు చేయాలన్నారు. తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రతి దరఖాస్తు స్వీకరించిన తేదీ, పరిష్కారమైన తేదీలు నమోదు చేయాలన్నారు. రిజిస్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం చేసి సమయానికి ధృవపత్రాలను ప్రజలకు అందించాలన్నారు. ప్రజావాణి, సీఎం ప్రజావాణి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో అలస్వత్వం ప్రదర్శించవద్దన్నారు. కార్యాలయ నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. అధికారులు బాధ్యతతో, నిబద్ధతతో, పారదర్శకంగా సమర్థవంతంగా, వేగవంతంగా పనిచేసి రెవెన్యూ శాఖకు మంచి పేరు తేవాలన్నారు. గత నెల జూన్ 4వ తేదీ నుంచి ఈనెల ఈనెల 4 వరకు మీసేవ కుల, ఆదాయ, నివాస, ఈబీసీ, ఓబీసీ, ఇతర ధ్రువపత్రాల కోసం తహసిల్దారులకు 14,195 అర్జీలు రాగా.. 8,111 దరఖాస్తులను పరిష్కరించాని,. నాయబ్ తహసిల్దార్లకు 19,299 అర్జీలు రాగా.. 16,665 అర్జీలను పరిష్కరించారన్నారు. 8,697 టైంలిమిట్‌లో ఉన్న అర్జీలను త్వరలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు, వాటి రక్షణ కోసం ల్యాండ్ బ్యాంక్ యాప్ రూపొందించాలని తాసిల్దారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఏ ప్రాంతంలో ఎక్కడ ఎంత ప్రభుత్వ భూమి ఉందనే వివరాలను ల్యాండ్ బ్యాంక్ రిజిస్టర్లలలో నమోదు చేయాలని, ల్యాండ్ బ్యాంక్ రిజిస్టర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన భవనాలు వినియోగంలో లేకుంటే, ప్రభుత్వం భూములలో నిర్మాణ పనులు చేపట్టకపోతే ఆ భూములను, భవనాలను గుర్తించి తన దృష్టికి తీసుకురావాలన్నారు. తహసీల్దార్ కార్యాలయాల నిర్వహణ, సకాలంలో ధ్రువపత్రాలు అందించేలా చూసేందుకు తహసీల్దార్ కార్యాలయాలను ప్రతి వారం తనిఖీ చేసి నివేదిక అందించేందుకు నలుగురు డిప్యూటీ కలెక్టర్లను నోడల్ అధికారులుగా నియమించామన్నారు. వారు కార్యాలయాలను తనిఖీ చేసి తహసీల్దార్, సిబ్బంది పనితీరు, కార్యాలయ పరిశుభ్రత, నిర్వహణ తదితర అంశాలపై నివేదిక అందిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రోటోకాల్ విషయంలో తహసీల్దార్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ప్రాణ, ఆస్తి, నష్టం జరగకుండా ఉండేందుకు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. స్థానిక తహసీల్దార్, జీహెచ్ఎంసీ అధికారులు ఆ ప్రాంతాలను సందర్శించి ఏమైనా సమస్యలు ఉంటే అప్‌డేట్ చేయాలన్నారు. ప్రతిరోజు మండలాల వారీగా వర్షపాతం అప్‌డేట్ చేయాలని, వర్షాకాలంలో ఎంతమందికి సురక్షిత ప్రాంతాలకు తరలించిన వివరాలు, ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టర్ దృష్టికి తేవాలన్నారు. ఆర్టీఐ, లోకాయుక్త రిపోర్టులు పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి హైదరాబాద్ జిల్లాను ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచేలా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కదిరవన్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, ఆర్డీవోలు మహిపాల్, దశరథ్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్యకు కలెక్టర్ నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి నెల కొరిగిన తొలి యోధుడు దొడ్డి కొమురయ్య అని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్‌లో దొడ్డి కొమురయ్య 78 వర్ధంతి వేడుకలో కలెక్టర్ పాల్గొని ఆయన కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నిలిచినారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కదిరివన్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకట చారి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఆశన్న, డీడీఎస్సీ వెల్ఫేర్ యాదయ్య, డీపీఆర్వో కలీం, సీపీవో డాక్టర్ సురేందర్, బీసీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రంజన శ్రీవాస్తవ మృతి తెలంగాణ ఉద్యోగులకు తీరని లోటు

- టీఎన్జీవోస్ కేంద్రం సంఘం ముఖ్య నాయకులు
- నివాళులర్పించిన సుధాకర్, స్వామిగౌడ్, దేవిప్రసాద్, ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘం పూర్వ మహిళా విభాగ చైర్ పర్సన్, టీ-మాక్స్ హౌసింగ్ సొసైటీ కోశాధికారి రంజన శ్రీవాస్తవ మృతికి తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘం పూర్వ అధ్యక్షులు సుధాకర్, స్వామి గౌడ్, దేవి ప్రసాద్, ప్రస్తుత కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్), సహ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి శైలజ, హైదరాబాద్ జిల్లా కోశాధికారి జక్కుల బాలరాజ్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణయాదవ్, హైదరాబాద్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీకాంత్, హరికృష్ణ పంతులు తదితరులు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రంజన త్యాగాలను సేవలను గుర్తు తెచ్చుకొని కన్నీటి పర్యంతమయ్యారు. రంజన మృతి తెలంగాణ ఉద్యోగులకు తీరని లోటని గుర్తుచేసుకున్నారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి



నవతెలంగాణ-మేడ్చల్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భం గా మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,వైస్ చైర్మెన్ చీర్ల రమేష్,కౌన్సిలర్లు,మర్రి నర్సింహ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, ఒగ్గు శంకర్,మండల కురుమ సంఘం అధ్యక్షులు గౌర్ల ఎర్ర బీరప్ప,పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు గౌర్ల మధు,పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు నాచారం బాల మల్లేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, మేడ్చల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థుల కోసం ఇఎస్‌సీఐలో పలు కోర్సులు

- కాలేజీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థుల కోసం ఇఎస్‌సీఐలో వివిధ కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా, స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ సంబంధించిన ఒక ప్రత్యేక కౌంటర్‌ను ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య ఇనిస్టిట్యూట్ అఫ్ ఇంజనీర్స్ భవనంలో గురువారం కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జీ. రామేశ్వర్ రావు ప్రారంభించారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాలోని స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్‌లో రెండేళ్ల వ్యవధి గల పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ జనరల్ మేనేజ్ మెంట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్ మెంట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఇండస్ట్రియల్ సేఫ్టీ అండ్ ఎన్విరాన్ మెంట్ మేనేజ్ మెంట్ కోర్సుల్లో 2024-26 కోసం అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఈ కోర్సుల్లో చేరడానికి కట్టాల్సిన ఫీజ్, వసతులు తదితర వివరాలు కోసం గచ్చిబౌలిలోని కాలేజీకి వచ్చే బదులుగా ఖైరతాబాద్‌లోని ఇనిస్టిట్యూట్ అఫ్ ఇంజనీర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాలేజ్ కౌంటర్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ జనరల్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో మార్కెటింగ్, ఫైనాన్స్, ఆపరేషన్స్, ఐటీ రంగాలకు సంబంధించిన స్పెషలైజేషన్స్ ఉన్నాయని, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ మేనేజ్ మెంట్స్ విభాగంలో సివిల్, ట్రాన్స్ పోర్టేషన్, పవర్, టెలి కమ్యూనికేషన్స్, ఐటీ స్పెషలై జేషన్స్ ఉండగా, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఇండస్ట్రియల్ సేఫ్టీ అండ్ ఎన్విరాన్ మెంట్ మేనేజ్ మెంట్ కోర్సులో సేఫ్టీ మేనేజ్ మెంట్ కు సంబంధించిన చాలా స్పెషలై జేషన్స్ ఉన్నాయని డైరెక్టర్ రామేశ్వర్ రావు తెలిపారు. ఈ కౌంటర్ రెండు నెలలపాటు అందుబాటులో ఉంటుందని, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరడానికి అర్హత ఉంటుందన్నారు. అలాగే, జియోగ్రాఫికల్ ఇన్ఫర్ మేషన్ సిస్టమ్‌లో ఆరు వారాల వ్యవధి గల సర్టిఫికేషన్ కోర్సు నిర్వహిస్తున్నామని, ఒక ఏడాది వ్యవధి గల పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికేషన్ కోర్సులు కూడా సైబర్ సెక్యూరిటీ మరియు ఆర్బిట్రేషన్‌కు సంబంధించి ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును దష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న ఈ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. జగన్ మోహన్ రెడ్డి, ఫ్యాకల్టీ అలిగ రాజు, కిషన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలేజ్ బ్రోచర్ విడుదల చేశారు.

ప్రభుత్వ భూములు రక్షించుకుందాం

- ఎంసీపీఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రభుత్వ భూములు రక్షించుకుందామని ఎంసీపీఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ పిలుపునిచ్చారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీయల్‌యఫ్ ఆధ్వర్యంలో వనం సుధాకర్ అధ్యక్షతన దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా భూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా యంసీపీఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ హాజరై దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేడు భూ రక్షణ చేసుకోవా లని మరోసారి భూ పోరాటాలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో వ్యవసాయ భూములు లేని ప్రజలు పట్టణాలకు వలసలు వచ్చి అడ్డకూలీలుగా, ఆటో కార్మికులుగా ఇతర అసంఘటిత రంగంలో శ్రమ దోపిడికి గురవుతూ వ్యయ ప్రయాసలకోర్చి జీవిస్తున్నారని దానికి కారణం వారి చేతుల్లో భూమి లేకుండా ఉండటమే కారణమన్నారు. ఈరోజు భూమి అనేది ఆత్మగౌరవంతో కూడిందని ఆ లాంటి భూమి కొద్ది మంది దోపిడీ దారుల చేతుల్లో బందిగా మారిందన్నారు. వ్యవసాయ భూమియే కాకుండా నివాస స్థలాలు లేకుండా రాష్ట్రంలో లక్షలాది మంది ప్రజలు కిరాయి ఇండ్లల్లో నివసిస్తున్నారన్నారు. రాజ్యాంగంలో కల్పించిన కనీస భూమి, ఇండ్ల సమస్య 75 సంవత్సరాల స్వాతంత్ర్య దేశంలో సమస్యగానే ఉండటం శోచనీయమన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలుతో పాటు, వ్యవసాయ యోగ్యమైన భూములు లేని పేద ప్రజలకు ప్రభుత్వం గుర్తించి భూ పంపిణీ చేయాలని ఆత్మగౌరవం కోసమే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని తిరిగి ఆ పోరాటాలు జరిగితే, ఉత్పన్నం అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం లే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

బీఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మెన్ నల్లా సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూ సమస్యలు పరి ష్కారం చేయకుండా కార్పోరేట్ పెట్టుబడి దారులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, ఫామ్ హౌస్ ల పేరుతో ప్రభుత్వం భూము లు అన్ని కబ్జాకు గురైనట్లు ధరణిలో లొసుగులు ఉన్నాయని తెలిపారు. సవరించి హక్కు దారులకు రక్షణ కల్పిస్తామని నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 7నెలలైన వ్యవసాయ భూములు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని దీనికి బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు కూడా దోపిడీ వర్గాల కొమ్ము కాస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోందని ఇప్పటికైనా భూమి లేని వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని వారికి భూములు పంచాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సమస్యలపై పోరాడుతున్న బీ ఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్‌పై తప్పుడు కేసును పెట్ట డానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర సదస్సు భూ సమ స్యపై 12 డిమాండ్లతో కూడిన తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి తీర్మానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని అమలు చేయలే ఎడల రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సదస్సులు నిర్వహించి ఆందోళన నిర్వహించాలని సదస్సు అభిప్రాయపడిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్లు దండి వెంకట్, కే.పర్వతాలు, నూనె వెంకటస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు సైదయ్య, వసుకుల సైదమ్మ, ధనలక్ష్మి, మాధవి,ఆనంద్, ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, బీఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు వసుకుల మట్టయ్య, కుంభం సుకన్య, నరా ప్రతాప్, వంగల రాగసుధ,మారోజు సునీల్,పోతుగంటి కాశి,వి. తుకారం నాయక్ మరియు గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్, గాదే మల్లేష్,గడ్డం నాగార్జున,అంగడి పుష్ప, జబ్బర్ నాయక్, కర్రోల శ్రీనివాస్, మేత్రి రాజశేఖర్, మాస్ సావిత్రి, ఈ దశరథ్ నాయక్,జి శివాని, ఎం. చందర్, అనిత పాల్గొన్నారు.



నాయీ బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు,టీచర్స్ కాలనీ జనరల్ సెక్రటరీ నవీన్ నాయీ అనారోగ్యంతో ఒక ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. ఈ మేరకు కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ వెళ్లి పరామర్శించి, డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నవతెలంగాణ-కాప్రా



స్వామి వివేకానంద 122 వ వర్థంతి సందర్భంగా కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుషాయిగూడ వివేకానంద పార్క్‌లోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి, పసగట్ల చక్రపాణి గౌడ్, చల్లా ప్రభాకర్, పంజాల బాబు గౌడ్, తాళ్ల ఆనంద్ గౌడ్, చిత్తుల కిషోర్ గౌడ్, చల్లా వెంకటేష్, వెంకటేశ్వర్లు, గణేష్, దయానంద్,జనార్దన్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కాప్రా

సాయుధ పోరాటంలో అమరవీరుడు దొడ్డి కొమురయ్య



- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన మొదటి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అనిసీపీఐ(ఎం) సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతిని సీపీఐ(ఎం) కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ కాప్రా సర్కిల్ కమిటీ కార్యదర్శి జి. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ కడివెండి గ్రామంలో ఆంధ్ర మహాసభను ఏర్పాటు చేసి రజాకార్లకు వ్యతిరేకం గాను జమీందారులకు వ్యతిరేకంగాను పోరాటం సాగిస్తున్న దొడ్డి కొమరయ్యను చూసి తట్టుకోలేక దురుద్దేశంతో ఉన్న విసునూర్ రామచంద్రా రెడ్డి తన ప్రయివేటు సైన్యం రజాకారులతో 1946 జూలై 4 కొమరయ్య ను హత్య చేయించా రన్నారు. ఈ దొడ్డి కొమరయ్య మరణమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్పూర్తిని ఇచ్చిందని తెలిపారు. ఆయన స్పూర్తిగా మనం ఈరోజు ప్రజాపోరాటాల నిర్వహిస్తే అదే ఆయనకు నిజమైన నివాళి అన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలి..

జవహర్ నగర్: సాయుధ పోరాట ఉద్యమంలో అమరుడైన దొడ్డి కొమురయ్య ఆశయాలకు అనుగుణంగా నేటి యువత నడుచుకోవాలని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి మంగ యాకయ్య అన్నారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్మిక నగర్ లో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. మంగ యాకయ్య కురుమ మాట్లాడుతూ యువత దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొడేపాక మహేందర్, శీను, రాజు, కమలాకర్, సత్యనారా యణ, కుల సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చలో పార్లమెంట్ నిర్వహిస్తాం

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్
- విద్యాసంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ-ఘట్కేసర్

విద్యాసంస్థల బంద్ మాత్రమే కాదు అవసర మైతే చలో పార్లమెంట్ ముట్టడి నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్, ఎన్ఎస్ యూఐ జిల్లా కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఘట్కేసర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్ఎఫ్ఐ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించి నరేంద్ర మోడీ ఫోటో దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన పేపర్



లీకేజీపై, అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించి నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్‌టీఏను రద్దు చేయాలన్నారు. నీట్ పరీక్షలో పేపర్ లీక్ అవకతవకలు జరిగాయని దేశమంతా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యాన్ని మరవక ముందే ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన యూజీసీ- ఎన్ఏటీ పరీక్షను రద్దు చేస్తున్నట్టు ప్రకటించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడాడమేనన్నారు. నీట్ పరీక్ష లో మొత్తం 23 లక్షల 33 వేల 297 మంది, యుజీసి-ఎన్ఏటీ పరీక్షలో మొత్తం 11 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారని, యూజీసీ- ఎన్ఏటీ రద్దు చేయడం... నీట్ అవకతవకలను మరిపించడం కోసమేననే అనుమానాలు కలుగుతు న్నాయని ఆరోపించారు. నీట్, యూజీసీ-ఎన్ఏటీ పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జ్ చేత న్యాయ విచారణ జరిపించాలని, పరీక్ష కుంభకోణానికి బాధ్యత వహిస్తూ వెంటనే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చైర్మెన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని, కేంద్ర పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల నుంచి ఇప్పటివరకు విద్యార్థి సంఘాల నేతల అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, యూనివర్సిటీలలో స్వేచ్ఛ వక్రీకరణ ప్రజాస్వామ్యం అణిచివేత చర్యలు ఆపాలన్నారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులు లేరని పాఠశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, మనోజ్, శ్రీను, శ్రీకాంత్, ప్రసాద్,కార్తీక్,వినోద్ నాయక్ చింటూ, దేవేందర్, ప్రశాంత్ తదితరులుపాల్గొన్నారు.

కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-మల్కాజిగిరి

సీబీఎస్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ(ఎం) నేరేడ్‌మెట్ డివిజన్ కార్యదర్శి బంగారు నర్సింగ రావు కోరారు. సీబీఎస్ కాలనీలో గురువారం సీపీఐ(ఎం) బృందం పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా పార్టీ నేరేడ్‌మెట్ డివిజన్ కార్యదర్శి బంగారు నర్సింగ రావు మాట్లాడుతూ సీబీఎస్ కాలనీ (2బీహెచ్‌కే) ఏర్పడి ఇరవై ఏండ్లు గడిచినా కనీసం వాడుకోవడానికి బోర్ నీళ్లుగాని, మంచినీటిసౌకర్యం లేకపోవడం బాధాకరం అన్నారు. పేదలు నివాసం ఉంటున్న బస్తీలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత మున్సిపల్ అధికారులు గాని వాటర్ వర్క్స్ అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాలనీలో 13 బ్లాక్‌లు ఉండగా ఒక్కొక్క బ్లాక్‌లో 40 కుటుంబాల నివాసం ఉంటున్నాయన్నారు.. ప్రజల సౌకర్యార్థం ప్రతి ఒక్క బ్లాక్‌లో బోర్ వేసి వాటర్ సౌకర్యం కల్పించాలన్నారు. అయితే స్థానికులు మౌలిక సదుపాయాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని... నీటి సౌకర్యం లేక కనీసం కాలకత్యాలు కూడా



తీర్చుకోలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు మహిళలు వద్ధులు నాన్న అవస్థలు, ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చంద్రబాబు నాయుడు కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి సంబంధిత అధికారుల ఆఫీసులను, ప్రజాప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎర్రోళ్ల సుమిత్ర, సీఐటీయూ నాయకులు కే. నాగరాజు, కె.ఎల్లయ్య, నరసింహ, ఉమేష్, నాగరాజు, కాలనీ వాసీలు నవనీత, అంజమ్మ, లక్ష్మి, రజిత పాల్గొన్నారు.

తాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజకవర్గంలో గల మౌలాలి డివిజన్ పరిధిలోని పిల్లి నర్సింగ్ రావు కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆ కాలనీ వాసులు డిమాండ్ చేశారు. గురువారం ఆ కాలనీ వాసులు జలమండలి జీఎం అశోక్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో దాదాపు 300 కుటుంబాలు ఉన్నాయన్నారు. అయ్యితే ఈ పేదల బస్తీలో నాలుగు గల్లీలలో ఎత్తుమీద ఉన్న ఇండ్లకు మంచినీళ్ల పైకి ఎక్కడంలేదని తెలిపారు. తాగునీరు రాకపోవడం వల్ల దాదాపు 60 కుటుంబాలకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఎత్తు ప్రాంతానికి నీరు సరఫరా కావాలంటే గేట్ వాల్ ఏర్పాటు చేయాలని, అప్పుడే ప్రెజర్ పెరిగి పైకి నీటి సరఫరా అయ్యే అవకాశం ఉంటుందన్నారు. 6 నెలలుగా కాలనీకి సక్రమంగా తాగునీరు సరఫరా చేయడం లేదని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. తక్కువ నీటి ప్రెజర్‌తో మాత్రమే నీరు వదులుతున్నారని, ఈ విషయంపై వాటర్‌మెన్‌ను అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వాపోయారు. తమ కాలనీకి గేట్ వాల్ ఏర్పాటు చేసి సక్రమంగా నీరు సరఫరా చేయాలని జీఎంను కోరామన్నారు. స్పందించిన జీఎం అశోక్ తగిన చర్యలు తీసుకుని సక్రమంగా నీరు సరఫరా చేయిస్తామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మౌలాలి డివిజన్ కార్యదర్శి పి మంగ, బస్తీ వాసులు లక్ష్మి పుష్ప, పద్మావతి, మల్లేష్, హైమా, ఎస్ రమేష్, యాదగిరి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

మాజీ ఎంపీటీసీ గడ్డం మహేష్ హత్య కేసులో ప్రధాన కుట్రదారుల నుండి పోలీసులు పెద్ద మొత్తంలో లంచాలు తీసుకొని వారిని కేసు నుండి తప్పించి కేసును నీరుగార్చే ప్రయత్నాలు చేశారని మహేష్ తల్లి మైసమ్మ సోదరుడు గడ్డం విఠల్, కుటుంబ సభ్యులు ఆరోపిం చారు. దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఘట్కేసర్ పట్టణం అంబేద్కర్ నగర్ లోని వారి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లా డారు. తమ సోదరుడు తప్పిపోయాడని జూన్ 21న పిర్యాదు చేసినప్పటి నుంచి పోలీసుల తీరు అనుమాన స్పదంగా ఉందని, తమను తప్పుదోవ పట్టించే విధంగా పోలీసులు వ్యవహరించారని తెలిపారు. తమ సోదరుడు మహేష్‌ను హత్య చేశారని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకునేంత వరకు తమకు విషయం చెప్పకుండా పోలీసులు గోప్యత పాటించారన్నారు. నిందితులను కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకొని పూర్తి స్థాయి విచారణ చేసి వివరాలు వెల్లడిస్తామని చెప్పిన పోలీసులు ఎందుకు వివరాలు తెలియపర్చలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్లాట్ వివాదంలో మహేష్‌కు కోర్టు నుండి అనుకూలమై ఆదేశాలు రావడంతో పాటు రాజకీయ ఎదుగుదలను జీర్ణించుకోలేక కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్ ప్రధాన కుట్రదారుడిగా ఉండి హత్య చేయించారని, ఇట్టి విషయమై తదనంతరం పిర్యాదులో పేర్కొన్నప్పటికీ పోలీసులు ఆ దిశగా విచారణ చేపట్ట కుండా బందోబస్తు ఏర్పాటు చేయడమేమిటని మండిపడ్డారు. తమ సోదరుడి హత్య విషయంలో పోలీ సులు తీవ్ర అన్యాయం చేశారని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఎస్టీ ఎస్సి కమిషన్‌ను, మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. ప్రధాన కుట్ర దారులకు శిక్ష పడే వరకు ఊరుకునేదే లేదని, ఎంత వరకైనా పోరాడడానికి సిద్ధమని హెచ్చరించారు.



అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా మీర్‌పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డులో గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు పూలమాల వేసి నివాళులు అర్పించారు.
నవతెలంగాణ-కాప్రా

నేడు జిల్లాలో మహా ధర్నా



- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు వినయ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు జిల్లాలో మహా ధర్నా నిర్వహించనున్నట్టు వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు వినయ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ రూ. 6000, వద్ధులు వితంతువులు, ఒంటరి మహిళలకు రూ. 4000 పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మహాధర్నా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ వికలాంగుల కాలనీ సర్కిల్ నుండి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం నిర్వహించే ధర్నాకు వికలాంగులు, వద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, భారీ ఎత్తున తరలించాలని ఎమ్మార్పీఎస్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్, వీహెచ్ పి ఎస్, నాయకులు కలిసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర శ్రీను, కష్ణ నాయక్, రోజా రాణి, సుగుణ, నర్సింహ, చంద్రయ్య, శ్రీశైలం, సావిత్రి, పవన్, నిజాముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్

నవతెలంగాణ-ఉప్పల్

ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా, చిల్కనగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. నూతనంగా వేసిన సీవరేజీ, మంచినీళ్ల పైప్ లైన్లతో బాగా పాడైపోయిన సీసీ రోడ్లను పర్యవేక్షించారు. అదేవిధంగా కొత్తగా వేయాల్సిన సీవరేజ్ పైప్ లైన్లను వాటర్ వర్క్స్ అధికారులకు చూపిస్తూ, ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదనితెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డివిజన్‌లో పలు కాలనీలో సీసీ కొత్త రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్



నాయకులు ఎదుల కొండల్ రెడ్డి , అశోక్ చారి, సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్ ,బాలేందర్, కుమార్, నర్సింగ్ నేత జీహెచ్ఎంసీ డిఈ నిఖిల్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్, వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఏఈ సత్యనారాయణ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ ఉన్నారు.

మేడ్చల్‌లో విద్యాసంస్థల బంద్ విజయవంతం



- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కిరణ్

నవతెలంగాణ-మేడ్చల్

కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేసి నీట్ పరీక్ష అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి రీ-ఎక్షమ్ గా నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కిరణ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్‌లో భాగంగా మేడ్చల్ మండలంలో విజయవంతమైనట్టు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజ్, అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేపట్టాలని కోరారు. నీట్ పరీక్షను మళ్ళీ నిర్వహించి ఎన్‌టీఏను రద్దు చేయాలని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్,బాల్ కిరణ్, బాబు, పవన్,లడ్డు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కాప్రాలో బంద్ విజయవంతం..

కాప్రా:కాప్రా మండల వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగింది, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాప్రా మండల అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ రావు,అరుణ్ మాట్లాడుతూ నీట్, యుజీసి-ఎన్ఏటీ పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలని, పరీక్ష కుంభకోణంకు బాధ్యత వహిస్తూ వెంటనే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చైర్మెన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని, కేంద్ర పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు .మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల నుంచి ఇప్పటివరకు విద్యార్థి సంఘా నేతల అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, యూనివర్సిటీలలో స్వేచ్ఛ వక్రీకరణ ప్రజాస్వామ్యం అణిచివేత చర్యలు ఆపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్రాలకే నిర్వహించేలా అప్పజెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, మనోజ్, శ్రీను, శ్రీకాంత్, ప్రసాద్,కార్తీక్, చింటూ,దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.



భవాని నగర్‌లో మౌలిక వసతులు కల్పించాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్‌లో నెలకొన్న మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని గురువారం భవాని నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు కలిశారు. గత కొంతకాలంగా కాలనీలో మౌలిక వసతులతో పాటు సీసీ రోడ్లు, డ్రయినేజీ ఇతర పనులు పెండింగ్‌లో ఉన్నాయని, నిధులు మంజూరు చేసి త్వరతగతిన పూర్తి చేయాలని కాలనీవాసులు ఎమ్మెల్యేను కోరారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీనిచ్చారు.

ఉప్పల్‌ను రాష్ట్రంలోనే నెంబర్ 1గా తీర్చిదిద్దాలి..



- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

నవతెలంగాణ-కాప్రా

అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ 1 నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కాప్రా మున్సిపల్ కార్యాలయంలో కాప్రా సర్కిల్ డీసీ ముకుంద్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులందరూ తమ డివిజన్‌లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, హెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు ,శ్రీనివాస్ రెడ్డి పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధే లక్ష్యం



- డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్

నవతెలంగాణ-జవహర్ నగర్

డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్‌లోని సంతోష్ నగర్ కాలనీలో కాలనీవాసుల సొంత నిధులు రూ. 5 లక్షలతో చేపట్టనున్న 130 మీటర్ల భూగర్భ డ్రయినేజీ పనులను డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ డివిజన్ లోని సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో డివిజన్‌కు మరిన్ని నిధులు తీసుకువచ్చి డివిజన్‌ను అభివద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగ శ్రీమన్నారాయణ, బాలు, రాజు, దయాకర్, నర్సింలు, డివిజన్ మహిళలు భారతి, రజిత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బస్తీలో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ బస్తీలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి గురువారం పర్యటించారు. కొన్ని ఏండ్లుగా బస్తీలో నెలకొన్న భూగర్భ డ్రయినేజీ సమస్యకు పరిష్కారం చేసినందుకు బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే బస్తీలో సీసీ రోడ్డు వేయాలని కార్పొరేటర్ దష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, పైళ్ల ప్రవీణ్, దయాకర్ రెడ్డి, చెరుకు నాగరాజు, శ్రీనివాస్, రఘు పాల్గొన్నారు.

'లాల్ దర్వాజ మహంకాళి బోనాల బ్రోచర్ విడుదల'



నవతెలంగాణ-బడంగ్‌పేట్
రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు కొలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో లాల్ దర్వాజ మహంకాళి బోనాల ఉత్సవ కమిటీ బృందం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర రెడ్డి చేతుల మీదుగా గురువారం బంజారా హిల్స్‌లోని ఆయన నివాసంలో గురువారం బోనాల ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బోనాల ఉత్సవాల కమిటీ ప్రతినిధులు విజయ కుమార్, వెంకటేశ్, శ్రీనివాస్ గుప్త, వినోద్ కుమార్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటోసాయి నగర్‌లో కార్పొరేటర్ కళ్లెం పర్యటన



నవతెలంగాణ - వనస్థలిపురం
మార్నింగ్ వాక్‌లో భాగంగా హయత్‌నగర్ డివిజన్‌లోని ఆటో సాయి నగర్‌లో గురువారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని పలు వీధుల్లో ఉన్న గుంతల రోడ్లపై వర్షాలు పడినప్పుడు గుంతల్లో నీరు నిలుస్తుందని కాలనీవాసులు తెలిపారు. దీంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి లోతట్టు ప్రాంతాలకు వర్షపు నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు శివారెడ్డి, రామ్ రెడ్డి, అభినందన్, వీరేందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

చెరువు సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలి

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్
మంత్రాల చెరువు సుందరీకరణ పనుల్లో వేగం పెంచి, త్వరగా పూర్తి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులకు సూచించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువు సుందరీకరణ పనులను గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రాల చెరువు సుందరీకరకణ పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చెరువు కట్టపై నంది విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, కట్ట వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి.. పచ్చ గడ్డితో సుందరీకరించాలన్నారు. వాకింగ్‌కు వచ్చే వాకర్స్ కూర్చోవడానికి అనువైన బెంచీలను ఏర్పాటు చేయాలన్నారు. దానితో పాటు బతుకమ్మ ఘాట్ మెట్లకి రంగులు వేయడం, కట్ట పొడువునా ఉన్నటు వంటి వాకింగ్ ట్రాక్ వెంబడి మంచి ఆహ్లాదాన్ని పంచె చెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులో మురుగు నీరు చేరకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ యం దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రశేఖర్, డీఈఈ వెంకన్న, ఏఈ శ్రీనివాసులు, మీర్ పేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, నాయకులు సిద్ధాల పద్మ అంజయ్య, బోయపల్లి శేకర్ రెడ్డి, నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.





ఎల్బీనగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - సంతోష్‌నగర్
ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట డివిజన్ పరిధిలోని మాధవ్ నగర్ కాలనీ నందు చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవ్ నగర్ కాలనీ, శ్రీనిధి కాలనీ, కర్మన్ ఘాట్ పాత గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం దాదాపు 93 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం మాధవ్ నగర్ కాలనీ నందు పనులు మొదలు పెట్టినట్లు తెలిపారు. రెండు, మూడు రోజుల్లో మిగతా కాలనీల యందు పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, సీని యర్ నాయకులు కృష్ణమాచారి, అంజిరెడ్డి, ఉమా మహేశ్వర్, సదానంద్ రెడ్డి, రవి ముదిరాజ్, కాలనీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, బెనర్జీ, సత్తయ్య, శేఖర్ రెడ్డి, వసంత, మల్లేష్ గౌడ్, బొంబాయి, రాజాశేఖర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి



- కమిషనర్ ఆమ్రపాలి కాట

నవతెలంగాణ-సిటీబ్యూరో
జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట జోనల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం తన ఛాంబర్‌లో జోనల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జోనల్ కమిషనర్‌లతో పాటు డిప్యూటీ కమిషనర్లు కూడా తమ తమ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి నివేదికతో పాటు సంబంధిత ఫోటోలు కూడా పంపించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఒక్కొక్క అంశంపై ప్రజలకు వివరించడమే కాకుండా మీడియాలో కూడా అట్టి విషయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని అవసరమనుకుంటే అందుకు ఐఈసి కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని ఆదేశించారు. సంబంధిత ఎంటమాలజి సిబ్బంది ఇంటింటికీ వెళ్లి దోమల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి శుక్రవారం డ్రై డే గా ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నెల కేటాయించిన టాక్స్ వసూళ్లు చేయాలని, టాక్స్ వసూలు చేసిన శాతం ప్రకారం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. శానిటేషన్, సి అండ్ డి పై కూడా అధికారులు దృష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, రవి కుమార్, ఉపేందర్ రెడ్డి, పంకజ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రమాదేవి

నవతెలంగాణ - బడంగ్‌పేట్
కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రమాదేవి అన్నారు. ఈ మేరకు గురువారం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ మహిళా మోర్చా నాయకురాళ్ళతో కలిసి ఆమె బాలాపూర్ మండల తహసీల్దార్ మాధవి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో మహిళలకు నెలకు రూ.2500, కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా నవవధూవరులకు తులం బంగారం, వృద్ధ మహిళలకు, ఒంటరి మహిళలకు రూ.4000 పింఛన్, చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు, 200 యూనిట్లు ఇంటి విద్యుత్ బిల్లులు మాఫీ, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం.. హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఏ నిబంధన లేకుండా పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ధర్నాలు, ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఇందిరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు నివేదిత, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిలక్ష్మి, జిల్లా కార్యదర్శులు కావ్య, శ్వేత, జిల్లా అధికార ప్రతినిధి లతాశ్రీ, జిల్లా నాయకురాలు శ్రీలత, అనిత, కార్పొరేషన్ నాయకురాలు కావ్య, పద్మజ, సంగీత, మీనాక్షి, నాగమణి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కేటగిరిల వారీగా వేతనాలు అమలు చేయాలి



సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్

నవతెలంగాణ - సంతోష్‌నగర్
రాంకీ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు కేటగిరిల వారీగా వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం. శ్రావణ్ కుమార్ అన్నారు. సీఐటీయూ హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో బండ్లగూడలో ఉన్న డంపింగ్ యార్డ్‌లో రాంకీ సంస్థలో పని చేస్తున్న కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంకీ సంస్థలో పని చేస్తున్న కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థ యాజమాన్యం మాత్రం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు రూ.26 వేలు వరకు పెంచాలని డిమాండ్ చేశారు. అత్యవసర పనులు ఉన్న పరిస్థితుల్లో పనికి హాజరు కాలేని కార్మికులను తొలగించడం వంటి చర్యలకు పునుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలను సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. సీఐటీయూ నిరంతరం కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ చాంద్రాయణగుట్ట కార్యదర్శ కిషన్, కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'6,7న సంగారెడ్డిలో పీడీఎస్‌యూ జనరల్ కౌన్సిల్ సమావేశం'

నవతెలంగాణ - ఎల్బీనగర్
ఈ నెల 6, 7న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు రియాజ్ కోరారు. ఎల్బీనగర్ ఎస్సీ బాలుర కాలేజీ హాస్టల్ ఆవరణలో గురువారం రాష్ట్ర కమిటీ రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కౌన్సిల్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎండగడుతూ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించబోతున్నాం అని తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం విద్యను కాషాయికరణ చేసి మూఢ నమ్మకాలను పెంచి పోషించే నూతన జాతీయ విద్యా విధానాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. మనువాద భావజాలాన్ని బలవంతంగా విద్యార్థుల మెదళ్ల లో రుద్దుతున్నారని విమర్శించారు. ఈ ప్రయత్నాలను



అడ్డుకోవడంలో పీడీఎస్‌యూ విద్యార్థులు కలిసి పోరాటాలు చేయాలని కోరారు. ఈ కౌన్సిల్ కు ముందు బహిరంగ సభ ఉంటుందన్నారు. ఇందులో ప్రొఫెసర్ హరగోపాల్ , పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య, సీపీఐ(ఎం) ఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె గోవర్ధన్, అశోక్ కుమార్ టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. పోస్టర్ ఆవిష్కరణలో నాయకులు, నరేష్, శంకర్, ప్రకాష్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తనిఖీల్లో గంజాయి పట్టివేత

- 27 కిలోల గంజాయి, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం
- పోలీసుల అదుపులో నలుగురు
- నిందితుల్లో ఒకరు మైనర్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్
పోలీసుల తనిఖీల్లో భాగంగా 27 కిలోల గంజాయి పట్టుబడింది. నలుగురిని అదుపులోకి తీసుకున్న ఘటన అబ్దుల్లాపూర్ మెంట్ పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తనిఖీల్లో భాగంగా పెద్ద అంబర్‌పేట ఓఆర్ఆర్ వద్ద అనుమానస్పదంగా ఉన్న ఓడి 10 ఆర్ 1966 వాహనాన్ని(కారు) తనిఖీ చేయగా.. అందులో 36 ప్యాకెట్లలో 27 కిలోల గంజాయి పట్టుబడింది. గంజాయితో పాటు నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. అందులో ముగ్గురు మేజర్లు కాగా ఒకరు మైనర్ ఉన్నాడు. ఒడిస్సా రాష్ట్రం, మల్కన్ గిరి జిల్లా భక్త పాలెం గ్రామానికి చెందిన బలరాం దాలి వృత్తిరీత్యా చేపల వ్యాపారి, ఒడిస్సా రాష్ట్రం, దాబిల్ జిల్లా, మల్కన్ గిరి ధాన గ్రామానికి చెందిన రాజు కపుష్య విద్యార్థి, మల్కన్‌గిరి జిల్లా, పోస్ట్ చెందిన విజయ్ హాల్దర్ విద్యార్థి కాగా ఇతను కారు యాజమాని కుమారుడు. వీరితో పాటు మరో మైనర్ ఉన్నాడు. ఇద్దరు మధ్యవర్తులు క్లూస్ టీం సహాయంతో పంచనామా నిర్వహించి కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పట్టుబడ్డ వారి నుంచి గంజాయితోపాటు మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా స్వామి వివేకానంద వర్ధంతి



నవతెలంగాణ - సంతోష్‌నగర్
స్వామి వివేకానంద 122వ వర్ధంతి సందర్భంగా గవర్నమెంట్ ప్రెస్ కాలనీ వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు దేవేందర్ రెడ్డి, విజయ్ కుమార్, జితేందర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నవీన్ కుమార్, బీజేపీ నాయకులు ప్రశాంత్, ముఖేష్, వెంకట రెడ్డి, విశాల్, లక్ష్మణ్, బాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మీర్ పేట్
స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ లలితా నగర్ చౌరస్తాలో కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, రాష్ట్ర బంజారా సంఘం నాయకులు దీప్ లాల్ చౌహాన్, కార్పొరేటర్లు లావణ్య సిద్దాల బీరప్ప, సిద్ధాల బీరప్ప, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల అంజయ్య, గోపి యాదవ్, సూర్వి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తాగు నీటి సమస్యను పరిష్కరించండి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం
హయత్‌నగర్ డివిజన్‌లో ఉన్న తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. హయత్ నగర్ డివిజన్‌లోని రాఘవేంద్ర కాలనీలో రెండు నెలలుగా తాగునీటి సమస్య ఉందనే విషయాన్ని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కార్పొరేటర్ వెంటనే కాలనీవాసులతో కలిసి జలమండలి జీఎం శ్రీనివాస్‌ను గురువారం ఆయన కార్యాలయంలో కలిసి సమస్యను వివరించారు. రాఘవేంద్ర కాలనీతో పాటు హయత్ నగర్ డివిజన్‌లోని పలు కాలనీలల్లో ఉన్న తాగు నీటి లో ప్రెషర్ సమస్యను పరిష్కరించాలని కోరారు. జలమండలి జీఎంను కలిసిన వారిలో రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు హరినాథ్ బాబు, చిన్న, లింగారెడ్డి, శేఖర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, కృష్ణా, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-నాగోల్
భవనం పై నుండి దూకి ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. నాగోల్ ఎస్‌హెచ్‌ఓ సుధీర్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోలు డివిజన్ పరిధిలోని బండ్లగూడలో ఉన్న రాజీవ్ సహ భావన అపార్ట్మెంట్లో నిహారిక రావు(29) నివాసం ఉంటుంది. ఆమె మానసిక ఆరోగ్య పరిస్థితి బాగు లేకపోవడంతో గురువారం ఉదయం 11గంటల ప్రాంతంలో అపార్ట్మెంట్లోని 8వ అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నాగోల్ ఎస్‌హెచ్‌ఓ సుధీర్ కృష్ణ తెలిపారు.


విద్యా సంస్థల బంద్ విజయవంతం

- నీట్ ప్రశ్నా పత్రం లీకేజీపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలి
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్
నీట్ ప్రశ్నా పత్రం లీకేజీని నిరసిస్తూ విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో విద్యా సంస్థల బందు విజయవంతం అయిందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జి శివకుమార్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో శివకుమార్ మాట్లాడుతూ.. దేశంలో 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన ఎన్‌టిఏ సంస్థను వెంటనే రద్దు చేసి, నీట్ పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఇంత పెద్ద నీట్ స్కాం జరిగితే కేంద్ర విద్యా శాఖ మంత్రి, ప్రధాన మంత్రి గానీ స్పందించకపోవడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నీట్ పరీక్షలు రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని తెలిపారు. పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ, ప్రణయ్, సాయి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -సంతోష్ నగర్



నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త విద్యాలయాలను బంద్ చేయాలని వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు, కాంగ్రెస్, టీజేఎస్ పిలుపులో భాగంగా హైదరాబాద్ కమిటీల ఆధ్వర్యంలో సైదాబాద్ మండల పరిధిలోని అన్ని విద్యాలయాలను గురువారం బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఫ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ చైతన్య, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్



దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై నిరసనగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ ఏరియాలో బడంగ్‌పేట, మీర్‌పేటలలో విద్యా సంస్థల బంద్ విజయవంతమైందని ప్రగతిశీల యువజన సంఘం బాలాపూర్ ఏరియా ప్రధాన కార్యదర్శి కొల్లూర్ భీమేష్, నాయకులు జి. మహేష్, కే. నరేందర్, పి. నరసింహ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు ఎం.చరణ్, డి. అరవింద్ మీర్ పేట్, అఖిల్, సోమేశ్ వివిధ విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మీర్ పేట్



నీట్ ప్రశ్నా పత్రం లీకేజీని నిరసిస్తూ విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మీర్‌పేట్ ఏరియాలో బంద్ విజయవంతం అయిందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మస్కు చరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దాసరి అరవింద్, దినేష్, అఖిల్, కిరణ్, చరణ్, సుమంత్, అఖిల్ పాల్గొన్నారు.

'రోశయ్యను స్మరించుకోవడం అందరి బాధ్యత'



నవతెలంగాణ -నాగోల్
ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం రోశయ్యను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. రోశయ్య జయంతి సందర్భంగా బల్కంపేటలోని వారి నివాసంలో రోశయ్య కుమారుడు కొణిజేటి శివ సుబ్బారావు, రోశయ్య సతీమణి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఉప్పల శ్రీనివాస్ గుప్త పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి
మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా చైతన్యపురిలోని వైశ్య వికాస వేదిక ప్రధాన కార్యాలయంలో చైర్మెన్ డాక్టర్ కాచం సత్యనారాయణ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో టీపీసీసీ అధికార ప్రతినిధి మొగుళ్ళ రాజిరెడ్డి, టీపీసీసీ సేవా దళ్ స్టేట్ సెక్రటరీ కొదుమూరి దయాకర్ రావు, డా.యర్రమాద కృష్ణారెడ్డి, కూర రమేష్, గజవెల్లి గురుమూర్తి, కాసం ఏకసాయి, ఇరుగు శ్రీధర్, ఏలే మహేష్ నేత, దుమ్మా జి నవీన్ కుమార్, శివ, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



'సీఐపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి'

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న దళిత అధికారి శ్రీరాముల శ్రీనివాస్ పై సీఐ జితేందర్ రెడ్డి చెప్పలేని విధంగా వ్యక్తిగత జీవితంలోకి వెళ్లి అతన్ని అనేక సార్లు బ్లాక్ మెయిల్ చేసి చివరకు శ్రీనివాస్ తనకు తానే ఆత్మహత్య చేసుకునే విధంగా చిత్రవధ చేసిన సీఐ జితేందర్ రెడ్డిపై, అతనికి సహకరించిన సహోద్యోగులపై మానవ హక్కుల ఉల్లంఘన కింద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, వారిని తమ ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒక సర్వీస్ లో ఉన్న పోలీస్ అధికారిని వేధించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, ఎస్ఐ శ్రీనివాస్ ఆరోగ్యంపై పోలీస్ డిపార్టుమెంట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఆయనను కాపాడాలని కోరారు.

'ప్రాణత్యాగం చేసిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన తొలి అమరవీరుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని నిజాం కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ బి.బీమా అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా గురువారం నిజాం కళాశాలలో బీసీ సెల్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బి.బీమా మాట్లాడుతూ నాటి భూస్వామ్య, దొరల పాలన ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడి దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం సాయుధ పోరాటంలో ఎందరికో స్ఫూర్తినిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల వైస్-ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఉపేందర్ రెడ్డి, బీసీ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ఈఓసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ దీకొండ తిరుపతి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానికసంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 54 శాతానికి పెంచాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య
- కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్)కు వినతి పత్రం



నవతెలంగాణ-ముషీరాబాద్

పంచాయతీరాజ్, స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను జనాభా ప్రకారం 50 శాతంకు పెంచాలని ఈ మేరకు రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యకులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లాలన్ సింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. 2012లో సుప్రీం కోర్టు, 2018లో దాదాపు అన్ని రాష్ట్రాల హైకోర్టులు బీసీ రిజర్వేషన్‌లు తగ్గించాలని తీర్పు చెప్పినందుకు అది అధిగమించడానికి శాశ్వత పరిష్కారం రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు వివిధ హైకోర్టు న్యాయ వ్యవస్థ ప్రతి సందర్భంలో బీసీల విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా తీర్పులు ఇస్తుందని బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్దత లేనందువలననే కోర్టులు పదే, పదే జోక్యం చేసుకుంటున్నాయి. అందుకు గాను కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టి బీసీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెట్టి విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 50 శాతం సీలింగ్ విద్య, ఉద్యోగాలకే పరిమితం, రాజకీయ రిజర్వేషన్లకు ఇది వర్తించదు. విద్యా, ఉద్యోగాలలో, మెరిట్- ప్రతిభ దెబ్బతినరాదనే కారణంతో 50 శాతం సీలింగ్ విధించడంలో కొంత శాస్త్రీయమైన, హేతుబద్ధమైన కారణం ఉందని తెలిపారు. ఈ ప్రతినిధి వర్గంలో బీసీ నాయకులు నీలం వెంకటేష్, భూపేష్ సాగర్, అర్జున్ సింగ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లుల వసూళ్లను అదానీ కంపెనీకి అప్పగించే ఆలోచన విరమించుకోవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్



నవతెలంగాణ-ధూల్ పేట్

హైదరాబాద్ సౌత్ విద్యుత్ పంపిణీ, బిల్లుల వసూళ్లను అదానీ కంపెనీకి అప్పగించే ఆలోచన విరమించుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ పార్టీ సౌత్ జిల్లా కమిటీ సమావేశం సంతోష్ నగర్ లోని జిల్లా కార్యాలయంలో పి.నాగేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. హైదరాబాద్ సౌత్ పరిధిలో విద్యుత్తు నష్టాలు ఎక్కువగా ఉన్నాయని, బిల్లులు సరిగా వసూలు అవ్వడం లేదనే పేరుతో వసూళ్లకు అదానీ కంపెనీకి అప్పగించనున్నట్లు తెలుస్తోందన్నారు. నష్టాల పేరుతో ప్రయివేట్ సంస్థలకి విద్యుత్తు పంపిణీని, బిల్లుల వసూళ్లను అప్పగించాలనే ప్రభుత్వ కుట్రలని ఖండిస్తున్నామన్నారు. ప్రైవేటీకరణ ఆలోచన వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సౌత్ జిల్లా పరిధిలో విద్యుత్తు డిస్ట్రిబ్యూషన్, బిల్లుల వసూళ్లను ప్రయివేట్ కంపెనీకి అప్పగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, దానికి నష్టాలు అనే సాకును చూపిస్తుందని విమర్శించారు. అధికారులు సరియైన పర్యవేక్షణ చేయకుండా, లైన్ల మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు సరిగా నిర్వహించకుండా సమస్యలను దీర్ఘకాలికంగా పెండింగ్‌లో పెడుతూ, నిర్వహణ లోపాలను సరి చేయకుండా ప్రయివేట్ వారికి అప్పగిస్తామని చెప్పడం బాధ్యతా రహితమన్నారు. తద్వారా ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పించుకోవాలని చూస్తున్నదన్నారు. గతంలో అధికారులు పర్యవేక్షణ పెంచి విద్యుత్ నష్టాలను 30 శాతాని కంటే కనిష్టానికి తీసుకువచ్చారని, అదే రకంగా ఇప్పుడు అధికారులు దృష్టి సారిస్తే సమస్యలన్నీ పరిష్కారమై, విద్యుత్తు బిల్లుల వసూళు పెరిగి నష్టాలు తగ్గుతాయన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలందరినీ సమీకరించి ఉద్యమించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన చెప్పారు. నష్టాల పేరుతో ఇప్పుడు హైదరాబాద్ సౌత్‌లో ప్రారంభిస్తున్న ప్రైవేటీకరణ విధానాలు, రేపు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు ఇప్పుడే విద్యుత్ ప్రైవేటీకరణను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.విఠల్, ఎం మీనా, ఎల్.కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

షిఫ్టింగ్ స్కూళ్లను జనరల్ చేస్తాం..

- హైదరాబాద్ డీఈఓ రోహిణి



నవతెలంగాణ-ధూల్‌పేట్

బండ్లగుడ మండల పరిధిలోని షిఫ్టింగ్ పద్ధతిలో కొనసాగుతున్న ప్రభుత్వ స్కూళ్లను జనరల్ చేస్తామని హైదరాబాద్ డీఈఓ(విద్యాశాఖ అధికారి) రోహిణి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు, యూనిఫాం లు, వర్క్ బుక్ లను విద్యార్థులు అందించిన విధానాన్ని మండల ఐఓఎస్ - 1 లక్ష్మణ్ సింగ్, ఐఓఎస్ - 2 దశరథ్‌లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ 100శాతం పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, ప్రైమరీ విద్యార్థుల వర్క్ బుక్‌లను అందించామని, అడ్మిషన్ వచ్చాయని ఐఓఎస్ లు తెలిపారు. మండల పరిధిలోని చత్రి మెట్‌లో కొనసాగుతున్న ఫైనల్ బజార్ షిఫ్టింగ్ స్కూళ్లను సందర్శించారు. అక్కడ నిర్మించబడి నూతన స్కూల్ భవనాన్ని, జరుగుతున్న పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు బోధనలు అందించేసుకు కావలసిన చర్యలు తీసుకున్నామన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం లు, ప్రైమరీ విద్యార్థుల వర్క్ బుక్‌లను అందించామన్నారు. నిర్లక్ష్యం చేయకూడని సుచంచారు. స్కూల్ భవనాలు సరిపోక ఉదయం ప్రైమరీ, మధ్యాహ్నం హై స్కూల్ షిఫ్టింగ్ పద్ధతిలో కొనసాగుతున్న స్కూళ్లను త్వరలో జనరల్‌గా కొనసాగిస్తామన్నారు. ఈది బజార్, మైసారం బాయ్స్ స్కూళ్లను త్వరలో జనరల్ పద్ధతిలో కొనసాగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులకు స్కూళ్ళలో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.

వాటర్ వర్క్స్ అధికారి ఆఫీస్ గోడకు వినతిపత్రం



నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

పాతబస్తీలోని పలు ప్రాంతాలలో గత 15 సంవత్సరాల నుంచి బస్తీవాసులు వర్షాకాలం వచ్చిందంటే వర్షపు నీరుతో సతమతమవుతున్నారని, వర్షపు నీటి సమస్య పరిష్కారానికీ వినతి పత్రం అందించడానికి బస్తీ వాసులతో కలిసి హైదరాబాద్ బీజేవైఎం నాయకుడు శివ చంద్రగిరి గురువారం వాటర్ వర్క్స్ ఆఫీస్‌కు మధ్యాహ్నం వెళ్లాడు. అప్పటికి డీఆర్‌డీఓ వాటర్ వర్క్స్ అధికారి లేని పక్షాన ఆ వినతి పత్రాన్ని ఆఫీసు వద్ద గోడకు అంటించి వెనుతిరిగారు. ఇంతకుముందు కూడా ఎన్నిసార్లు వెళ్లిన వాటర్ వర్క్స్ అధికారులు అందుబాటులో ఉండటం లేదన్నారు. అంతే కాకుండా పాతబస్తీ చత్రీనాక, శివగంగా, నగర్ ఉప్పుగూడ, గౌలిపుర, నరహరి నగర్, లలితాబాగ్ భయ్యాలాల్ నగర్, రక్షాపురం పలు ప్రాంతాల లో వర్షం వచ్చిందంటే రోడ్లు చిన్నపాటి కాల్వలుగా ప్రవహిస్తాయని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిండిపోతుందని ఇండ్లలోకి నీళ్లు వస్తాయని ఇలాంటి సమస్యలకి పరిష్కార మార్గమే లేదా.. ఎవరిని అడగాలో తెలియక విసిగిపోతు న్నామని బస్తీ వాసులు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ 3 సభ్యులు నర్సింగ్, హనుమంత, అనిత, ప్రమోద్, శివచంద్రగిరి బస్తీ వసూలు పాల్గొన్నారు

డ్రయినేజీ సమస్య పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో డ్రయినేజీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి కృషి చేస్తామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ మోతిలాల్ నెహ్రూ బస్తీలో డ్రయినేజీ పైప్ లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ రచన శ్రీ తో కలిసి ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో డ్రయినేజీ సమస్య తీవ్రంగా ఉందన్నారు. సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారానికి దశల వారిగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శిథిలా వ్యవస్థలో ఉన్న డ్రయినేజీ పైప్ లైన్ స్థానాలలో నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సత్వరమే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, కవాడిగూడ డివిజన్ కార్యదర్శి సాయి కృష్ణ, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు రామచందర్, ప్రభాకర్, రాజేష్, వల్లాల రవి, మధు, శ్రీకాంత్, శివ, ప్రకాష్, ప్రసాద్, మాధవి, రూప, మంజుల, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పోరాటమే దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

- సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

గ్రామీణ పెత్తందార్ల ఆధిపత్యంపై పోరాడటమే దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి అని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి వినయ్ కుమార్ అన్నారు. గురువారం దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పెత్తందార్లు భూమిపై ఆధిపత్యం చెలాయిస్తూ.. రాజకీయాల మీద సంపద మీద పట్టు సాధించి అధికారం చెలాయిస్తున్నారన్నారు. సకల సంపదల సృష్టి కర్తలైన వెనుకబడిన తరగతులు వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 77 ఏండ్లు గడుస్తున్నా కులగణన ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ చేతివృత్తులకు ఆధునీక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి పరిశ్రమలను ఏర్పాటు చేయాలని అప్పుడే దొడ్డికొమురయ్య నిజమైన నివాళి అన్నారు. టీపీఎస్‌కే అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేతి వృత్తులు సంక్షేమ పథకాల పేరుతో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "మగ్గం నడవాలి -నేతన్న బతకాలి" పోరు యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం.శ్రావణ్ కుమార్



నవతెలంగాణ-ధూల్‌పేట్

డంపింగ్ యార్డ్‌లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం.శ్రావణ్ కుమార్ అన్నారు. సీఐటీయూ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో బండ్లగూడలో ఉన్న డంపింగ్ యార్డ్‌లో రాంకి సంస్థలో పని చేస్తున్న కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని డంపింగ్ యార్డ్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రాంకి సంస్థలో పని చేస్తున్న కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటు పని చేస్తున్నారన్నారు. సంస్థ యాజమాన్యం మాత్రం వారి సమస్యలను పట్టించుకోకుండా చూసిచూడన్నట్టు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగు ణంగా కనీస వేతనాలు రూ.26వేల వరకు పెంచాల న్నారు. కేటగిరీల వారీగా వేతనాలు అమలు చేయాలని కోరారు. కార్మికులు అత్యవసర పనులు ఉన్న పరిస్థితిలో పనికి హాజరు కాలేని కార్మికులను తొలగించడం వంటి చర్యలకు పునుకోవడం హేయమైనదన్నారు. ఇలాంటి చర్య లను సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కార్మికులను తొలగించడం వంటి విధానాలు వెంటనే మానుకోవాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, సెలవులు వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. సీఐటీయూ నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తోందని యాజమ్యానికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ చాంద్రాయణగుట్ట కార్యదర్శ కిషన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అధునాతనమైన పద్ధతుల్లో గుండె జబ్బుకు చికిత్సలు

- కేర్ హాస్పిటల్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ అధిపతి డాక్టర్ వి.సూర్యప్రకాశ్‌రావు



నవతెలంగాణ-అంబర్‌పేట:

దీర్ఘకాలిక ఒత్తిడి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఆధునిక జీవన శైలి విధానంతో గుండె వ్యాధులు ఎక్కువతున్నాయని కేర్ ఆస్పత్రి ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ అధిపతి డాక్టర్ వి.సూర్యప్రకాశ్‌రావు వివరించారు. ఇటీవల జపాన్ దేశంలో జరిగిన పేటీఓ క్లబ్ 24వ సదస్సులో ఆయన పాల్గొని గుండె జబ్బులకు, పూర్తిగా మూసుకుపోయిన నాళాలకు ఎలాంటి ఆపరేషన్ లేకుండా సీటీఓ, పీసీఎస్ చికిత్సతో నివారించడం, నయం చేయడం పై ప్రసంగించినట్టు వివరించారు. గురువారం బాగ్ అంబర్‌పేట డివిజన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుండె జబ్బులకు ఆరోటిక్ స్టెనోసిస్ చికిత్స చేసే విధానంలో టీఏవీఐ ద్వారా సమగ్ర మార్పులను టీఏవీఐలు చేస్తుందని వివరించినట్టు చెప్పారు. సాంప్రదాయ శస్త్ర చికిత్సలకు సురక్షితమైన, ప్రత్యామ్నా యన్ని దీని ద్వారా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గుండే పరిస్థితి కరోనరీ ఆర్టరీ డిసీజ్(సీఏడీ)కి అత్యంత ప్రాధాన్యత చికిత్స ఎంపిక కరోనరీ యాంజియోప్లాస్టిక్, స్టెంట్ ప్లేస్‌మెంట్ అందిస్తామని ఆయన వివరించారు. గుండె ధమని ఇరుకైన భాగానికి బెలూన్‌లో సన్నని, సౌకర్యవంతమైన ట్యూబ్ (కాథెటర్) ఉపయోగించి అత్యంత ఆధునిక విధానంతో చికిత్సలను నిర్వహించవచ్చునని సదస్సులో ఆయన చెప్పారు. బయోసోర్బబుల్ స్టెంట్ల (బిఆర్ఎస్) వాడకం అత్యానిధునిక వైద్య పరమైన చికిత్స విధానంతో నిర్వహిస్తామని సదస్సులో వివరించినట్టు ఆయన చెప్పారు. వివిధ దేశాలకు చెందిన పలువురు ప్రముఖ వైద్య నిపుణులు ఈ సదస్సులో పాల్గొని ప్రసంగించాలని ఆయన పేర్కొన్నారు.

ధనిక, పేద చూడకుండా వైద్యం అందించేవారు డాక్టర్లు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



ధనిక, పేద చూడకుండా వైద్యం అందించే వైద్యులు దేవుళ్ళతో సమానమని సామాజిక సేవకులు బోనాల శ్రీనివాస్ అన్నారు. గురువారం వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కింగ్ కోఠిలోని ప్రభుత్వ ఆయుర్వేద పాలిక్లినిక్ వైద్యులు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ రాందాస్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైద్యో నారాయణో హరి వైద్యులు దేవునితో సమానమన్నారు. ప్రాణాపాయ స్థితిలో ప్రాణాలను నిలబెట్టే వైద్యులను ఎన్నటికీ మర్చిపోవద్దన్నారు. వైద్యవృత్తి చాలా గొప్పదని అందుకే వైద్యులకు చేతులెత్తి మొక్కుతారని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే డాక్టర్స్ పునర్జన్మ ఇస్తారని, డాక్టర్లను గౌరవించుకోవడం అనేది గొప్ప అదృష్టమన్నారు.

ప్రభుత్వాస్పత్రుల కార్మికుల సమస్యలను పరిష్కరించండి

- డీఎంఈతో ఏఐటీయుసీ నేతల సమావేశం




నవతెలంగాణ-సుల్తాన్ బజార్

2022లో టెండర్ పిలిచే సమయంలో టీఎస్ఎంఎస్ఐడీసీ వాళ్లు, అప్పటి డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్మికుల వేతనాల చెల్లింపు విషయంలో సరైన అవగాహన లేకుండా టెండర్ షెడ్యూల్‌లో జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లించాలని పొందుపరిచి, అనంతరం ఆ జీవోను పక్కకు పెట్టి మరొక మారు సర్క్యులర్ విడుదల చేసి ఆ సర్క్యులర్ ప్రకారం వేతనాలు చెల్లించాలని తెలియజేయడంతో గందరగోళం ఏర్పడి కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఇప్పటికీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (రెగ్యులర్) రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌తో సమావేశమై చర్చించి విధివిధానాలపై వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. టెండర్‌లో ఎక్కువ డబ్బులు కార్మికుల వేతనాలతోనే ముడిపడి ఉన్నందున వేతనాల విషయంపై సరైన క్లారిటీ లేకుండా జీవో నెంబర్ 60 ప్రకారం అని, మరొక మారు సర్క్యులర్ ప్రకారం అని ఇలా రెండు విధాలుగా ఉండటం వలన ఆ విషయాన్ని కాంట్రాక్టర్లు తమకు అనుకూలంగా మార్చుకొని కార్మికులకు అన్యాయం చేస్తున్నార న్నారు. గురువారం డీఎంఈతో యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించి కార్మికుల జీతాల చెల్లింపు, పీఎఫ్ విషయాలపై కార్మికులకు జీవో ప్రకారం జీతాలు చెల్లించేందుకు ఇప్పుడు ఇస్తున్నటువంటి రూ.7500 నుంచి పదివేలకు పెంచాలని అప్పుడే కార్మికులకు న్యాయం జరుగు తుందని తెలియజేశారు. చట్ట ప్రకారం కార్మికులకు రావాల్సినంటువంటి పండగ సెలవులు, జాతీయ సెలవులు, ఆర్థిక సెలవులు అమలు చేయాలని వారు డీఎంఈకు వివరించారు. యూనియన్ నాయకులు 20వేల మంది ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్, శానిటేషన్ పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులు పనులు నిర్వహిస్తున్నారని, కాంట్రాక్టర్లకు తమరి ఇస్తున్నటువంటి బిల్లులలో అధిక శాతం కార్మి కుల వేతనాలతో ముడిపడి ఉందని తక్కువ శాతం మాత్రమే మెటీరియల్‌కు మౌలిక సదుపాయాలకు నిధులు అవసరమవుతున్నందున కార్మికుల వేతనాల ను సరి చేయడం ద్వారా ప్రభుత్వాసుపత్రిలో సక్రమంగా నడిచేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. అనంతరం డీఎంఈ స్పందిస్తూ.. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ విషయంపై సవిరమైనమైన రిపోర్టు అడిగారని తొందరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించేం దుకు కృషి చేస్తానని వారు యూనియన్ ప్రతినిధులకు వివరించినట్టు తెలిపారు.

వివేకానంద నగర్ బస్తీ వాసులను ఆదుకోవాలి

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం



నవతెలంగాణ-ముషీరాబాద్

శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బస్తీ వాసులతో తన కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ.. గాంధీనగర్ డివిజన్, శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసుల ఇండ్లు గత 29 జనవరి 2024వ తేదిన అక్రమంగా కూల్చివేసిన అనంతరం 7 నెలలు గడుస్తున్నా 19 ఇండ్ల పేద దళిత కుటుంబాలకు పునరావాసం కల్పించకుండా రోడ్డు పలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు పునరావాసం కల్పించకుండా వారి ఇండ్లను కూల్చివేసి తీవ్ర అన్యాయం చేశారన్నారు. వెంటనే పేదలకు ప్రభుత్వ పునరావాసం కల్పించి, వారిని ఆదుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బస్తీ వాసులు గత ఏడు నెలలుగా తినడానికి తిండి లేక ఉండడానికి ఇండ్లు లేక రోడ్ల పైన నివసిస్తున్నారని ఇంత జరుగుతున్న కనీసం అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లు కోల్పోయిన కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సౌకర్యం కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బస్తీ వాసుల విన్నపానికి స్పందించిన మంత్రి హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కలెక్టర్‌తో సమీక్షించి వెంటనే సహాయక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు ఎంబి.కృష్ణ, ఆనంద్ రావు, జ్ఞానేశ్వర్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో రూ.25 లక్షల నిధుల వ్యయంతో చేపట్టే నూతన సీసీ రోడ్డు పనులకు చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ పట్టణంలోని ప్రతి వార్డును అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు. నూతన సీసీరోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణాలతో ప్రజా రవాణా సౌకర్యాలను మెరుగుపరచామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చైర్ పర్సన్ సహకారంతో 13వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్న ట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మర్రి నర్సింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్యనారా యణ, ఉమా నగర్ కాలనీ వాసులు శ్రీరాంరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సత్తి రెడ్డి, నరసింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంపత్ రెడ్డి, పాండు, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



వారి కోసం కొంత సమయం

దేదీప్య భమిడి...
చిన్నతనం నుండి తండ్రిలోని సుగుణాలకు ప్రభావితమయ్యారు. మానసికంగా ఎదగని పిల్లల స్థితిని చూసి చలించిపోయేవారు. ఆ పిల్లల పరిస్థితులపై అధ్యయనం చేశారు. వారికి మంచి భవిష్యత్తు అందించాలని సంకల్పించారు. ఆ సంకల్పమే ఆమెను ఓ మానసికవేత్తగా, మానసిక వికలాంగ పిల్లలకు బోధకురాలిగా మార్చింది. అటువంటి పిల్లలతో నాణ్యమైన సమయం గడిపితే విజయాలు సాధిస్తారని ఎంతో నమ్మకంగా చెబుతున్న ఆమె పరిచయం ఆమె మాటల్లోనే...

మా సొంతూరు తూర్పు గోదావరి జిల్లాలోని అమలాపురం దగ్గరి ముమ్మిడివరం గ్రామం. అమ్మ లక్ష్మి, నాన్న భమిడి భాస్కర రావు. వీరికి నేను పెద్ద కూతురుని. మావారు పవన్ కుమార్. మా కూతురు శ్రీవన్య. మా నాన్న మనుషులను అర్థం చేసుకునే విధానం, ఇతరులపై చూపించే కృతజ్ఞతా భావం, అవతలి వారిని విశ్లేషించే గుణం చిన్నతనం నుండి నన్ను బాగా ఆకర్షించేవి. ఇదే నన్ను కొంత వరకు సైకాలజిస్ట్ అయ్యేలా చేశాయి. అలాగే నేను చదువుకున్న స్కూల్ పక్కనే వికలాంగుల పాఠశాల ఉండేది. అక్కడ నేను ఎక్కువగా చూసింది 'డౌన్ సిండ్రోమ్' పిల్లలని. వారు చూడడానికి ఏంతో అందంగా, ముద్దుగా, అమాయకంగా ఉండేవారు. మొదట్లో చూడగానే పలకరింపుగా నవ్వేవారు. నేను తిరిగి పలకరించేదాన్ని. రోజులు గడుస్తున్న కొద్ది వీళ్లెందుకు ఇలా ఉన్నారు? మనలాగా ఎందుకు నార్మల్‌గా లేరు? వాళ్లలో వాళ్లే ఎందుకు నవ్వు కుంటున్నారు? ఇలా ఎన్నో ప్రశ్నలు తలెత్తాయి. ఈలోపు నా స్కూల్ చదువు, కాలేజీ చదువు కూడా అయిపోయింది.

వారి గురించి తెలుసుకొని

చాలా రోజుల గ్యాప్ తర్వాత డౌన్ సిండ్రోమ్ ఉన్న ఒక బాబు కనిపించాడు. ఇలాంటి పిల్లల వివరాలు తెలుసుకోవాలనే ఆలోచన వచ్చింది.



ఇలాంటి పిల్లలకు వయసు పెరిగినా మెదడు పెరగదు, అందువల్ల వారు ఇలా ఉంటారని తెలుసుకున్నాను. వారికి ఏదైనా సహాయం చేయాలంటే దానికి సంబంధించిన కోర్సు చెయ్యాలని చెప్పారు. అప్పుడే మొదటి సారిగా బి.ధనలక్ష్మి టీచర్‌ని ఓ కాలేజీలో కలిశాను. ఆమెతో మాట్లాడుతుంటే ఓ విషయం తెలిసింది. ఆవిడ ఓ స్పెషల్ ఎడ్యుకేటర్ అని. ఆమె ద్వారా ఇటువంటి పిల్లల గురించి మరింతగా తెలిసింది. అప్పటికే నేను ఎమ్మెస్సీ సైకాలజీలో జాయిన్ అయ్యాను. అది పూర్తి చేసి ఠాకూర్ హరిప్రసాద్ ఇనిస్టిట్యూట్‌లో బి.ఎడ్ స్పెషల్ ఎడ్యుకేషన్‌లో చేరాను. ఇక్కడ నా గురువు రాజేశ్వరి దేవి. సబ్జెక్ట్‌లో ఎంత చిన్నడౌట్ వచ్చినా చక్కగా వివరించేవారు. బి.ఎడ్ తర్వాత డాక్టర్ జగదీష్ దగ్గర ఇంటర్న్‌షిప్ కోసం చేరాను. అక్కడ కూడా ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. నేను చేసిన కోర్సుల వల్ల పిల్లల్లో కొంత మంది ఎందుకిలా పుడతారు అనే నా ప్రశ్నకు సమాధానం దొరికింది.

కౌన్సెలింగ్ మొదలుపెట్టి

సంబంధించిన కోర్సులన్నీ పూర్తి చేసిన తర్వాత సాధన ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో జాయిన్ అయ్యాను. ఇంతలో కరోనా వచ్చి వర్క్ ఫ్రాం హోమ్ మొదలయ్యింది. పిల్లలకి పాఠాలు చెప్తూనే మిగిలిన సమయాన్ని టెలీ కౌన్సెలింగ్‌కు వినియోగిస్తూ చాలా మందికి కౌన్సెలింగ్ ఇచ్చాను. 'వారు కోలుకున్నాము, మాకు ధైర్యం వచ్చింది' అని తిరిగి కాల్ చేసి చెప్పినపుడు తృప్తిగా అనిపించేది. 'స్కూల్లోని కొంతమంది స్పెషల్ పిల్లలు నా దగ్గరకు వచ్చిన తర్వాత కొంత మెరుగయ్యారు' అని వారి తల్లితండ్రులు చెప్పినపుడు చేస్తున్న పనికి సాటిస్ఫాక్షన్ అనిపించేది.

ఒక్క బిడ్డనైనా తీర్చిదిద్దాలని

మొదట్లో ఈ ఉద్యోగంలో జాయిన్ అయ్యేముందు ఎన్నో ఆలోచించాల్సి వచ్చింది. చాలా మంది వద్దు అని సలహా ఇచ్చారు. కానీ పేద పిల్లలకి నేను ఈ విధంగా ఎంతో చేయొచ్చు అనే ఉద్దేశంతో ఇందులో జాయిన్ అయ్యాను. జాయిన్ అయిన తరువాత కనీసం ఒక్క బిడ్డనైనా తీర్చిదిద్దాలని అనుకున్నాను. రోజులు గడుస్తున్న కొద్దీ ఎంతో మంది తల్లిదండ్రుల నోటి నుండి 'మనసుకి ఊరట లభిస్తోంది' అనే విషయం వింటుంటే ఏదో తెలియని ఆనందం. ఇప్పుడు మరింత మంది హృదయాలను చేరుకోవాలి అనిపిస్తోంది.



మూడేండ్లు వచ్చే వరకు

నా అనుభవంలో తెలుసుకున్న విషయం ఏమిటంటే తల్లి గర్భంతో ఉన్నపుడు భార్యా, భర్తలు తీసుకోవల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల కొంత మంది పిల్లలు ఇలా ఏదో ఒక వైకల్యంతో పుడుతున్నారు. కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్య నుండి బయటపడొచ్చు. ఆడవారు కూడా యుక్తవయసు నుంచే మరింత జాగ్రత్త పడితే ప్రీటర్మ్ బేబీస్ రిస్క్‌ని కూడా మనం కొంత వరకు తగ్గించవచ్చు. తల్లి గర్భం దాల్చిన రోజు నుంచి బిడ్డకు మూడేండ్లు వచ్చే వరకు బిడ్డ ఎదుగుదలను గమనిస్తూ వుండాలి. ఎందుకు పిల్లల్లో వచ్చే సమస్యలు ఏవైనా ఆ సమయంలోనే తెలుస్తాయి. ముందే సమస్యను గమనిస్తే త్వరగా పరిష్కరించుకోవచ్చు. మందుల వాడకం తగ్గించి సహజమైన పద్ధతుల ద్వారా సమస్యలను పరిష్కరించుకొనే ప్రయత్నం చేయాలి.

మన తెలివి తక్కువ ఆలోచన

పసి కందులను స్క్రీన్‌కి ఎంత దూరంగా ఉంచితే వారి మెదడు అంత చురుగ్గా పని చేస్తుంది. అలా కాకుండా మన పనిలో మనం ఉండి పిల్లలకి మొబైల్స్ ఇస్తూ, టీవీ పెట్టి తినిపిస్తూ వారిని స్క్రీన్‌కి వదిలేస్తే చాలా పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. దీని వల్ల పిల్లలు భౌతికంగా మనతో గడుతున్నా మానసికంగా దూరమవుతారు. మన పిల్లలు ఎలా ఉండాలని మనం ఆశిస్తున్నామో, మనం కూడా అలాగే ప్రవర్తించాలి. మానసికంగా ఎదగని పిల్లలకు ఏమీ తెలియదు, మొద్దులు, ఏమి చేయలేరు, చేతకానివారు అనుకుంటే మన తెలివితక్కువ ఆలోచన. వారి కోసం కొంత సమయం, అనువైన పరిసరాలు అందించి చూడండి, వారేం చేయగలరో అప్పుడు మీకే తెలుస్తుంది.

మీకూ ధైర్యాన్ని ఇస్తుంది

ఇటువంటి పిల్లల తల్లిదండ్రులకి ఒకటే చెప్తాను. మీ పిల్లలకి వైకల్యం ఉంది అని అనుకుంటే అది కేవలం మీ ఆలోచనలకే కానీ వారికి కాదు. మీ అపోహలను వదిలి వారి కోణం నుండి ఆలోచిస్తే వారి భవిష్యత్ ఎంతో అందంగా కనిపిస్తుంది. ప్రభుత్వాలు వీరికోసం ఎన్నో పథకాలను అందిస్తోంది. వాటిని సవ్యంగా వినియోగించుకుంటే వారి భవిష్యత్తుకి ఓ బాట కనిపించడమే కాదు మీకూ ధైర్యాన్ని ఇస్తుంది. ఒక పక్క సైకాలజిస్ట్‌గా గుర్తింపు పొందుతూనే, పిల్లల జీవితాలకు గుర్తింపు తేవాలని ఉంది. ముఖ్యంగా సమాజం ఇటువంటి పిల్లలను చూసే దృష్టిని మార్చాలి. ఆ మార్పును వారి తల్లిదండ్రుల సహాయంతోనే తీసుకురావాలి. దీనికోసమే నేను కృషి చేస్తున్నాను. ఉదయం 5:30గంటల నుండి రాత్రి 11 గంటల వరకు నా కృషి కొనసాగుతూనే ఉంటుంది. ఎప్పుడైనా కాస్త బాధగానో, మనసుకు కష్టంగానో అనిపిస్తే మా క్లాస్‌లోని పిల్లలతో ఓ 10 నిమిషాలు గడిపితే చాలు అన్నీ మర్చిపోయి ప్రశాంతంగా అనిపిస్తుంది.

- అచ్యుతుని రాజ్యశ్రీ, 9182704221



తిన్న తర్వాత...

శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు వ్యాయామం కూడా చాలా ముఖ్యం. తిన్న తర్వాత కాసేపు వాకింగ్ చేస్తే మిమ్మల్ని మీరు ఫిట్‌గా ఉంచుకోవచ్చు. అయితే నడక వల్ల మీరు ఎప్పుడు ప్రయోజనం పొందుతారో తెలుసుకోవడం కూడా ముఖ్యం తిన్న తర్వాత నడవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి.

హెల్త్‌లైన్ ప్రకారం, తిన్న తర్వాత నడవడం మన జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది ఆహారం జీర్ణం కావడానికి ఎటువంటి సమస్య ఉండదు. ముఖ్యంగా భోజనం చేసిన తర్వాత వెంటనే పడుకోకూడదు. అలా కాకుండా కొంత సేపు నడవాలి. ఇది పెప్టిక్ అల్సర్స్, మూడ్ స్వింగ్స్, డైవర్టిక్యులర్ డిసీజ్, మలబద్ధకం , కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

భోజనం చేసిన తర్వాత నడవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. టైప్-1, టైప్-2 మధుమేహ వ్యాధిగ్రస్తులు భోజనం చేసిన తర్వాత 10 నిమిషాల నడకను వారి దినచర్యలో చేర్చుకోవాలి.

భోజనం చేసిన తర్వాత నడవడం వల్ల గుండె జబ్బులు కూడా రాకుండా ఉంటాయి. కాబట్టి తిన్న తర్వాత దాదాపు 5 నుంచి 10 నిమిషాలు నడవండి. ఇది మీకు బాగా నిద్రపట్టడానికి, మీ శరీరంలో రక్త ప్రసరణను మెరుగు పరచడంలో సహాయపడుతుంది.

నడవడానికి సరైన సమయం గురించి మాట్లాడినట్లయితే, మీరు లంచ్ లేదా డిన్నర్ తర్వాత కాసేపు నడవాలి, కానీ ముఖ్యంగా రాత్రి భోజనం తర్వాత 10-15 నిమిషాలు నడవాలి. ఇది మీ జీవితాంతం మిమ్మల్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచుతుంది.

బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలి

(మొదటిపేజీ తరువాయి)

కేటాయింపు, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై ప్రధానితో చర్చించారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ (ఎస్‌సీసీఎల్)లో తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 41 శాతం వాటాలున్నట్టు ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గనులు, ఖనిజాభివృద్ధి నియంత్రణ చట్టంలోని (ఎంఎండీఆర్) సెక్షన్ 11ఏ/17 (ఏ) (2) ప్రకారం వేలం జాబితా నుంచి శ్రావణపల్లి గనిని తొలగించాలని, అదే సెక్షన్ ప్రకారం గోదావరి లోయ బొగ్గు నిల్వల క్షేత్రం పరిధిలోని కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్ మూడు గనులనూ సింగరేణికే కేటాయించాలని రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాల అవసరాలు తీర్చేందుకు ఈ గనుల కేటాయింపు కీలకమైనందున, సింగరేణికే వాటిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

ఐటీఐఆర్‌ను పునరుద్ధరించాలి

2010లో నాటి యూపీఏ ప్రభుత్వం హైదరాబాద్, బెంగళూరు నగరాలకు సమాచార సాంకేతిక పెట్టుబడుల ప్రాంతం (ఐటీఐఆర్) మంజూరు చేసింది. ఐటీ రంగంలో నూతన కంపెనీలు, డెవలపర్లను ప్రోత్సహించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం మూడు క్లస్టర్లలో అందుకు అవసరమైన భూమిని గుర్తించింది. 2014 తరువాత ఐటీఐఆర్ ముందుకు సాగలేదు. హైదరాబాద్‌కు ఐటీఐఆర్ పునరుద్ధరించాలి.

ఐఐఎం ఏర్పాటు చేయాలి

వెంటనే హైదరాబాద్‌లో ఐఐఎం మంజూరు చేయాలి. ఇందుకోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో సరిపడా భూమి అందుబాటులో ఉంది. సెంట్రల్ యూనివర్సిటీలో కాకుండా మరెక్కడైనా ఐఐఎం ఏర్పాటు చేస్తామన్నా ప్రత్యామ్నాయంగా భూ కేటాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇండియా సెమీకండక్టర్ మిషన్‌లో తెలంగాణను చేర్చాలి. తెలంగాణలో కొత్తగా ఏర్పడిన అన్ని జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రానికి 24 నవోదయ విద్యాలయాలు మంజూరు చేయాలి.

కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి

రాష్ట్ర పునర్విభజన సమయంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కోచ్ తయారీ కేంద్రానికి బదులు కాజీపేటలో పీరియాడికల్ ఓవరోలింగ్ వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు 2023 జులైలో రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. దేశంలోని ఇతర ప్రాంతాలకు కోచ్ ఫ్యాక్టరీలు మంజూరు చేసిన రైల్వే శాఖ కాజీపేటలో మాత్రం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని ప్రకటించడం సరికాదు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలి.

25 లక్షల ఇండ్లు కేటాయించండి


ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ (పీఎంఏవై) తొలి దశలో తెలంగాణ రాష్ట్రానికి తక్కువ ఇండ్లు మంజూరయ్యాయి. 2024-25 నుంచి ప్రారంభమవుతున్న పీఎంఏవై పథకంలో మూడు కోట్ల గృహాలను లక్ష్యంగా ఎంచుకున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అందులో తెలంగాణకు 25 లక్షల ఇండ్లు మంజూరు చేయాలి.

బీఆర్‌జీఎఫ్ నిధులు రూ. 1,800 కోట్లివ్వండి

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి (బీఆర్‌జీఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం 2015 నుంచి 2019 వరకు ఐదేండ్లలో తెలంగాణకు రూ.2,250 కోట్లు కేటాయించింది. ఒక్కో ఏడాదికి రూ.450 కోట్ల చొప్పున ఈ గ్రాంట్ మంజూరు చేశారు. 2019-20, 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించి బీఆర్‌జీఎఫ్ కింద తెలంగాణకు రావల్సిన రూ.1,800 కోట్లు విడుదల చేయాలి.

రక్షణ శాఖ భూములను బదిలీ చేయండి

రాజధాని హైదరాబాద్‌లో పెరిగిన ట్రాఫిక్ అవసరాల దృష్ట్యా హైదరాబాద్-కరీంనగర్ రహదారి, హైదరాబాద్- నాగ్‌పూర్ రహదారి (ఎన్‌హెచ్-44)పై ఎలివేటెడ్ కారిడార్లను నిర్మించాలని నిర్ణయించాం. ఆ రెండు కారిడార్ల నిర్మాణానికి అడ్డంకి లేకుండా మార్గమధ్యలో రక్షణశాఖ పరిధిలో ఉన్న భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలి. ఆ కారిడార్లతో పాటు హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ, రవాణా, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర రక్షణ శాఖ పరిధిలో 2,450 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలి. ఆ భూములకు ప్రత్యామ్నాయంగా రావిరాల ప్రాంతంలో రీసెర్చ్ సెంటర్ ఇమరాత్ (ఆర్‌ఐసీ) కి లీజుకు ఇచ్చిన 2,462 ఎకరాల భూములను పూర్తిగా కేంద్రానికి అప్పగించేందుకు తమ ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది.



బయ్యారంలో ఉక్కు కర్మాగారం

రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇప్పటికే సాధ్యాసాధ్యాల నివేదికలు సమర్పించాయి. వెంటనే ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పి ప్రక్రియను వేగవంతం చేయాలి.

రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం వేగవంతం చేయాలి

భారత్‌మాల పరియోజన మొదటి దశలో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగం (సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు) జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఆ రహదారి నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ వ్యయంలో 50 శాతం ఖర్చు చేయడంతో పాటు రహదారి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ రహదారులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వీలైనంత తొందరగా చేపట్టాలి. హైదరాబాద్ చుట్టూ జాతీయ రహదారుల అభివృద్ధికి అత్యంత ఉపయోగంగా ఉండే ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని (చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు) వెంటనే జాతీయ రహదారిగా గుర్తించి, వెంటనే భారత్ మాల పరియోజనలో దాని నిర్మాణం చేపట్టాలి.

జాతీయ రహదారులుగా

తెలంగాణలోని ప్రధాన పట్టణాలు, పుణ్య క్షేత్రాలకు పెరిగిన రవాణా అవసరాల దృష్ట్యా 13 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలి. జగిత్యాల-పెద్దపల్లి-కాటారం, దిండి-దేవరకొండ-మల్లెపల్లి-నల్గొండ, భువనగిరి- చిట్యాల, చౌటుప్పల్ అమన్‌గల్-షాద్ నగర్-సంగారెడ్డి, మరికల్-నారాయణపేట రామసముద్ర, వనపర్తి-కొత్తకోట-గద్వాల మంత్రాలయం, మన్నెగూడ-వికారాబాద్-తాండూరు-జహీరాబాద్-బీదర్, కరీంనగర్-సిరిసిల్ల-కామారెడ్డి-ఎల్లారెడ్డి-పిట్లం, ఎర్రవల్లి ఎక్స్ రోడ్డు-గద్వాల-రాయచూరు, కొత్తపల్లి-హుస్నాబాద్- జనగాం- హైదరాబాద్, సారపాక- ఏటూరునాగారం, దుద్దెడ-కొమురవెల్లి-యాదగిరిగుట్ట రాయగిరి క్రాస్ రోడ్డు, జగ్గయ్యపేట- వైరా-కొత్తగూడెం రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.

ముఖ్యమంత్రుల భేటీ అభినందనీయం

- కాంగ్రెస్ సీనియర్ నేత డీకే సమరసింహారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు భేటీ కావడం అభినందనీయమని కాంగ్రెస్ సీనియర్ నేత డీకే సమరసింహారెడ్డి చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర విభజన సమస్యలపై చర్చించుకోవడం, సామరస్యంగా పరిష్కరించుకోవడం సరైన మార్గమని అభిప్రాయపడ్డారు. కృష్ణా బేసిన్‌లో మన రాష్ట్రానికి రావాల్సిన వాటా రావాల్సిందేనన్నారు. ఆ సమస్య పరిష్కారం కాకుండా పెన్నా బేసిన్‌ను తీసుకెళతామని చెప్పడం సరైందికాదని విమర్శించారు. వీటన్నింటిపై కులంకషంగా చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆయన కోరారు.

నిరుద్యోగ భారతం

(మొదటిపేజీ తరువాయి)

చేరింది. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న వారి సంఖ్య ఆధారంగా సిఎంఐఇ ఈ రేటును రూపొందిస్తుంది.

ఊర్లలో గడ్డు పరిస్థితులు..

పట్టణాలతో పోల్చితే ఊర్లలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ స్థాయి అధికంగా ఉన్నట్లు సిఎంఐఇ రిపోర్ట్ వెల్లడించింది. ఉపాధి లేక ప్రజలు సతమతం అవుతున్నారు. 2024 మేలో 6.3 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు జూన్ నాటికి 9.3 శాతానికి ఎగిసింది. గడిచిన జూన్‌లో గ్రామీణ ప్రాంతాల్లో పురుషుల నిరుద్యోగం 8.2 శాతానికి ఎగిసింది. ఈ రేటు మేలో 5.4శాతంగా ఉంది. అదే సమయంలో మహిళల నిరుద్యోగ సంఖ్య 12.0 శాతం నుంచి ఏకంగా 17.1 శాతానికి పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో మే లో 8.6 శాతంగా ఉన్న స్థూల నిరుద్యోగ రేటు.. జూన్‌లో 8.9 శాతానికి పెరిగింది. దేశంలో ఆర్థిక మందగమనం వల్ల ఈ పరిస్థితులు నెలకొన్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. పెరుగుతున్న ధరలతో దేశీయంగా డిమాండ్ మందగించడంతో ఆర్థిక వ్యవస్థ రికవరీ నెమ్మదించడం వలన ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటున్నాయన్నారు. దేశం పరిస్థితిని అంచనా వేయడానికి ఎకనామిక్స్ టైమ్స్ ఇటీవల ఒక సర్వే చేసింది. ఎన్డీఏ ప్రభుత్వానికి నిరుద్యోగం ప్రధాన సవాలు అని స్పష్టం చేసింది. దీనికి తోడు ద్రవ్యోల్బణం, అసమానతలు, రైతుల సమస్యలు, నిరంకుశత్వం పెరగడం, జైలులో ఉన్న ప్రతిపక్ష నాయకుల సంఖ్య పెరుగుతోండటంపై ఆందోళన వ్యక్తమైంది. దేశంలో నిరుద్యోగం ప్రమాదకరస్థాయికి చేరిందని ప్రభుత్వ మాజీ ముఖ్య ఆర్థిక సలహాదారు కౌశిక్ బసు కూడా గత నెలలో ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

భోలే బాబా ఎక్కడ?

(మొదటిపేజీ తరువాయి)

తొక్కిసలాటలో 121 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాట కేసు విచారణ వివరాలను గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అలీగఢ్ ఐజీ శలభ్ మథూర్ వెల్లడించారు. భోలే బాబా నేర చరిత్రపై కూడా విచారణ చేస్తున్నామని, మంగళవారం జరిగిన కార్యక్రమానికి భోలే బాబా పేరుతో అనుమతి తీసుకోలేదని వెల్లడించారు. 'ఈ ఘటనతో సంబంధం ఉన్న నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలను అరెస్టు చేశాం. వీరంతా నిర్వహణ కమిటీ సభ్యులు, సేవాదార్లుగా పనిచేస్తున్న వారు' అని ఐజీ తెలిపారు.

వీరంతా తొక్కిసలాట జరిగిన తరువాత సంఘటనా స్థలం నుంచి పారిపోయినట్టు చెప్పారు. పరారీలో ప్రధాన నిందితుడు ప్రకాశ్ మధుకర్ గురించి సమాచారం ఇస్తే రూ. లక్ష రివార్డు ప్రకటించినట్టు తెలిపారు. అలాగే అతనిపై త్వరలో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయనున్నట్టు వెల్లడించారు. ఈ తొక్కిసలాట ఘటనపై కుట్ర కోణం దిశగానూ విచారణ చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్య సేవాదర్‌గా పేర్కొంటూ ప్రకాశ్ మధుకర్, ఇతర నిర్వాహకులపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 105, 110 (నేరపూరిత ఉచకోత), సెక్షన్ 126(2) (తప్పుడు నిర్బంధం), సెక్షన్ 223 (ఉత్తర్వులను ఉల్లం గించడం), సెక్షన్ 238(సాక్ష్యాలను మాయం చేయడం) కింద కేసు నమోదు చేశారు. అలాగే, సత్సంగ్‌కు హాజరైన ప్రజలు భోలే బాబా నడిచిన మట్టిని సేకరించడానికి పరుగులు పెట్టారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

నిఘా విభాగాలకు నిధులివ్వండి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర స్థాయి అత్యున్నత నిఘా విభాగాలైన తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో (టీజీ న్యాబ్), తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీ సీఎస్‌బీ) ఆధునీకరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం నాడిక్కడ కేంద్ర మంత్రి అమిత్ షాని ఆయన నివాసంలో సీఎం కలిశారు. భేటీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నారు. సుమారు గంటపాటు కొనసాగిన భేటీలో వివిధ అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణతో పాటు అరికట్టడానికి కావల్సిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల కొనుగోలు కోసం టీజీ న్యాబ్‌కు రూ.88 కోట్లు, టీజీ సీఎస్‌బీకి రూ.90 కోట్లు కేటాయించాలని కోరారు. ప్రతి ఐదేండ్లకు ఒకసారి ఐపీఎస్ క్యాడర్ సమీక్ష చేయడం తప్పనిసరని, తెలంగాణకు సంబంధించి 2016లో మొదటి సారి సమీక్ష నిర్వహించారని, నాటి నుంచి సమీక్ష చేయనుందున వెంటనే సమీక్ష చేయాలని కోరారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు 61 ఐపీఎస్ పోస్టులు కేటాయించారని, కొత్త రాష్ట్ర అవసరాలకు ఐపీఎస్‌లు సరిపోనందున, తెలంగాణకు అదనంగా మరో 29 ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

సెక్యూరిటీ ఫోర్స్ క్యాంపులు ఏర్పాటు చేయండి

తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో సెక్యూరిటీ ఫోర్స్ క్యాంపులు ఏర్పాటు చేయండి. ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కూడా ఇదే విధమైన క్యాంపులను ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంది. వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాలుగా గతంలో ఉండి తొలగించిన మూడు జిల్లాలను ఎస్ఆర్ఈ కింద (భద్రతాపరమైన వ్యయం, చెల్లింపులు) తిరిగి కొనసాగించాలి. సరిహద్దు రాష్ట్రాలతో విశాలమైన సరిహద్దు ఉండటంతో తెలంగాణ భద్రతపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయండి

వామపక్ష తీవ్రవాదాన్ని అణచివేసేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి గ్రామం, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామ పరిధిలో సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలి. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రె గుట్టల కొండల్లో ఉన్న అనుకూలతను ఆసరాగా చేసుకొని సీపీఐ మావోయిస్టు కమిటీ ఒక ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసి తమ ప్రాబ్యల విస్తరణకు ప్రయత్నిస్తోంది.

ఎస్పీవోలకు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేండ్ల నుంచి పెండింగ్‌లో ఉంది. ఆ మొత్తం రూ.18.31 కోట్లు విడుదల చేయండి. మావోయిస్టుల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఎస్పీవోల్లో మాజీ సైనికులు, మాజీ పోలీసులను మాత్రమే చేర్చుకోవాలనే నిబంధన సమాచారం చేరవేతకు ఇబ్బందిగా ఉంది. 1,065 మందిని ఎస్పీవోల్లో చేర్చుకోవడానికి నిబంధనలు సడలించాలి.

పునర్విభజన చట్టంలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పునర్విభజన సమస్యల పరిష్కారానికి సహకరించాలి. షెడ్యూల్ 9లోని (చట్టంలోని 53, 68, 71 సెక్షన్ల ప్రకారం) ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీ, షెడ్యూల్ పదిలోని సంస్థల వివాదం (చట్టంలోని 75 సెక్షన్ ప్రకారం) సామరస్యపూర్వకంగా పరిష్కారానికి కృషి చేయాలి. పునర్విభజన చట్టంలో ఎక్కడా ప్రస్తావించని ఆస్తులు, సంస్థలను ఆంధ్రప్రదేశ్ క్లెయిమ్ చేసుకుంటున్నందున, అందులో తెలంగాణకు న్యాయం జరిగేలా చొరవ చూపాలి.

కేకేకు ప్రత్యేక సలహాదారుడి హోదా

ఆయన సూచనలు మాకెంతో ఉపయోగం : సీఎం రేవంత్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇటీవల బీఆర్ఎస్ నుంచి తమ పార్టీలో చేరిన సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యులు కె.కేశవరావుకు ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన్ను ప్రత్యేక సలహాదారునిగా నియమించేందుకు యోచిస్తున్నామని చెప్పారు. ఇది క్యాబినెట్ ర్యాంకుతో సమానంగా ఉంటుందని వివరించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం గురువారం అక్కడి పాత్రికేయులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కెకె సలహాలు, సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రాజ్యసభకు ఆయన రాజీనామా విషయంలో అందరం కలిసే నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తెలంగాణలో ఒక పార్టీ అధికారంలోకి వస్తే పదేండ్లపాటు పక్కాగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ఆ రకంగా రెండో సారి కూడా తామే గెలుస్తామని సీఎం ధీమా వ్యక్తం చేశారు. మూసీ అభివృద్ధి, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించామని తెలిపారు. ఎలాంటి గందరగోళం లేకుండా 11 వేలకు మందికి పైగా ఉపాధ్యాయుల బదిలీలను చేపట్టామని వివరించారు. కాగా రాజ్యసభ సభ్యత్వానికి కేకే రాజీనామా చేశారు. రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్‌కు రాజీనామ లేఖను అందచేశారు. పదవీ కాలం రెండేండ్లు ఉన్నా రాజ్యసభ సభ్యత్వాన్ని వదులుకున్నారు.



ఉప్పొంగిన విజయ గర్వం

అభిమానం ఉప్పొంగింది. విశ్వవిజేత విజయ గర్వం ఆకాశానికి ఎగిసింది. విమానాశ్రయం నుంచి వాంఖడే స్టేడియం వరకు ముంబయి రోడ్లు జన సంద్రాన్ని తలపించగా.. 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ ట్రోఫీతో టీమ్ ఇండియా ఓపెన్ బస్ పరేడ్‌లో అభిమానుల ఆనందాన్ని రెట్టింపు చేసింది.

17 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన రోహిత్‌సేన.. మూడు రోజుల ఆందోళనతో కూడిన నిరీక్షణను సైతం తెరదించింది. బార్బడోస్ నుంచి ప్రత్యేక విమానంలో భారత్‌లో అడుగుపెట్టింది. ఐసీసీ ట్రోఫీతో టీమ్ ఇండియా మన గడ్డపై అడుగుపెట్టడంతో అభిమానులు ఆనంద సంద్రంలో మునిగిపోయారు.

- విశ్వవిజేత రోహిత్‌సేనకు అఖండ స్వాగతం
- అభిమాన సంద్రంలా మెరైన్ డ్రైవ్

రూ.125 కోట్ల నజరానా

నవతెలంగాణ-ముంబయి

భారత్ చివరగా 2013 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సాధించింది. ఆ తర్వాత టీమ్ ఇండియా ఐసీసీ టైటిల్ వేటలో ఎన్నోసార్లు చేరువగా వచ్చినా విజయవంతం కాలేదు. 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ విజయంతో భారత అభిమానుల ఐసీసీ టైటిల్ దాహం తీర్చింది రోహిత్‌సేన. చారిత్రక విజయం సాధించిన రోహిత్ సేనకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) రూ.125 కోట్ల భారీ నజరానా ప్రకటించింది. ముంబయి వాంఖడే స్టేడియంలో గురువారం జరిగిన విజయోత్సవ సభలో బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షాలు రూ.125 కోట్ల చెక్‌ను భారత క్రికెటర్లను అందజేశారు. భారత క్రికెట్ చరిత్రలో ఇది అత్యధిక నగదు బహుమతి కావటం విశేషం.



ప్రధాని మోడితో భేటీ

తుఫాన్ కారణంగా బార్బడోస్‌లోనే ఉండిపోయిన టీమ్ ఇండియా.. ఎట్టకేలకు గురువారం స్వదేశం చేరుకుంది. భారత క్రికెట్ బోర్డు ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో భారత క్రికెటర్లు, సహాయక సిబ్బంది, కుటుం సభ్యులు సహా భారత క్రీడా పాత్రికేయులు సైతం గురువారం స్వదేశానికి వచ్చారు. భారత్‌కు వచ్చీ రాగానే రోహిత్ సేన ప్రధాన మంత్రి నరెంద్ర మోడీతో సమావేశం అయ్యింది. జట్టు సభ్యులతో పాటు బోర్డు అధ్యక్ష, కార్యదర్శులు రోజర్ బిన్నీ, జై షాలు ప్రధానితో సమావేశంలో పాల్గొన్నారు. జట్టులోని అందరితో మాట్లాడిన మోడీ.. చీఫ్ కోచ్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మలతో కలిసి ఐసీసీ టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను అందుకున్నాడు. ప్రపంచకప్ విజయం సాధించిన టీమ్ ఇండియాకు మోడీ శుభాకాంక్షలు తెలిపారు.

జనసంద్రమైన మెరైన్ డ్రైవ్

భారత క్రికెట్ జట్టుకు ముంబయి అఖండ స్వాగతం పలికింది. రోహిత్ సేన ఓపెన్ బస్ పరేడ్‌తో వాంఖడేకు చేరుకోవటంతో.. అభిమానులు ముందుగానే మెరైన్ డ్రైవ్‌ను ముంచెత్తారు. విమానాశ్రయం నుంచి వాంఖడే స్టేడియం రోడ్లు పూర్తిగా జనసంద్రం అయ్యాయి. వాంఖడే స్టేడియంలో విజయోత్సవ ర్యాలీ ఉండటంతో



అభిమానులతో స్టేడియం సైతం నిండిపోయింది. స్టేడియం బయట మెరైన్ డ్రైవ్ ఇసుక వేస్తే రాలనంత జనంతో కిక్కిరిసి పోయింది. ఆటోగ్రాఫ్ చేసిన టెన్నిస్ బాల్స్‌ను స్టాండ్స్‌లోకి విసిరిన క్రికెటర్లు.. అభిమానులకు మరింత కిక్కు అందించారు.

కోహ్లి, రోహిత్ క్రేజ్

భారత క్రికెట్ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఓపెన్ బస్ పరేడ్ జరిగింది. అభిమాన విశ్వవిజేత క్రికెటర్లను చూసేందుకు, విన్నింగ్స్ చీర్స్ కొట్టేందుకు లక్షలాది మంది అభిమానులు మెరైన్ డ్రైవ్‌కు వచ్చారు. ఓపెన్ బస్‌లో కుల్దీప్ యాదవ్ మూడు రంగాల జెండాతో ముందు నిలువగా.. అర్ష్‌దీప్ సింగ్ జాతీయ పతాకం ఊపుతూ కేరింతలు కొట్టాడు. ఓపెన్ బస్ పరేడ్ వాంఖడే స్టేడియంకు చేరుకునే క్రమంలో.. విరాట్ కోహ్లి అభిమానులకు మరుపురాని అనుభూతి అందించాడు. టీ20 ప్రపంచకప్‌తో సందడి చేస్తున్న కోహ్లి.. రోహిత్ శర్మను సైతం పిలిచాడు. హిట్‌మ్యాన్‌తో కలిసి పొట్టి ప్రపంచకప్ టైటిల్‌ను ఎత్తుకోవటంతో... అభిమానులు ఊగిపోయారు.

ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో 28 మంది!

ఒలింపిక్స్‌కు అథ్లెట్లను ప్రకటించిన ఏఎఫ్ఐ



న్యూఢిల్లీ : 2024 పారిస్ ఒలింపిక్స్‌కు భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ) 28 మందితో కూడిన జట్టును గురువారం ప్రకటించింది. జులై 26 నుంచి పారిస్ ఒలింపిక్స్ ఆరంభం కానుండగా.. ఆగస్టు 1 నుంచి 11 వరకు ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్లు ఉండనున్నాయి. భారత అథ్లెటిక్స్ సమాఖ్య గురువారం విడుదల చేసిన అథ్లెట్ల జాబితాలో 11 మంది మహిళా అథ్లెట్లు చోటు దక్కించుకున్నారు. టోక్యో ఒలింపిక్స్ పసిడి విజేత నీరజ్ చోప్రా.. ఊహించినట్టుగా భారత అథ్లెటిక్స్ బృందానికి సారథ్యం వహించనున్నాడు. ఇక ఇటీవల ఇంటర్ స్టేట్ చాంపియన్‌షిప్స్‌లో సత్తా చాటి ఒలింపిక్స్‌కు ఆఖరు నిమిషంలో అర్హత సాధించిన స్ప్రింటర్ కిరణ్ పహల్‌కు మహిళల రిలే జట్టులో చోటు దక్కలేదు. భారత అథ్లెటిక్స్ సమాఖ్య నిబంధనల ప్రకారం.. నేషనల్ క్యాంపర్స్‌ను రిలే జట్టులో ఉంచకూడదనే విధానం కారణంగానే కిరణ్ పహల్‌ను పక్కన పెట్టినట్టు సమాచారం. మహిళల 400 మీటర్ల రేసు వ్యక్తిగత విభాగంలోనే కిరణ్ పహల్ పతకం కోసం పోటీపడనుంది. తెలుగు తేజం జ్యోతి ఎర్రాజి 100మీ హర్డిల్స్‌లో పోటీపడనుంది. పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించినా.. డోపింగ్ సస్పెన్షన్ కారణంగా జావెలిన్ త్రోయర్ డి.పి మనును పారిస్ ఒలింపిక్స్‌కు ఎంపిక చేయలేదు.


అథ్లెటిక్స్‌లో భారత బృందం

పురుషులు : అవినాశ్ సబ్లె (3000 మీ స్టీపుల్‌ఛేజ్), నీరజ్ చోప్రా, కిశోర్ కుమార్ ఝా (జావెలిన్ త్రో), తజిందర్ పాల్ సింగ్ తూర్ (షాట్ పుట్), ప్రవీణ్ చిత్రవెల్, అబ్దుల్లా అబూబాకర్ (ట్రిపుల్ జంప్), సర్వేశ్ కుశారె (హై జంప్), అక్షదీప్ సింగ్, వికాశ్ సింగ్, పరంజిత్ సింగ్ (20కె రేస్ వాక్), మహమ్మద్ అనాస్, అమోజ్ జాకబ్, సంతోశ్, రాజేశ్ రమేశ్, మిజో కురియన్ (4, 400 మీ రిలే), సురజ్ పన్వార్ (రేస్ వాక్ మిక్స్‌డ్ మారథాన్).

మహిళలు : కిరణ్ పహల్ (400 మీ), పారుల్ చౌదరి (3000 మీ స్టీపుల్‌ఛేజ్, 5000 మీ), జ్యోతి ఎర్రాజి (100మీ హర్డిల్స్), అన్నూ రాణి (జావెలిన్ త్రో), అబా కతువ (షాట్ పుట్), జ్యోతిక, శుభ వెంకటేశన్, విత్య రామరాజ్, పూవమ్మ ఎఆర్, ప్రాచి (4, 400 మీ రిలే), ప్రియాంక గోస్వామి (20 కిమి రేస్ వాక్/రేస్ వాక్ మిక్స్‌డ్ మారథాన్).

జకోవిచ్ దూకుడు

మూడో రౌండ్‌కు సెర్బియా స్టార్
వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ 2024



లండన్: కెరీర్ 25వ గ్రాండ్‌స్లామ్‌పై కన్నేసిన సెర్బియా స్టార్ నొవాక్ జొకోవిచ్ ఆ దిశగా మరో అడుగు ముందుకేశాడు. వింబుల్డన్ పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో జొకో 6-3, 6-4, 5-7, 7-5తో జేకబ్ ఫియర్న్ (బ్రిటన్)ను ఓడించి మూడో రౌండ్‌కు చేరుకున్నాడు. మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో గతేడాది ఈ టోర్నీ రన్నరప్ ఒన్స్ జబెర్ 6-1, 7-5తో రాబిన్ మోంట్‌గొమెరి (అమెరికా)ను చిత్తుచేసింది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత ఆటగాడు యుకీ బాంబ్రీ, ఫ్రెంచ్ సహచరుడు అల్బనొ ఒలివెట్టి ద్వయం 6-4, 6-4తో కజకిస్థాన్ ద్వయం అలగ్జాండర్ బబ్లిక్-షెవ్‌చెంకొను చిత్తు చేసింది.

థ్రిల్ చేసే జీబ్రా


సత్యదేవ్

హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయతో ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్న మల్టీస్టారర్ చిత్రం 'జీబ్రా'. ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్లపై ఎస్ ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు.

సత్యదేవ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. బ్యాగ్, మరో చేతిలో పెన్నుతో బ్యాక్ గ్రౌండ్ పోస్టర్‌లో సత్యదేవ్, కరెన్సీ నోట్లను చూపించారు. సినిమాలో సత్యదేవ్ క్యారెక్టర్ ఎంత ఇంటెన్స్‌గా ఉండబోతుందో ఫస్ట్ లుక్ ద్వారా తెలుస్తోంది.

లక్ ఫేవర్స్ ది బ్రేవ్ అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్. ఈ క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిక్కినాటో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో సత్యరాజ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. త్వరలోనే ఈసినిమా విడుదలకు సంబంధించి అనౌన్స్‌మెంట్‌ని మేకర్స్ చేయనున్నారు.

నవచిత్రం

శనివారాల్లో మాత్రమే
వైలెంట్‌గా ఉండే కుర్రాడి కథ


నాని

'సరిపోదా శనివారం' మేకర్స్ ఇప్పటివరకు రిలీజ్ చేసిన ప్రతి ప్రమోషనల్ మెటీరియల్ సూర్య అకా హీరో నానిని ఎగ్రెసివ్ కుర్రాడిగా ప్రజెంట్ చేసింది. అయితే తను శనివారాల్లో మాత్రం వైలెంట్‌గా ఉంటాడు. మిగతా రోజులలో సూర్య కొత్త డైమెన్షన్‌ని ప్రెజెంట్ చేస్తూ సెకండ్ లుక్‌ను రిలీజ్ చేశారు. నాని ఈ పోస్టర్‌లో బాయ్- నెక్స్-డోర్ అవతార్‌లో బైక్ నడుపుతూ చిరునవ్వుతో కనిపించారు. ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్, ఫస్ట్ సింగిల్‌లో సూర్య కనిపించిన తీరుకు ఇది కంప్లీట్ డిఫరెంట్‌గా ఉంది. ఈ యూనిక్ అడ్రినలిన్‌తో నిండిన అడ్వెంచర్‌లో క్యారెక్టర్‌కి డిఫరెంట్ షేడ్స్ ఉన్నాయి.

వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ చివరిదశకు చేరుకుంది. డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మించిన ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్ నటిస్తుండగా, ఎస్‌జె సూర్య కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

డబ్బింగ్‌లో విశ్వంభర


చిరంజీవి

చిరంజీవి నటిస్తున్న యాంటిసిపేటెడ్ క్రేజీ సోషియో-ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర'. రాబోయే సంక్రాంతికి థియేటర్లలో విడుదల కానుంది. షెడ్యూల్ ప్రకారం సినిమాకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. తాజాగా మేకర్స్ సినిమా డబ్బింగ్ పనులు మొదలుపెట్టారు.

ఈ సినిమాలో అత్యున్నత స్థాయి వీఎఫ్ఎక్స్ ఉంటుంది. పోస్ట్ ప్రొడక్షన్ ఫార్మాలిటీస్ పూర్తి చేయడానికి తగినంత సమయం పడుతుంది. దీంతో ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఏకకాలంలో జరుగుతున్నాయి.

ఈ సినిమాలో హనుమాన్‌కి గొప్ప భక్తుడిగా చిరంజీవి కనిపించనున్నారు. యాక్షన్ సీక్వెన్స్‌లు అద్భుతంగా ఉండబోతున్నాయి. దర్శకుడు వశిష్ట సినిమాకు సంబంధించిన ప్రతి విషయంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

బ్లాక్‌బస్టర్ ప్రొడక్షన్ హౌస్ యువి క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో త్రిష కృష్ణన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కునాల్ కపూర్ పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్‌ని నిర్మిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీతం సమకూరుస్తుండగా, డీవోపీ చోటా కె నాయుడు సినిమాటోగ్రాఫర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈ సినిమా వచ్చే జనవరి10న విడుదల కానుంది.



ఇది మనందరి సినిమా

నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్ '35-చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్, డైరెక్టర్. టీజర్‌ని విడుదల చేసి మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు.

విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా కథ నడుస్తుంది. యంగ్ ఏజ్‌లోనే విశ్వదేవ్‌ని పెళ్లాడిన నివేదా థామస్‌కి స్కూల్‌కి వెళ్లే అబ్బాయి ఉంటాడు. తను చదువులో పూర్. పాస్ మార్కులు (35) సాధించడంలో విఫలమవడంతో ఫ్యామిలీలో నిరాశకి దారితీసింది. దర్శకుడు నంద కిషోర్ హృదయాన్ని కదిలించే భావోద్వేగాలతో అందరూ రిలేట్ చేసుకునే సబ్జెక్ట్‌తో ప్రశంసలు అందుకున్నాడు. భావోద్వేగాలు చాలా ప్యూర్‌గా వున్నాయి. ఆయన నెరేటివ్‌కి సమానంగా ఎంటర్‌టైన్మెంట్ ఉండేలా చూసుకున్నారు. డైలాగ్స్ ఇంపాక్ట్ ఫుల్‌గా ఉన్నాయి.

టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో రానా దగ్గుబాటి మాట్లాడుతూ,'స్కూల్‌లో ఉన్నప్పుడు 35 అనేది నాకు పెద్ద పర్వతం లాంటింది (నవ్వుతూ). నందు ఈ కథ చెప్పినపుడు నాకు నేను గుర్తుకు వచ్చాను, మా అమ్మ గుర్తుకొచ్చింది. నా కోసం మా అమ్మపడిన కష్టం గుర్తుకు వచ్చింది. ఈ కథ వెళ్లి మా అమ్మకు చెప్పాను. ఇది మన అందరి కథ. చాలా మంది లైఫ్ ఇలా ఉంటుంది. ఈ కథని అందరూ రిలేట్ చేసుకుంటారు. చాలా కమర్షియల్ సినిమాలు వస్తుంటాయి. కానీ ఇలాంటి ప్యూర్ హార్ట్ వార్మింగ్ స్టోరీలు రావడం చాలా అరుదు. ఇలాంటి మంచి కథలు సురేష్ ప్రొడక్షన్‌లో చేయాలనేది మా ఉద్దేశం. ఆగస్ట్ 15న ఈ సినిమా రావడం చాలా ఆనందంగా ఉంది' అని తెలిపారు.

'ఇది చిన్న కథ కాదు. ఇది పెద్ద సినిమా.ఈ సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుంది' అని డైరెక్టర్ నంద కిషోర్ ఈమాని చెప్పారు. నిర్మాత సృజన్ యరబోలు మాట్లాడుతూ,' ఈ సినిమా గొప్ప అనుభూతిని ఇస్తుంది. చాలా ప్రౌడ్‌గా ఫీలయ్యే కథ. ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా. ఇది మాకు మైల్ స్టోన్ మూవీగా నిలిచిపోతుంది' అని అన్నారు.

కథానాయిక నివేదా థామస్ మాట్లాడుతూ, 'దర్శకుడు ఈ కథ చెప్పినపుడు చాలా థ్రిల్ ఫీల్ అయ్యా. ఎందుకంటే ఈ కథ నాకు బాగా రిలేట్ అయ్యింది. ఈ సినిమా తప్పకుండా కుటుంబ ప్రేక్షకులందరికీ కనెక్ట్ అవుతుంది' అని తెలిపారు.

ప్రభుత్వానికి అండగా ఉంటాం..

డ్రగ్స్, సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అనుగుణంగా తెలుగు చిత్ర పరిశ్రమ సైతం అండగా ఉంటామని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సంయుక్తంగా ఓ ప్రకటనలో తెలిపాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇటీవల తెలుగు చలన చిత్ర పరిశ్రమ ప్రతినిధులు కలిసినప్పుడు ఆయన తెలుగు చలన చిత్ర పరిశ్రమకు సంబంధించిన విషయాల పై సానుకూలంగా స్పందించారు. ఈనెల 3వ తేదీన ముఖ్యమంత్రి మాట్లాడుతూ సమాజాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణ పై సినీ రంగ ప్రముఖులు, సినిమా థియేటర్ యాజమాన్యాలు తమవంతుగా భాగం పంచుకోవాలని సూచించారు.

లోగడ ఇటువంటి విషయాలలో చలన చిత్ర పరిశ్రమ ముందుండి ప్రభుత్వానికి అండగా ఉందని తెలియజేస్తున్నాం. అలాగే ఈ విషయం పై చలన చిత్ర పరిశ్రమకు సంబంధించిన నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, పంపిణీదారులు , థియేటర్స్ యాజమాన్యాలు డ్రగ్స్, సైబర్ నేరాలను అరికట్టడానికి తమవంతు భాధ్యత నిర్వర్తించడానికి ఇకపైన కూడా ఎల్లప్పుడూ తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలియజేస్తున్నాం. దీనిపై అతి త్వరలో ముఖ్యమంత్రి కలవబోతున్నామని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ తరఫున దిల్ రాజు, కె.ఎల్.దామోదర్ ప్రసాద్, కె.శివప్రసాదరావు ఈ ప్రకటనలో తెలిపారు.

బాలకృష్ణ అభిమానిగా అలరిస్తా..


మాల్వి మల్హోత్రా

రాజ్ తరుణ్ హీరోగా ఎ.ఎస్.రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ నిర్మిస్తున్నారు. త్వరలోనే సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ మాల్వి మల్హోత్రా మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

'మాది హిమాచల్ ప్రదేశ్. ముంబయిలో థియేటర్ ఆర్ట్స్ చేశా. టీవీ ఇండస్ట్రీ నుంచి నా కెరీర్ మొదలైంది. తర్వాత ఓ హిందీ ఫిల్మ్ చేసే ఛాన్స్ వచ్చింది. అలాగే ఒక మలయాళం, తమిళ్ సినిమా చేశాను. తెలుగులో తొలి సినిమా. ఈ సినిమాలో బాలకృష్ణ అభిమానిగా కనిపిస్తా. చాలా ఎనర్జిటిక్ హైపర్ యాక్టీవ్ అమ్మాయిగా కనిపిస్తాను. నా క్యారెక్టర్ కారణంగానే కథ అంతా జరుగుతుంది. అలాగే నాకో యాక్షన్ సీక్వెన్స్ కూడా ఉంది. అది బాలకృష్ణకి రిలేట్ అయ్యేలా ఉంటుంది. బాలకృష్ణ మాట్లాడినప్పుడు ఫిల్టర్ ఉండదు. ఆయన మనసులో ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడేస్తారు. ఇందులో నా క్యారెక్టర్ కూడా అలానే ఉంటుంది. నా క్యారెక్టర్ మహిళలకు సెల్ఫ్ డిఫెన్స్ ప్రాముఖ్యతని నేర్పించేలా ఉంటుంది. డైరెక్టర్ రవికుమార్ చౌదరి చాలా మంచి విజన్ ఉన్న డైరెక్టర్. తను ఏదైతే చెప్పారో సరిగ్గా అదే ఎగ్జిక్యూట్ చేశారు. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. రాజ్ తరుణ్ క్యారెక్టర్ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. సైలెంట్‌గా మొదలై వైలెంట్‌గా మారే క్యారెక్టర్. ఆడియన్స్ ఎంజాయ్ చేసే అన్నీ ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయి'.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

80వేల ఎగువన సెన్సెక్స్

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో పరుగు కొనసాగుతోంది. సెన్సెక్స్ తొలిసారి 80వేల ఎగువన ముగిసి నూతన రికార్డ్‌ను సృష్టించింది. గురువారం కొనుగోళ్ల మద్దతుతో బిఎస్‌ఇ సెన్సెక్స్ 63 పాయింట్లు పెరిగి 80,050 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 16 పాయింట్లు లాభపడి 24,302కు చేరింది. రెండు సూచీలు చరిత్రలోనే ఆల్‌టైం గరిష్టాలను నమోదు చేశాయి. బిఎస్ఇలో దాదాపు 1,901 షేర్లు పెరగ్గా.. 1550 షేర్లు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. మరో 62 స్టాక్స్ యథాతథంగా నమోదయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐసిఐసిఐ బ్యాంక్, సన్ ఫార్మా ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ అధికంగా లాభపడ్డాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, విప్రో, టెక్ మహీంద్రా, అదానీ ఎంటర్‌ప్రైజెస్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 0.6శాతం చొప్పున లాభపడ్డాయి.

అన్విత గ్రూప్ నుంచి భారీ గృహ ప్రాజెక్టు

- రూ.2వేల కోట్లతో 'ఇవానా' సముదాయం
- రెండు దశల్లో 1850 యూనిట్ల నిర్మాణం
- సిఎండి అచ్యుతరావు బొప్పన వెల్లడి



హైదరాబాద్ : రియల్టీ రంగంలోని అన్విత గ్రూప్ రూ.2,000 కోట్ల విలువైన భారీ ప్రాజెక్టు చేపట్టింది. హైదరాబాద్ సమీపంలోని కొల్లూరు వద్ద ఇవానా పేరుతో భారీ గృహ నిర్మాణ ప్రాజెక్టును నిర్మిస్తోన్నట్లు ప్రకటించింది. 12.9 ఎకరాల్లో రెండు దశల్లో 1,850 ఫ్లాట్లను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొంది. మొదటి దశలో భాగంగా 3.5 ఎకరాల విస్తీర్ణంలో 15 అంతస్తుల్లో 2 టవర్లలో 450 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి కావస్తోంది. వీటిని 2024 డిసెంబర్‌లోగా కొనుగోలుదార్లకు అప్పగిస్తారు. ఇక రెండవ దశలో 9.25 ఎకరాల్లో 36 అంతస్తుల్లో 4 టవర్లను నిర్మించనుంది. ఇందులో భాగంగా 2027లో 1,400 ఫ్లాట్లను అందజేస్తామని అన్విత గ్రూప్ సిఎండి అచ్యుతరావు బొప్పన గురువారమిక్కడ మీడియాకు తెలిపారు. ప్రారంభ ఆఫర్ కింద చదరపు అడుగు రూ.6,500లకు విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. నిర్మాణ వ్యయం తొలి దశ ప్రాజెక్టుకు రూ.380 కోట్లు, రెండవ దశకు రూ.1,600 కోట్లకుపైగా అవుతుందని అంచనా వేశారు. ఇవానా మొదటి దశలో 8 లక్షలు, రెండవ దశలో 28 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు ఉంటాయని కంపెనీ డైరెక్టర్ అనూప్ బొప్పన చెప్పారు.

అన్ని ఆదాయ వర్గాలకు అనువుగా..

ఇవానా గృహ సముదాయాన్ని అన్ని ఆదాయ వర్గాలకు అనువుగా నిర్మిస్తున్నట్లు అచ్యుతరావు తెలిపారు. ఒక లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు క్లబ్ హౌస్‌లు నిర్మిస్తున్నామని.. ఇవి కాక టవర్లపైన ఒక లక్ష చదరపు అడుగుల్లో గార్డెన్, స్విమ్మింగ్ పూల్‌తో పాటు 3 బేస్‌మెంట్ పార్కింగ్‌ల తరువాత ఒక ఫ్లోర్ మొత్తాన్ని చిన్నారులు, పెద్దల అవసరాల కోసం అనువుగా కేటాయించామని చెప్పారు. వాకింగ్, సైక్లింగ్ ట్రాక్స్ ఉంటాయన్నారు.

జాగిల్ ఫౌండర్ రాజ్ ఎన్‌కు అవార్డు



హైదరాబాద్ : జాగిల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ వ్యవస్థాపకుడు రాజ్ ఎన్‌కు ఫిన్‌టెక్ లీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు దక్కింది. బిడబ్ల్యు ఫెస్టివల్ ఆఫ్ ఫిన్‌టెక్ కాన్‌క్లేవ్ అండ్ అవార్డ్స్ 2024లో ఈ ప్రతిష్టాత్మకమైన గుర్తింపు దక్కిందని ఆ సంస్థ తెలిపింది. నిరంతర ఆవిష్కరణ, అభివృద్ధి అనేవి మిగిలిన వారికంటే ముందు ఉండటంలో అత్యంత కీలక పాత్ర పోషించటంతో పాటుగా స్థిరమైన వృద్ధిని సాధించడానికి కీలకమైనవి అని రాజ్ ఎన్ పేర్కొన్నారు.

బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా

- జులై 10న కోర్కెల దినం : టీయుఎంహెచ్ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీ అలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 10న కోర్కెల దినంగా పాటిస్తున్నట్లు తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ-సీఐటీయూ అనుబంధం) తెలిపింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, నర్సింగ్ నాయకులు భూలక్ష్మి సువర్ణలతతో పాటు నాయకులు బైరపాక శ్రీనివాస్ డీఎంఈ, డీహెచ్, టీవీవీపీ కమిషనర్లను కలిసి డిమాండ్ డే రోజు చేపట్టబోయే నిరసనల గురించి తెలిపారు. సీఐటీయూ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఆ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జనరల్ ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల వరకు అన్ని ఆస్పత్రుల వద్ద ఫ్లకార్డులు చేబూని నిరసనలు తెలుపుతామని చెప్పారు. జిల్లా, మండల కేంద్రాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాల్లోనూ ఉద్యోగులు పాల్గొంటారని వెల్లడించారు.

హాస్టల్ వెల్ఫేర్ పరీక్షకు 56.94 శాతం, డీఏవో పరీక్షకు 34.08 శాతం హాజరు

- టీజీపీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని వివిధ సంక్షేమ శాఖల పరిధిలో 581 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, వార్డెన్, మ్యాట్రన్, మహిళా సూపరింటెండెంట్ పోస్టుల భర్తీకి గతనెల 24 నుంచి 29 వరకు కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్షలు (సీబీఆర్టీ) విధానంలో రాత పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యదర్శి నవీన్ నికోలస్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు 1,45,359 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. 19 జిల్లాల్లో 115 కేంద్రాల్లో రాతపరీక్షలను నిర్వహించామని వివరించారు. వారిలో ఉదయం మొదటి విడతలకు 82,737 (56.92 శాతం) మంది అభ్యర్థులు పరీక్ష రాశారని పేర్కొన్నారు. 62,622 (43.08 శాతం) మంది గైర్హాజరయ్యారని వివరించారు. మధ్యాహ్నం రెండో విడతలకు 82,873 (56.94 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. 62,661 (43.06 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. 581 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 23న టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ (డీఏవో) గ్రేడ్-2 పోస్టుల భర్తీకి సంబంధించి గతనెల 30 నుంచి గురువారం వరకు కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్షలు (సీబీఆర్టీ) విధానంలో పరీక్షలు జరిగాయని నవీన్ నికోలస్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,06,253 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. 17 జిల్లాల్లో 104 కేంద్రాల్లో రాతపరీక్షలను నిర్వహించామని పేర్కొన్నారు. ఉదయం మొదటి విడతలకు 36,209 (34.08 శాతం) మంది పరీక్ష రాశారని తెలిపారు. 70,044 (65.92 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండో విడతలకు 35,833 (33.72 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని వివరించారు. 70,420 (66.28 శాతం) మంది గైర్హాజరయ్యారని తెలిపారు. 53 డీఏవో పోస్టుల భర్తీకి 2022, ఆగస్టు నాలుగో తేదీన టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, డీఏవో పోస్టుల భర్తీకి ఆన్‌లైన్‌లో రాతపరీక్షలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు.

వాయు కాలుష్యంతో ఏటా 34వేల మంది మృతి

- ఒక్క ఢిల్లీలోనే 12వేల మంది
- అధ్యయన వివరాలను వెల్లడించిన కాంగ్రెస్ నేత జైరాం రమేష్





న్యూఢిల్లీ : వాయు కాలుష్యం కారణంగా పది నగరాల్లో ప్రతి ఏటా 34వేల మంది మరణిస్తున్నారని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ గురువారం తెలిపారు. ఇందులో ఢిల్లీ నగరం పరిస్థితి అత్యంత అధ్వాన్నంగా వుందని, ఇక్కడ ఏటా 12వేలమంది మరణిస్తున్నారని చెప్పారు. అంతర్జాతీయ మెడికల్ జర్నల్ 'ది లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ ' లో ప్రచురితమైన అధ్యయన వివరాలను ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. దీన్ని బట్టి ఈ సంక్షోభం ఎంతలా వుందో అర్థమవుతోందన్నారు.

భారత్‌లో 7.2శాతం మరణాలు వాయు కాలుష్యం కారణంగానే సంభవిస్తున్నాయన్నారు. వాయు కాలుష్యం తక్కువగా వున్న పూనె, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో కూడా వేలాది మరణాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. దేశ ప్రజల ఆరోగ్యం కన్నా ప్రధాని మిత్రుల లాభాలకే ప్రాధాన్యతనిచ్చే ప్రభుత్వాల వైఫల్యాల వల్లనే ప్రజారోగ్య సంక్షోభం బాగా ముదిరిపోయిందన్నారు. బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు కాలుష్య నియంత్రణ ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ (ఎఫ్‌జిడి) పరికరాలను నెలకొల్పుకునే గడువును 2017 నుండి మోడీ ప్రభుత్వం వెనక్కి నెడుతూనే వస్తోందన్నారు.

దీనివల్ల వేలాది మరణాలు చోటు చేసుకుంటున్నాయని, ప్లాంట్ యజమానులు లాభాల కోసమే ఇదంతా చేస్తున్నారని కాంగ్రెస్ నేత విమర్శించారు. ఎల్‌పిజి సిలిండర్ల ధరలు ఆకాశాన్నంటుతుండడంతో గ్యాస్ మానేసి ఇళ్ళల్లో కట్టె పొయ్యిల మీద వండుకోవడంతో కూడా కాలుష్యం పెరిగిందన్నారు.

జాతీయ పరిశుద్ధ వాయు కార్యక్రమం (ఎన్‌సిఎపి) కింద 131 నగరాల్లో చాలావాటికి తమ వాయు కాలుష్యాన్ని లెక్కించే డేటా కూడా లేదు. డేటాను కలిగివున్న 46నగరాల్లో కేవలం 8నగరాలు మాత్రమే ఎన్‌సిఎపి అతి తక్కువ లక్ష్యాలను అధిగమించాయన్నారు. 22 నగరాల్లో వాయు కాలుష్యం బాగా పెరిగిపోయిందన్నారు.

ఎన్ఐఏపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- ఉపా కేసు విచారణలో నాలుగేండ్ల జాప్యాన్ని తప్పుబట్టిన న్యాయస్థానం
- నిందితుడికి సత్వర విచారణ హక్కు ఉంటుందని స్పష్టీకరణ
- ముందస్తు బెయిల్ మంజూరు



న్యూఢిల్లీ : జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం(ఉపా) కేసులో విచారణను ఆలస్యం చేయటం పట్ల ఎన్ఐఏ తీరును తీవ్రంగా తప్పుబట్టింది. నిందితుడికి త్వరిత విచారణకు హక్కు ఉన్నదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. నిందితుడు జావేద్ గులాం నబీ షేక్ తీవ్రమైన నేరానికి పాల్పడినప్పటికీ.. 'త్వరితగతిన విచారణ' హక్కు ఆయనకున్నదని జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ నేతృత్వంలోని ఇద్దరు న్యాయమూర్తుల వెకేషన్ బెంచ్ వివరించింది. "న్యాయాన్ని అపహాస్యం చేయొద్దు. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ప్రాసిక్యూటింగ్ ఏజెన్సీ. ఆయన(నిందితుడు) తీవ్రమైన నేరం చేసి ఉండవచ్చు. కానీ విచారణ ప్రారంభించాల్సిన బాధ్యత మీకు ఉన్నది. గత నాలుగేండ్లుగా జైలులో ఉన్న ఆయనపై ఇప్పటి వరకు ఎలాంటి అభియోగాలు నమోదు కాలేదు" అని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో కోర్టు నిందితుడికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అలాగే, బొంబాయి వదిలి వెళ్లవద్దనీ, 15 రోజులలోగా ముంబయిలోని ఎన్ఐఏ కార్యాలయం ముందు హాజరుకావాలని నిందితుడిని ఆదేశించింది.

కాలిఫోర్నియాలో విస్తరిస్తున్న కార్చిచ్చు

- రక్షిత ప్రాంతాలకు 30 వేల మంది తరలింపు



శాక్రమెంటో : అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో ఉత్తర ప్రాంతంలో కార్చిచ్చు అంతకంతకూ విస్తరిస్తోంది. సుమారు 30 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించారు. మంగళవారం ఉదయం ప్రారంభమైన ఈ కార్చిచ్చు ఒక గంట వ్యవధిలోనే ఒరోవిల్లే నగరంలో సమీపంలో ఉన్న 3,500 వేలకు పైగా ఎకరాలను దగ్ధం చేసిందంటే దాని తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఈ కార్చిచ్చు కారణంగా జూలై ఫైర్‌వర్క్స్ వేడుకలను రద్దు చేశారు. అలాగే అత్యంవసర పరిస్థితిని ప్రకటించారు. బుట్టే కౌంటీలో మంటలను అదుపు చేయడానికి సుమారు 1,500 మంది అత్యవసర కార్మికులను మోహరించారు. ఇళ్లల్లోకి మంటలు వ్యాపించకుండా బుధవారం నుంచి హెలికాప్టర్ల ద్వారా మంటలపైకి నీటి వెదజల్లుతున్నారు.

మంటలను అదుపు చేసే క్రమంలో నలుగురు అగ్నిమాపక సిబ్బంది, అనేక మంది ప్రజలు గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. ఒరోవిల్లేలో అనేక నివాస భవనాలు అగ్నికి ఆహుతికావడంతో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఈశాన్య గాలులు, గాలిలో తేమ స్థాయి తక్కువగా ఉండటంతో కార్చిచ్చు వేగంగా వ్యాప్తి చెందుతోందని అధికారులు భావిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలు పరిస్థితిని మరింత తీవ్రంగా మారుస్తున్నాయని చెబుతున్నారు. కాలిఫోర్నియా రాష్ట్రంలో ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 40.5 నుంచి 46.1 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతున్నాయి. ఈ వారం అంతా ఇలాంటి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఫైర్‌వర్క్స్ వేడుకల సందర్భంగా ఎవరైనా అక్రమంగా బాణసంచా వినియోగిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అధికారులు హెచ్చరించారు. మంటలను అదుపు చేసే కార్యక్రమాలకు ఫెడరల్ నిధులను వినియోగించడానికి అమోదించినట్లు కాలిఫోర్నియా గవర్నర్ కార్యాలయం ప్రకటించింది.

విభజన సమస్యలు పరిష్కారం కావాలని కోరుకుంటున్నాం

- భద్రాద్రి రాములోరిని కాపాడుకునేందుకు స్థలాలివ్వండి : మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రుల ఉమ్మడి సమావేశం ప్రగతిభవన్‌లో ఏర్పాటు చేయడం అభినందనీయమనీ, అందులో రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కారం కావాలని కోరుకుంటున్నామని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్న చిన్న తప్పులు జరిగితే రాద్ధాంతం చేయడం తగదన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో డ్యామ్‌లు, బ్రిడ్జీలు కొట్టుపోతున్న విషయాన్ని ఎత్తిచూపారు. రాష్ట్రంలో పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు నుంచి ప్రజల వలసలను నివారించామనీ, ఇతర రాష్ట్రాల నుంచి బియ్యాన్ని దిగుమతి చేసుకునే దశ నుంచి ఎగుమతి చేసే దశకు ఎదిగామని చెప్పారు. ఎన్‌డీఏ కూటమిలో చంద్రబాబు కీలకమనీ, విభజన అంశాలను కొలిక్కి తేవడంలో ఆయన కీలక పాత్ర పోషించాలని కోరారు. భద్రాచలం రాములోరిని కాపాడుకునేందుకు స్థలాలివ్వాలని విజ్ఞప్తిచేశారు. అక్కడ పార్కింగ్, డంపింగ్ యార్డులకు కూడా స్థలం లేని విషయాన్ని గుర్తుచేశారు. ఏడు మండలాలను తిరిగి ఇప్పించాలని విన్నవించారు. కృష్ణా, గోదావరి నదులపై చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రెండు రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని చంద్రబాబును కోరారు. జిల్లాల కార్యాలయాల్లోనూ వాటా ఉందని ఏపీ వితండవాదం చేయడం సరిగాదన్నారు. ఆర్టీసీ, దిల్ వంటి సంస్థల విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ చుట్టు పక్కల చాలా ఆస్తులున్నాయనీ, వాటిపై కుట్ర పన్నే అవకాశముంది కాబట్టి తెలంగాణ సీఎం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సింగరేణి అనుబంధ సంస్థలున్నాయి కాబట్టి తమకూ వాటా ఇవ్వాలని ఏపీ అడగటం విడ్డూరంగా ఉందన్నారు. 23 సంస్థల్లో ఏపీ వాటా అడుగుతున్నదని చెప్పారు. తొమ్మిది, పది షెడ్యూళ్ల ప్రకారం భూములు ఏ రాష్ట్రంలో ఉంటే అదే రాష్ట్రానికి చెందుతాయని స్పష్టం చేశారు. తెలంగాణ, ఏపీ ప్రజల మధ్య విభేదాలు రాకుండా సమావేశం జరగాలని ఆకాంక్షించారు. విభజన చట్టం ప్రకారం నడుచుకోవాలనీ, రాముడిని కాపాడుకోవాలని కోరారు.

చంద్రబాబు రాకకు సన్నాహాలు

- తెలంగాణ టీడీపీలో ఉత్సాహం
- 7న ఎన్టీఆర్ భవన్‌కు ఏపీ సీఎం

నవతెలంగాణ ప్రత్యేకప్రతినిధి-హైదరాబాద్

తెలుగుదేశం తెలంగాణ శాఖలో ఉత్సాహం పరవళ్లు తొక్కుతున్నది. ఆ పార్టీ ఏపీలో అధికారంలోకి రావడం, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో హైదరాబాద్‌లోని ఆపార్టీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సందడి నెలకొంది. ముఖ్యమంత్రి అయిన తర్వాత చంద్రబాబు తొలిసారి హైదరాబాద్‌కు వస్తుండటంతో ఆయనకు ఘనస్వాగతం పలకాలని ఆ పార్టీ శ్రేణులు నిర్ణయించాయి. ఈమేరకు టీడీపీ పొలిట్‌బ్యూరో నేతలు, ఇతర ప్రజాసంఘాల నాయకులు ఇప్పటికే పలు సమావేశాలు నిర్వహించారు. శుక్రవారం విజయవాడ నుంచి నేరుగా హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చంద్రబాబు రానున్నారు. అక్కడ ఆయనకు భారీ జనసమీకరణతో స్వాగతం పలకాలని ఆపార్టీ నాయకత్వం బక్కని నర్సింహులు, అర్వింద్ కుమార్‌గౌడ్, జ్యోత్స్న తదితర నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. జనసమీకరణతోపాటు ఈనెల ఏడో తేదీన సోమవారం ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ బలోపేతంపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారు. దీనికి సైతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి పార్టీ శ్రేణులను ఆహ్వానించారు. తెలంగాణలో పార్టీ బలోపేతంపై చంద్రబాబు క్యాడర్‌కు దిశానిర్దేశం చేయనున్నారని విశ్వసనీయవర్గాలు తెలిపాయి. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీకి టీడీపీ దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఆపార్టీ కాంగ్రెస్‌కు పరోక్షంగా సహకరించిందనే రాజకీయ వ్యాఖ్యానాలు వినిపించిన సంగతి తెలిసిందే. కాగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు ఆ పార్టీ జిల్లా యూనిట్లు ఉత్సాహం చూపుతున్నాయి. ఇందుకోసం అనుమతి ఇవ్వాలని అధినేతను అడిగే అవకాశం ఉన్నట్టు తెలిసింది. అలాగే ఏపీ ప్రభుత్వంలో పలు నామినెటెడ్ పోస్టులకు తెలంగాణ పార్టీ నేతలకు ఇచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం. అధ్యక్షుడిగా పోటీపడుతున్న పొలిట్‌బ్యూరో సభ్యులు అర్వింద్‌కుమార్‌కు టీటీడీ బోర్డు సభ్యుడిగా అవకాశం ఇస్తారని సమాచారం. అలాగే ఎన్టీఆర్ భవన్‌లో జరిగే సమావేశంలో సభ్యత్వ నమోదుపై చర్చించనున్నారని ఆపార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఇకపోతే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకం త్వరలో ఉంటుందని అంటున్నారు. దీనికోసం మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, పొలిట్‌బ్యూరో సభ్యులు అర్వింద్‌కుమార్, జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ జ్యోత్స్న తదితరులు అధ్యక్ష పదవి కోసం తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇదిలావుండగా ఆరో తేదీన విభజన సమస్యలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, చంద్రబాబు ప్రజాభవన్‌లో భేటీ కానున్న విషయం విదితమే.

రైతుల ఆత్మహత్యలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

.రాష్ట్రంలో నిత్యకృత్యమైన రైతుల ఆత్మహత్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి హరీష్‌రావు ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లాలో ఓ రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు వదిలితే, తన సమస్యకు పరిష్కారం చూపడం లేదనే ఆవేదనతో సీఎం సొంత జిల్లాకు చెందిన మరో రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని గుర్తు చేశారు. ఈ రెండు ఘటనలు మరవక ముందే గురువారం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం ఆలియా తండాలో మరో రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు వదిలేందుకు సిద్ధమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలం కావడంతోనే నిరాశ చెందుతున్న అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ, పట్టెడన్నం పెట్టే రైతుల సంక్షేమం పట్ల లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

రాజస్థాన్ క్యాబినెట్ మంత్రి పదవికి కిరోడి లాల్ మీనా రాజీనామా

జైపూర్ : రాజస్థాన్ బీజేపీ నేత కిరోడి లాల్ మీనా (72) రాష్ట్ర క్యాబినెట్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన సన్నిహితుడు గురువారం తెలిపారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో తన బాధ్యత కింద ఉన్న ఏడు పార్లమెంటు స్థానాల్లో బీజేపీ ఓడిపోతే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని మీనా ప్రకటించారు. అయితే జూన్ 4 వెలువడిన ఫలితాల్లో ఆ రాష్ట్రంలో బీజేపీ పోటీ చేసిన లాల్ మీనా తన స్థానిక దౌసాతో సహా కొన్ని స్థానాల్లోనూ ఓడిపోయింది. దీంతో ఎన్నికలకు ముందు ప్రకటించినట్టు.. లాల్ మీనా తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను పదిరోజుల క్రితమే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మకు పంపారని ఆయన సన్నిహితుడు తెలిపారు.

చర్యలు తీసుకోండి

- బెంగాల్ గవర్నర్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించిన మహిళా ఉద్యోగి

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ గవర్నర్ సి.వి ఆనంద్ బోస్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన రాజ్‌భవన్ మహిళా ఉద్యోగి.. తన కేసులో చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆర్టికల్ 32 ప్రకారం ఈ కేసులో న్యాయస్థానం తన అసాధారణ అధికార పరిధిని అమలు చేయాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరింది. రాజ్యాంగం గవర్నర్‌కు రాజ్యాంగపరమైన మినహాయింపు ఇవ్వబడినందున ఎటువంటి పరిష్కారం లేకుండా పోవటంతో తాను తన పిటిషన్‌ను దాఖలు చేసినట్టు మహిళ తెలిపింది. అటువంటి మినహాయింపు(ఇమ్యూనిటీ) సంపూర్ణంగా ఉండదని చెప్పటం, గవర్నర్ కార్యాలయం అనుభవిస్తున్న ఈ ఇమ్యూనిటీ మేరకు మార్గదర్శకాలు, అర్హతలను రూపొందించాలని కూడా సదరు మహిళ అత్యున్నత న్యాయస్థానాన్ని కోరింది.

మెడికల్ చెకప్ చేయించుకున్న బైడెన్

- పొలిటికో




డొనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా గత వారం జరిగిన ఎన్నికల చర్చలో పేలవమైన పనితీరు కనబరిచినందున తాను మెడికల్ చెకప్ చేయించుకున్నానని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ డెమొక్రాటిక్ గవర్నర్ల బందానికి చెప్పాడని అనామక మూలాలను ఉటంకిస్తూ పొలిటికో రాసింది. గత గురువారం సీఎన్ఎన్- హౌస్ట్ చేసిన ముఖాముఖి చర్చలో తన రిపబ్లికన్ ప్రత్యర్థితో 81 ఏండ్ల బైడెన్ బలహీనంగా కనిపించాడు. అనేక సందర్భాల్లో తన ఆలోచనలను విశదీకరించటంలో విఫలమయ్యాడు. నవంబర్ 5 అధ్యక్ష ఎన్నికలకు ముందు జరిగిన రెండు ప్రణాళికాబద్ధమైన చర్చలలో మొదటిదైన ఈ సమావేశంలో ట్రంప్ హాయిగా అగ్రస్థానంలో నిలిచారని చాలా మంది వ్యాఖ్యాతలు నిర్ధారించారు. నమోదిత ఓటర్లలో 72 శాతం మంది బైడెన్‌కు అధ్యక్షుడిగా పని చేయడానికి అవసరమైన మానసిక, మేధో సామర్థ్యం ఉందని నమ్మడం లేదని ఒక సర్వే సూచించింది. బైడెన్ పేలవమైన ప్రదర్శన నేపథ్యంలో, అతను ఎన్నికల రేసు నుంచి తప్పుకోవాలని డెమొక్రాటిక్ పార్టీ నుండి, ప్రధాన దాతల నుండి ఒత్తిడి పెరుగుతోందని మీడియా సంస్థలు పేర్కొన్నాయి. అమెరికా అధ్యక్షుడు 20 మందికి పైగా డెమొక్రాటిక్ గవర్నర్లతో గంటసేపు ప్రయివేట్ సమావేశాన్ని నిర్వహించారని పొలిటికో బుధవారం రిపోర్ట్ చేసింది. ఈ సమయంలో ఆయన తన భౌతిక పరిస్థితి గురించి అడిగిన తర్వాత ఇటీవలి వైద్య పరీక్ష గురించి ప్రస్తావించారు.

చర్చ తరువాత రోజుల్లో వైట్ హౌస్ వైద్యుడి సంక్షిప్త తనిఖీని తాను ప్రస్తావిస్తున్నానని బైడెన్ షెడ్యూల్‌తో పరిచయం ఉన్న పేరులేని వ్యక్తిని ఉటంకిస్తూ పొలిటికో స్పష్టం చేసింది. ఇందులో పెద్ద పరీక్షలు లేవు. వైద్య పరీక్షల అనంతరం తాను ఆరోగ్యంగా ఉన్నట్లు గుర్తించామని బైడెన్ గవర్నర్లకు చెప్పినట్లు సమాచారం. డెమొక్రాటిక్ ఆశావహులు తనను రేసు నుండి బయటకు నెట్టలేరని, తాను పోటీలో గెలవటానికే ఉన్నానని గవర్నర్‌లతో జరిగిన సమావేశంలో బిడెన్ పునరుద్ఘాటించాడు. బుధవారం కూడా, బ్లూమ్‌బెర్గ్ ఒక అనామక పార్టీ సీనియర్ అధికారిని ఉదహరిస్తూ, అమెరికా కాంగ్రెస్‌లోని డజన్ల కొద్దీ డెమొక్రాట్లు బిడెన్ తన తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేసే లేఖను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నాడు. అతని బలహీనమైన అభ్యర్థిత్వం అమెరికా అధ్యక్ష ఎన్నికలను రిపబ్లికన్ పార్టీ స్వీప్ చేస్తుందని, అది నియంత్రణలేని డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పదవికి దారితీస్తుందని వారు ఆరోపిస్తున్నారు. గత వారం చర్చల నేపథ్యంలో, అనేక ఉదారవాద మీడియా సంస్థలు బిడెన్‌ను పక్కకు తప్పుకోవాలని బహిరంగంగా పిలుపునిచ్చాయి.

పెరుగుతున్న రష్యా చమురు ఆదాయం

- బ్లూమ్‌బెర్గ్‌జి



చమురు ఎగుమతుల నుండి రష్యా ఆర్జించే ఆదాయాలు గత నెలలో దాదాపు 50% పెరిగాయి. ఎందుకంటే దేశం ప్రధాన యురల్స్ గ్రేడ్ క్రూడ్ ధరలు పెరిగాయని, పాశ్చాత్య ఆంక్షలకుఅనుగుణంగా తయారీదారులు మారారని బ్లూమ్‌బెర్గ్ బుధవారం రిపోర్ట్ చేసింది. రష్యా ఆర్థిక మంత్రిత్వ శాఖ డేటా ఆధారంగా బ్లూమ్‌బెర్గ్ కట్టిన లెక్కల ప్రకారం, జూన్ 2023లో 402.8 బిలియన్ రూబిళ్ల (4.5 బిలియన్ డాలర్ల)తో పోలిస్తే, చమురు సంబంధిత పన్నుల ద్వారా రష్యా ఆదాయం గత నెలలో 590.6 బిలియన్ రూబిళ్ల (6.7 బిలియన్ డాలర్లు) పెరిగింది. అందుబాటులోవున్న డేటా ఆధారంగా చూసినప్పుడు మొత్తం చమురు మరియు గ్యాస్ లాభాలు 41% పెరిగి 746.6 బిలియన్ రూబిళ్ల (%వి8.4 %బిలియన్ డాలర్ల)కు చేరుకున్నాయి. రష్యా కీలక ఎగుమతి అయిన యురల్స్ మిశ్రమం కోసం పెరిగిన డిమాండ్ ఈ అధిక ధరలకు కారణమని బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది. జూన్ పన్నులను బ్యారెల్‌కు 67.37 డాలర్ల యురల్స్ ధర ఆధారంగా మంత్రిత్వ శాఖ లెక్కించింది. ఇది సంవత్సరం క్రితం 53.50 డాలర్ల నుండి పెరిగింది. రష్యన్ చమురుపై జి-7 మరియు యూరోపియన్ యూనియన్ ప్రవేశపెట్టిన బ్యారెల్ ధర 60డాలర్ల పరిమితి ఉన్నప్పటికీ, ప్రపంచ బ్రెంట్ బెంచ్‌మార్క్ కు యురల్స్ క్రూడ్ కు ఇస్తున్న డిస్కౌంట్ తగ్గింది. పాశ్చాత్య ప్రభుత్వాలు రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ప్రయత్నంలో రష్యా సముద్రపు చమురుపై నిషేధంతో పాటు ధరల పరిమితిని విధించాయి. అదే సమయంలో రష్యన్ ముడి చమురును ప్రపంచ మార్కెట్లకు ప్రవహింపజేశారు. డిసెంబర్ 2022లో ఆంక్షలు విధించబడిన తరువాత ఫిబ్రవరి 2023లో రష్యా పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులపై ఇలాంటి పరిమితులు విధించబడ్డాయి. దానికి ప్రతిస్పందనగా, రష్యా తన ఇంధన ఎగుమతులను ఆసియాకు - ముఖ్యంగా భారతదేశం, చైనాలకు మరల్చింది. ఇక్కడ రష్యా చమురు పశ్చిమ దేశాల ధరల పరిమితి కంటే ఎక్కువగా విక్రయించబడింది. రష్యా విజయవంతంగా తన చమురు ధరపైన విధించిన పరిమితిని పక్కదారి పట్టించిందని యూరోపియన్ యూనియన్ అధికారులు పదేపదే అంగీకరించారు. ఎందుకంటే ముడి సరుకులలో %డనబో%బీదాదాపు ఏదీ%డనబో%బీ ధర పరిమితికి లేదా అంతకంటే తక్కువకు విక్రయించబడలేదు. దీనితో రష్యా ఇంధన ఆదాయాలను తగ్గించడానికి పాశ్చాత్య ప్రయత్నాలకు దెబ్బ తగిలింది. 2023వ సంవత్సరంలోని మొదటి ఐదు నెలలతో పోల్చితే, ఈ ఏడాది జనవరి - మే మధ్య కాలంలో చమురు, గ్యాస్ ద్వారా రష్యాకు వచ్చిన ఆదాయాలు 73.5% పెరిగాయని గత నెలలో ఆర్థిక మంత్రిత్వ శాఖ డేటా చూపించింది. ఈ సంవత్సరం మొదటి ఐదు నెలల్లో చమురు, గ్యాస్ అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం 4.95 ట్రిలియన్ రూబిళ్ల (55.7 బిలియన్ డాలర్ల) కు చేరుకుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, ఈ సంవత్సరం చమురు,గ్యాస్ అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాలు 10.99 ట్రిలియన్ రూబిళ్ల (125 బిలియన్ డాలర్ల) కు చేరుకుంటాయని రష్యా అంచనా వేసింది.